

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 208 పేజీలు : 10+4 వెల : 8.00


బిఆర్ఎస్‌కు మాజీ మంత్రి కృష్ణయాదవ్ రాజీనామా 3లో

స్టేడియంలో తొక్కిసలాట.. 13 మంది మృతి 5లో

## ఇస్రో సైంటిస్టులకు సెల్యూట్



బ్రిక్స్ నుంచి తిరిగి రాగానే బెంగుళూరు వచ్చి 'ఇస్రో'ను సందర్శించిన ప్రధాని మోడీ

ఆగస్టు 23 'నేషనల్ స్పేస్ డే'..

చంద్రయాన్-3 దిగిన ప్రాంతాన్ని 'శివశక్తి'గా ప్రకటించిన ప్రధాని

**శాస్త్రవేత్తలకు అభినందనం, ఆలింగనం**

**ప్రధాని రాకతో ఇస్రోలో మరింత హు'షార్'**

శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్న ప్రధాని

**బెంగళూరు / శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త:** మిమ్మల్ని అభినందించడానికి నన్ను నేను ఆపుకోలేకపోయా..విదేశీ పర్యటన నుంచి ఎప్పుడెప్పుడా అని మీ ముందుకు వచ్చి సెల్యూట్ చేస్తున్నా..అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలను కొనియాడారు. శనివారం ఉదయం ఆయన బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో చంద్రయాన్-3 ఘన విజయానికి కారకులైన శాస్త్రవేత్తలను నేరుగా అభినందించారు. అంతరిక్షంలో అనంతమైన విజయాన్ని సాధించిన మీకు వందనాలు అంటూ ముకుళిత ≫2

శనివారం బెంగళూరులోని ఇస్రోలో చంద్రయాన్-3 నమూనాను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ



## 12 పాయింట్లతో తెలంగాణలో పవర్‌లోకి



సభలో ప్రసంగిస్తున్న ఖర్గే



శనివారం చేవెళ్ల ప్రజాగర్జనకు హాజరైన అశేష ప్రజానీకం

**తెలంగాణ ఇచ్చింది సోనియానే..**

కాంగ్రెస్ ఇచ్చిన బలంతోనే బిఆర్ఎస్ ఎదిగింది..

సర్కార్ గుంజుకొన్న అసైన్డ్ భూములు తిరిగి ఇస్తాం

14 పార్టీలు సమైక్యంగా మోడీ ప్రభుత్వాన్ని దించుతాం

బిజెపితో కుమ్మక్కైన కెసిఆర్

**4 వేల కి.మీ. పాదయాత్ర చేసిన రాహుల్‌కు ప్రజల కష్టాలు తెలుసు**

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

**చేవెళ్ల ప్రజాగర్జన సభలో నేతల శంఖారావం**

**చేవెళ్ల / వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26:** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో బంధీగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం చేవెళ్లలో తలపెట్టిన ఎస్సీ డిక్లరేషన్ బహిరంగ సభ విజయవంతమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పార్టీ చాలా బలహీనంగా ఉందని గుర్తు ≫2

## కెసిఆర్‌ను గద్దెదించాలి..



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకణకు మద్దతిస్తాం: రేవంత్‌రెడ్డి

**చేవెళ్ల ఆగస్టు 26, ప్రభాతవార్త:** చేవెళ్ల గడ్డ ..కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ అని, చేవెళ్లలో ఏ కార్యక్రమం ప్రారంబించిన విజయం సాధించడం ఖాయమని టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2003లో పాదయాత్రను చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ≫2

## 'కారు'లో కుదుపులు!

**సాగుతున్న అసంతృప్తుల పోరాటం.. పక్కదారి వెదుకుతున్న కొందరు..**

**కొన్ని జిల్లాల్లో మారుతున్న సమీకరణాలు.. భోరున విలపించి సైలెంటయిన రాజయ్య**

**అదే ఫార్ములాతో కన్నీరుపెట్టిన ముత్తిరెడ్డి.. చర్యకు ప్రతిచర్య ఉంటుందన్న మైనంపల్లి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు26:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో రాజకీయం రోజురోజుకు రసవత్తరంగా మారుతోంది. టిక్కెట్ల కోసం కాంగ్రెస్,బిజెపిలపై వత్తిడి పెరుగుతోంది. కాంగ్రెస్‌లో దరఖాస్తుల వెల్లువ కొన సాగింది. వందల సంఖ్యలో దరఖాస్తులు కొనుగోలు చేశారు. బిజెపిలో మాత్రం దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానుంది. బిఆర్ఎస్‌లో టిక్కెట్లు 98శాతం సిట్టింగ్‌లకే కేటాయించినా, ఆ పార్టీలో టిక్కెట్ ఆశించి భంగ పడ్డ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అసంతృప్తుల పోరాటం ఇంకా కొనసాగుతోంది. కొందరు వేరే దారులు చూసుకుంటుండగా, మరికొందరు పార్టీలో ఉండి అనుచరులతో సమావేశాలు నిర్వహించి ఖరారైన అభ్యర్థులపై అవిశ్వాసాలను ప్రకటిస్తున్నారు. పలు జిల్లాల్లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల జాబితా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేలను అయోమయానికి గురిచేస్తుంది. రాజకీయంగా నాటకీయ పరిణామాలకు దారి తీస్తోంది. జనగామ,స్టేషన్‌ఘనపూర్ టిక్కెట్లు అక్కడి ఎమ్మెల్యేలను కన్నీరు మున్నీరుగా విలపించే పరిస్థితి తీసుకొచ్చాయి. అందరూ ఊహించినట్లుగానే స్టేషన్‌ఘనపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను కాదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ ఇచ్చారు. స్వయం కృతాపరాధంతో టికెట్ కోల్పోయిన రాజయ్య భావోద్వేగంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. జరిగిన పరిణామాలను తలుచుకుంటూ కార్యకర్తలను పట్టుకుని బోరున విలపిస్తున్నారు. నేలపై పడుకుని సాష్టాంగ నమస్కారంతో పశ్చాత్తాపం చెందుతున్నారు. టికెట్ రాకపోవడంతో పలువురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయిస్తున్నారు. కొందరు పార్టీ మారేందుకు చర్చలు జరుపుతున్నారు. అయితే స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య మాత్రం అధినేతను కలిసిన తర్వాత సైలెంట్ అయిపోయారు. కెసిఆర్ గీసిన గీతను దాటనని, తనకు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందని చెబుతున్నారు. తనకు కెసిఆర్ ఆశీస్సులున్నందున... ఆందోళన చెందకుండా అందరూ సంయమనం పాటించాలని కోరుతున్నారు. డాక్టరయిన తనకు స్థాయికి తగ్గ స్థానం కేసిఆర్ కల్పిస్తారనే నమ్మకం ఉందంటున్నారు. ఇక జనగామ అభ్యర్థిపై ఉత్కంఠ కొనసాగుతున్న నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి టికెట్ పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తెరపైకి ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పేర్లు రావడంతో పల్లా వద్దు... ముత్తిరెడ్డే ముద్దు అంటూ ఆయన అనుచరులు ఆందోళనకు దిగి కన్నీటి పర్యంతమయ్యారు. మా బాపుకు అన్యాయం చేయ్యొద్దు అంటు ముత్తిరెడ్డిని పట్టుకుని బోరున విలపించారు. కర్యాకర్తలకు కన్నీరుమున్నీరుగా విలపించడంతో ముత్తిరెడ్డి సైతం కన్నీటి పర్యంతమై ఒక్క అవకాశం ఇవ్వండని ≫7



నేడు ఖమ్మం సభకు

## అమిత్ షా

**భారీ ఏర్పాట్లు చేసిన కమల దళం**

లక్ష మంది లక్ష్యంగా నాయకుల కసరత్తు

**అమిత్ షా భద్రాచలం టూర్ రద్దు**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేడు ఖమ్మం రానున్నారు. ఖమ్మం కేంద్రంగా జరుగుతున్న భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అమిత్ షా సభను సక్సెస్ చేసేందుకు కమలదళం పరుగులు పెడుతుంది. నేడు ఖమ్మం నడిబొడ్డున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు లక్ష మందిని తరలించేందుకు కాషాయ నేతలు గ్రౌండ్ వర్కు పూర్తి చేశారు. ఇప్పటికే ఖమ్మం నగరాన్ని కాషాయ తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలతో నింపేశారు. ఈ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, మహబూబాబాద్, ≫7

## సెకనుకో సెం.మీ కదులుతున్న రోవర్



**మరో విడియో విడుదల చేసిన ఇస్రో**

**బెంగళూరు, ఆగస్టు 26:** చందమామపై దిగడమే ఆలస్యం అన్నట్లుగా ప్రజ్ఞాన్ రోవర్ తన పనిలో స్పీడ్ పెంచింది. ల్యాండర్ నుంచి చంద్రుడిపై అడుగుపెట్టిన రోవర్ అటూఇటూ కలియతిరుగుతూ చంద్రుడిపై అధ్యయనం చేస్తోంది. రోవర్ కదలికకు సంబంధించి దృశ్యాలను వరుసగా సోషల్ మీడియాలో విడుదల చేస్తున్న ఇస్రో ఇప్పుడు మరో వీడియో విడుదల చేసింది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై నడిచిన విధానం, ఏం చేస్తుందో క్లియర్‌గా ఆ వీడియోలో కనిపిస్తోంది. సెకనుకో సెంటిమీటర్ చొప్పున ముందుకు కదులుతోంది రోవర్. చందమామపై దిగడమే ఆలస్యం అన్నట్లుగా ప్రజ్ఞాన్ రోవర్ తన పనిలో స్పీడ్ పెంచింది. ల్యాండర్ నుంచి చంద్రుడిపై అడుగుపెట్టిన రోవర్ అటూఇటూ కలియతిరుగుతూ చంద్రుడిపై అధ్యయనం చేస్తోంది. రోవర్ కదలికకు సంబంధించి దృశ్యాలను వరుసగా సోషల్ మీడియాలో విడుదల చేస్తున్న ఇస్రో ఇప్పుడు మరో వీడియో విడుదల చేసింది. ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై నడిచిన విధానం,ఏం చేస్తుందోక్లియర్‌గా ఆ వీడియోలో ≫2

## తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం 5లో

**టూరిస్ట్ రైలులో భారీగా మంటలు, 10 మంది మృతి**



## హైదరాబాద్‌లో 300 కోట్ల మోసం..

బ్రైట్‌కామ్ సంస్థపై ఇడి దాడులు 7లో



అమెరికాలో శనివారం పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

## రాష్ట్రంలో కోకాకోలా పెట్టుబడులు రెట్టింపు

సిద్దిపేటలో రూ.647 కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయం

**వరంగల్, కరీంనగర్‌లో 2వ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధత**

**కోకాకోలా ఉపాధ్యక్షుడు జేమ్స్ మేక్ గ్రివితో మంత్రి కెటిఆర్ భేటీ**

**హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** తెలంగాణలో కోకాకోలా సంస్థ భారీ ఎత్తున పెట్టుబడులను ప్రకటించింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా కార్యకలాపాలను విస్తరించేందుకు పెట్టుబడులు పెడుతున్న సంస్త తాజాగా తన అదనపు పెట్టుబడులకు సంబందించి ప్రణాళికలను ప్రకటించింది. ≫2

## మనది హరిత తెలంగాణం



మంచిరేవుల వద్ద శనివారం ఫారెస్ట్ ట్రెక్ పార్కును ప్రారంభించిన మంత్రులు సబితారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు

**మంచిరేవులలో ఫారెస్ట్ ట్రెక్ పార్కు ప్రారంభించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సబితారెడ్డి**

**నార్సింగి, ఆగస్టు 26 ప్రభాతవార్త:** అందరం మొక్కలు నాటి, హరిత తెలంగాణ సాధనలో భాగస్వాములం అవుదామని రాష్ట్ర మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సబితారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం గండిపేట మండల పరిధిలోని మంచిరేవులలో అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన ఫారెస్ట్ ట్రెక్ పార్కును మంత్రులు ప్రారంభించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం పార్కులోని వివిధ ప్రాంతాలలో తిరిగి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు కోటి వృక్షార్చన కార్యక్రమంలో ప్రజలందరిని బాగస్వాములను చేసి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణలో 9.ఏళ్ల కాలంలో 283.మొక్కలు నాటడమ జరిగిందని వివరించారు. అర్బన్ లంగర్ స్పేస్‌లో భాగంగా పట్ట వాసులకు ఉల్లాసం, అహ్లాదకరమైన వాతావరణంను అందించేందుకు రాష్ట్రంలో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులకు గాను 73.పార్కులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. విలువైన అటవీ సంపదను కాపాడటంతో పాటు ప్రజలకు అహ్లాదంను ఈ పార్కు పంచుతుందన్నారు. రూ.7.కోట్ల 38లక్షలతో 256.ఎకరాల విస్తీర్ణంలో ఈ పార్కును అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వాచ్ టవర్, గజీబో, వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్, ≫2

# ఇస్రో సైంటిస్టులకు సెల్యూట్



శనివారం బెంగళూరులో ఇస్రో ఛైర్మన్ సోమ్‌నాథ్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న ప్రధాని మోడీ

≫ హస్తాలతో నమస్కరించారు. చంద్రుడిపై చంద్రయాన్–3 విజయవంతంగా అడుగుపెట్టిన ఆగస్టు 23వ తేదీని నేషనల్ స్పేస్ డే (జాతీయ అంతరిక్ష దినం)గా ప్రధాని శాస్త్రవేత్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటనలు ముగించుకున్న ప్రధాని మోడీ శనివారం ఉదయం నేరుగా బెంగళూరుకు చేరుకున్నారు. చంద్రయాన్–3తో భారత ఖ్యాతిని దశదిశలుగా వ్యాపింపచేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడమే కాకుండా సుమారు గంటసేపు వారి ముందు ప్రసంగించారు. ఉదయం 7 గంటలకు ముందే బెంగళూరులోని హాల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని అక్కడ తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ జెండాలతో విమానాశ్రయం వద్ద, అనంతరం ఇస్రో ప్రధాన కార్యాలయం వద్ద మోడీకి పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇస్రో టెలిమెట్రి ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్, మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్‌కు ప్రధాని చేరుకున్నారు. జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదాలిస్తూ అప్పటిదాకా ప్రజానీకాన్ని ఉత్సాహపరిచిన మోడీ ఆ తర్వాత శాస్త్రవేత్తల ముందు ఉద్వేగానికి గురయ్యారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్–3 ప్రయోగాన్ని, దాని ప్రయాణం, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానం ప్రధానికి వివరించారు. ప్రత్యేకించి విక్రమ్ ల్యాండర్ నుంచి ప్రజ్ఞాన్ రోవర్ దిగిన సన్నివేశాలను మోడల్ ల్యాండర్, రోవర్‌లతో చూపించారు. ఈ సందర్భంగా ప్రధాని చంద్రయాన్–3 బృందంతో ఫొటోలు దిగారు. అనంతరం సీనియర్ శాస్త్రవేత్తలు సైతం ప్రధానితో ఫొటోలు తీసుకున్నారు. ముఖ్యంగా మహిళా శాస్త్రవేత్తలతో ఆయన మాటామంతి జరిపారు. అంతరిక్ష విజ్ఞానంలో మహిళా పాత్ర, ఇస్రోలో ఎంతమంది మగువలు పనిచేస్తున్నారన్న దానిపై ఆరా తీశారు.

**శివ్‌శక్తిగా నామకరణం**

చంద్రయాన్–3లోని విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన ప్రాంతానికి శివ్‌శక్తిగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. శివుడు అంటే మానవ కల్యాణం కోసం ఉపయోగపడే వారని, శక్తి అంటే సంకల్పం సిద్ధింపచేసే దేవతగా చెప్పారు. ప్రస్తుతం స్త్రీ శక్తి కూడా ఈ పదంలో కలిసిపోతుందని ఆయన మహిళా లోకాన్ని అభినందించారు. చంద్రయాన్–3 దిగిన చోటే కాకుండా నాలుగేళ్ల క్రితం చంద్రయాన్–2 హార్డ్ ల్యాండింగ్ జరిగిన ప్రదేశానికి కూడా మోడీ పేరుపెట్టడం విశేషం. ఆ ప్రదేశాన్ని తిరంగా పాయింట్‌గా ఇక నుంచి వ్యవహరించాలన్నారు. భారత్ ఈ రోజు చంద్రుడిపై అడుగుపెట్టిందని, మన దేశం ప్రపంచానికి వెలుగులు జిమ్మే స్థాయికి చేరుకుందన్నారు. భారత్ సత్తా ఏమిటో ప్రస్తుతం ఇస్రో ప్రపంచానికి చాటిచెప్పిందని, ఇస్రో శాస్త్రవేత్తల కృషికి, ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని అన్నారు. శాస్త్రవేత్తల ముందు ఆయన సెల్యూట్ చేస్తుంటే ఇస్రో కార్యాలయం ఒక్కసారిగా ఉద్వేగానికి గురైంది. ప్రధాని అనంతరం ప్రపంచానికి మన గొప్పతనాన్ని చాటిన మీకందరికీ వందనాలు అంటూ ప్రసంగం ముగించారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, యుఆర్‌రావు స్పేస్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ బిఎన్ రామకృష్ణలను ప్రధాని ఆలింగనం చేసుకున్నారు. ఇస్రో మాజీ ఛైర్మన్ ఎఎస్ కిరణ్‌కుమార్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు, దేశంలోని 18 కేంద్రాల నుంచి ఇస్రో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానికి చంద్రయాన్ నమూనాతో పాటు విక్రమ్ ల్యాండర్, జాబిల్లిని తీసిన తొలి ఫొటో, విక్రమ్ ల్యాండర్ దిగిన, ప్రస్తుతం శివ్‌శక్తిగా పిలువబడుతున్న ప్రాంతం ఫొటోలను అందజేశారు.

## వారం - వర్జ్యం

27-8-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
ఏకాదశి సా.04-53; పూర్వాషాఢ రా.02-21
వర్జ్యం మ.12-31 ల 02-10
రా.కా.సా.4-30 – 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారులకు లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** విందు–వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళన చెందుతారు. మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** విందు–వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మీనం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వ్యవహరించడం మంచిది.

– **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:26/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 133764
2nd Prize Rs.7000/- 97904
3rd Prize Rs.3500/-
19085 22533 48690 59114 59616
65843 68842 71177 86564 97209
4th Prize Rs.200/-
1711 1814 2787 6375 7137 7936 8657
8946 9076 9151
5th Prize Rs.100/-
0322 1996 2780 4371 4789 4967 5968
7812 8508 8617
6th Prize Rs.50/-
0000 1534 3233 4841 6255 7861 9043
0136 1642 3291 4852 6313 7865 9268
0174 1786 3335 5105 6415 8076 9384
0177 1896 3467 5297 6524 8147 9426
0184 1928 3495 5383 6686 8174 9427
0219 2081 3673 5437 6720 8453 9456
0264 2204 3736 5453 6859 8637 9506
0266 2384 3916 5869 7038 8665 9706
0279 2509 3922 6037 7149 8702 9727
0806 2632 3965 6042 7205 8795 9949
1064 2819 4282 6072 7267 8803
1164 2863 4548 6170 7315 8858
1257 2972 4584 6179 7453 8913
1294 3108 4733 6207 7681 8936
1341 3218 4769 6227 7713 8974

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 746359
2nd Prize Rs.7000/- 52595
3rd Prize Rs.3500/-
11226 13821 13990 21020 49638
55636 68820 87608 89753 93969
4th Prize Rs.200/-
0000 0370 4024 4967 4994 5664 6285
7691 8947 9093
5th Prize Rs.100/-
0440 0985 1923 4658 4961 6351 6862
7206 8122 9672
6th Prize Rs.50/-
0228 1859 3167 4453 5662 7752 9416
0315 1913 3226 4684 5663 7765 9443
0556 2009 3476 4767 5736 8145 9514
0585 2051 3495 4947 5787 8193 9577
0774 2093 3511 4965 5884 8369 9583
0870 2106 3515 5018 5995 8531 9624
1018 2449 3522 5129 6000 8626 9647
1131 2552 3610 5136 6532 8806 9776
1196 2578 3726 5259 6625 8892 9900
1239 2684 3730 5271 6693 8951 9967
1315 2693 3880 5461 7082 9262
1366 2920 4043 5562 7101 9309
1476 2957 4216 5581 7223 9337
1704 2996 4395 5623 7224 9367
1786 3124 4405 5633 7533 9393

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:26/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 867928
2nd Prize Rs.7000/- 54577
3rd Prize Rs.3500/-
02390 13757 37914 40188 45373
54455 56247 84917 91358 92894
4th Prize Rs.200/-
0256 0803 1160 1518 2749 3158 3875
5995 8129 8799
5th Prize Rs.100/-
0849 1091 1202 1379 1596 2107 7506
8379 8626 9351
6th Prize Rs.50/-
0104 1332 2715 3705 4967 6549 8503
0318 1339 2893 3824 4968 6725 8577
0504 1345 2910 3949 4985 6805 8731
0562 1411 2943 3962 5011 7151 8833
0616 1502 3002 4234 5085 7224 8884
0708 1588 3092 4330 5094 7440 8947
0725 1736 3194 4516 5332 7579 9024
0782 1809 3245 4531 5386 7641 9088
0810 1843 3283 4565 5446 7726 9581
0886 2164 3379 4578 5512 7964 9936
0926 2182 3455 4598 5615 8013
1085 2187 3476 4607 5632 8015
1245 2347 3483 4646 6126 8183
1270 2361 3486 4824 6243 8188
1279 2682 3656 4880 6483 8296

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 125583
2nd Prize Rs.7000/- 56085
3rd Prize Rs.3500/-
01282 01892 08940 42565 55293
64775 81926 83587 93807 93840
4th Prize Rs.200/-
1150 1735 2179 2519 7045 7480 7691
7924 8681 9348
5th Prize Rs.100/-
2153 2498 2804 3314 3766 4394 6571
7849 8483 9638
6th Prize Rs.50/-
0135 1392 2750 4664 6116 7568 9062
0619 1406 3238 4684 6148 7705 9075
0639 1489 3326 4719 6154 7707 9076
0649 1650 3412 4821 6156 8078 9324
0730 1672 3862 4870 6323 8114 9416
0800 1772 3884 5001 6384 8273 9427
0817 2076 3939 5019 6421 8347 9561
0860 2093 3977 5246 6444 8444 9581
0864 2110 4005 5453 6482 8456 9787
1047 2124 4049 5464 6529 8459 9942
1066 2145 4117 5734 6705 8520
1098 2171 4142 5843 7069 8624
1128 2233 4177 5949 7167 8629
1347 2569 4466 5975 7253 8645
1367 2570 4578 5996 7288 8668

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:26/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 614267
2nd Prize Rs.7000/- 98415
3rd Prize Rs.3500/-
32687 44589 53242 54737 58560
59979 79915 83552 85185 96646
4th Prize Rs.200/-
0371 1254 3925 4862 6050 7263 7715
7981 8790 9171
5th Prize Rs.100/-
0014 1239 1894 2386 2840 6584 6845
7040 7083 9717
6th Prize Rs.50/-
0151 1294 2470 5306 6423 7774 8908
0169 1350 2581 5381 6441 7796 9013
0220 1384 2601 5392 6466 7837 9123
0254 1434 2944 5525 6508 7876 9150
0268 1503 2960 5535 6668 7888 9285
0319 1519 3187 5554 6835 7911 9402
0332 1559 3213 5680 7169 8032 9535
0358 1716 3223 5733 7195 8100 9868
0360 1735 3336 5756 7210 8167 9894
0407 2084 3544 5772 7233 8183 9976
0469 2112 3606 5777 7300 8187
0509 2113 3625 5791 7434 8241
0885 2190 3763 6053 7545 8396
0919 2373 4885 6212 7699 8646
1251 2382 5284 6216 7707 8662

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 929592
2nd Prize Rs.7000/- 73772
3rd Prize Rs.3500/-
02163 05162 33652 33755 38259
44104 49240 50646 70876 97483
4th Prize Rs.200/-
2007 2151 3135 3957 6357 8320 8652
9113 9416 9891
5th Prize Rs.100/-
1680 3245 4003 4707 5932 6024 7011
7330 7621 8820
6th Prize Rs.50/-
0087 1460 2304 4224 5684 7355 8978
0219 1552 2483 4326 5773 7387 8985
0224 1595 2578 4434 5846 7402 9186
0365 1681 2712 4537 6277 7430 9217
0598 1814 2778 4627 6328 7915 9497
0604 1830 2894 4695 6458 7934 9688
0656 1835 3170 4790 6496 7947 9728
0750 1836 3297 5043 6555 7981 9808
0878 1925 3539 5116 6620 8048 9825
0913 1941 3554 5222 6764 8101 9968
1079 2215 3720 5286 6865 8163
1097 2231 3764 5406 7087 8241
1194 2275 3788 5545 7107 8497
1257 2279 4192 5593 7127 8671
1385 2300 4203 5602 7235 8866

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:26/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 414805
2nd Prize Rs.7000/- 77365
3rd Prize Rs.3500/-
22164 23963 26567 28560 57071
68945 74547 77606 78856 87710
4th Prize Rs.200/-
0067 2920 3261 3897 4999 6585 7829
8711 9293 9788
5th Prize Rs.100/-
0308 0392 0698 1212 1966 2497 3419
7434 8351 8636
6th Prize Rs.50/-
0163 1602 2423 4378 5520 7232 8252
0287 1684 2523 4528 5531 7269 8373
0388 1785 2604 4554 5562 7339 8925
0389 1816 2622 4559 5805 7415 8983
0398 1869 2647 4574 5977 7421 9165
0430 1892 2716 4681 6470 7471 9205
0468 1992 2924 4745 6495 7491 9272
0720 2014 3343 5012 6562 7597 9758
0863 2052 3622 5030 6571 7662 9772
0924 2083 3821 5162 6705 7734 9881
1197 2117 3863 5173 6908 7759
1291 2148 4127 5179 6973 7782
1378 2153 4240 5292 6989 7862
1382 2285 4262 5383 7142 8207
1544 2345 4368 5387 7230 8216

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 564118
2nd Prize Rs.7000/- 14703
3rd Prize Rs.3500/-
00866 07122 20170 57470 58611
62076 62239 67197 81353 94124
4th Prize Rs.200/-
1868 2522 2992 4338 7810 7812 8786
8843 8887 9262
5th Prize Rs.100/-
0963 1508 1596 2316 3777 5531 5925
6519 7716 8293
6th Prize Rs.50/-
0242 1943 3863 4943 6309 7647 8833
0470 2008 3983 5310 6455 7857 8947
0530 2089 4027 5410 6458 7896 8977
1175 2138 4129 5539 6613 7974 8997
1185 2207 4142 5580 6794 7982 9366
1262 2330 4236 5587 6830 8053 9660
1265 2339 4274 5682 6921 8318 9665
1312 2411 4314 5751 7062 8355 9725
1338 2564 4350 5762 7110 8379 9818
1367 2715 4608 5763 7171 8432 9862
1573 2842 4617 5766 7222 8500
1576 2886 4679 5831 7267 8511
1648 3119 4723 5885 7384 8521
1698 3354 4766 5949 7390 8585
1912 3750 4832 6209 7537 8814

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:26/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 326299
2nd Prize Rs.7000/- 75600
3rd Prize Rs.3500/-
10335 10998 12218 24948 26445
26784 59509 60789 78831 96821
4th Prize Rs.200/-
0774 1178 4193 4721 5014 5867 6136
7032 8468 8485
5th Prize Rs.100/-
1182 2064 2340 3396 5172 6758 6835
7327 8983 9765
6th Prize Rs.50/-
0001 1080 3165 4935 6217 7231 8620
0238 1184 3368 4944 6222 7270 8691
0242 1324 3388 5016 6293 7377 8722
0273 1498 3551 5077 6295 7430 8915
0345 1872 3649 5234 6337 7462 9019
0390 1873 3701 5491 6347 7776 9598
0454 1961 3728 5502 6357 7937 9686
0549 2035 3966 5513 6573 7951 9771
0556 2140 4068 5707 6770 8133 9795
0622 2206 4257 5836 6920 8336 9931
0630 2324 4676 5968 6933 8368
0742 2524 4764 6006 6961 8370
0964 2758 4798 6049 7027 8507
0976 2884 4805 6120 7196 8548
1047 2894 4824 6144 7211 8565

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 635723
2nd Prize Rs.7000/- 46141
3rd Prize Rs.3500/-
06665 13039 21594 26022 41736
42587 51101 52760 72414 73675
4th Prize Rs.200/-
0689 1009 1748 1941 3942 5097 5354
5625 7262 9509
5th Prize Rs.100/-
1040 2671 3890 4733 5750 6364 6905
6927 8762 9534
6th Prize Rs.50/-
0019 1306 3285 4591 6072 7000 8929
0109 1351 3517 4639 6073 7044 8933
0133 1479 3588 4765 6287 7188 8969
0267 1713 3612 5042 6405 7241 9056
0294 1814 3760 5115 6441 7492 9106
0336 1922 3819 5280 6491 7547 9389
0408 2350 3863 5281 6571 7624 9455
0508 2377 4032 5316 6581 7800 9734
0537 2383 4203 5434 6647 8065 9779
0694 2405 4240 5463 6706 8113 9914
0728 2604 4261 5488 6850 8115
0733 2617 4395 5677 6851 8479
0780 2931 4448 5939 6937 8523
0899 2982 4515 5952 6968 8735
1019 3173 4590 6035 6969 8753

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:26/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 843507
2nd Prize Rs.7000/- 98709
3rd Prize Rs.3500/-
19633 21479 32826 54440 54815
65317 65849 76501 87806 98426
4th Prize Rs.200/-
0848 1379 1445 1938 2203 2806 4439
5411 5553 8138
5th Prize Rs.100/-
1644 3607 4488 5477 6499 6927 7811
8176 9002 9217
6th Prize Rs.50/-
0008 1380 2917 4589 6261 7485 8697
0185 1461 2923 4615 6516 7501 9084
0287 1597 2968 4797 6552 7617 9182
0375 1617 3008 4997 6717 7740 9338
0464 1716 3030 5114 6830 7795 9425
0467 2064 3898 5119 6846 7808 9451
0529 2211 3924 5134 6907 7809 9513
0694 2212 4034 5350 6998 7874 9691
0705 2219 4205 5351 7023 7935 9771
0828 2361 4222 5451 7073 8011 9895
0902 2395 4251 5538 7101 8451
0955 2467 4267 5727 7128 8517
1017 2475 4281 5741 7153 8541
1236 2774 4286 6200 7326 8545
1290 2913 4298 6218 7459 8547

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 153516
2nd Prize Rs.7000/- 64539
3rd Prize Rs.3500/-
18715 29544 42821 53924 64867
75307 75515 86345 86895 97809
4th Prize Rs.200/-
1141 1592 2301 5198 5565 6584 7062
7275 7354 8845
5th Prize Rs.100/-
0517 0740 1076 1645 4563 5122 5953
8767 9308 9377
6th Prize Rs.50/-
0163 2135 3409 5051 6430 7950 8993
0195 2161 3490 5288 6627 7999 9042
0289 2298 3567 5422 6661 8137 9043
0577 2403 3639 5442 6720 8193 9227
0590 2419 3739 5520 6968 8305 9244
0737 2617 3756 5681 7019 8421 9261
0893 2639 3888 5791 7226 8571 9264
0895 2718 4013 5958 7311 8631 9530
1248 2830 4317 6072 7360 8634 9626
1304 2886 4332 6090 7574 8731 9795
1593 2977 4402 6158 7580 8809
1604 3016 4437 6209 7687 8859
1925 3128 4576 6227 7779 8908
2018 3144 4684 6232 7817 8910
2092 3214 4987 6368 7869 8980

# పెట్టుబడులు రెట్టింపు

≫ పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుతో అమెరికాలోని న్యూయార్క్ నగరంలో జరిగిన సమావేశంలో సంస్థ తన ప్రణాళికలను తెలియజేసింది. కోకాకోలా సంస్థ ఉపాధ్యక్షులు జేమ్స్ మెక్ గ్రివి మంత్రి కెటిఆర్‌తో సమావేశం అయ్యారు. తమ సంస్థకు ప్రపంచంలో మూడవ అతిపెద్ద మార్కెట్ భారతదేశం అని, భారత్‌లో తమ కార్యకలాపాలను, వ్యాపారాన్ని మరింతగా విస్తరించే వ్యూహంతో ముందుకు పోతున్నామన్నారు. అందులో భాగంగా తెలంగాణలో తమ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్లు మంత్రి కెటిఆర్ తెలిపారు. ఇందులో భాగంగా అమీన్‌పూర్ వద్ద సంస్థకు ఉన్న భారీ బాటిలింగ్ ప్లాంట్ విస్తరణకు కోసం గతంలో రూ.100కోట్ల రూపాయలు పెట్టనున్నామన్నారు. దీనికి అదనంగా సిద్దిపేట జిల్లాలో రూ.1000కోట్ల రూపాయలతో నూతన బాటిలంగ్ ప్లాంట్ నిర్మాణం కోసం ఏప్రిల్ 22న తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయు సైతం కుదుర్చుకున్నామన్నారు. ఈ మేరకు అక్కడ సంస్థ నిర్మాణ కార్యకలాపాలను కొనసాగిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సహకారం, తమ ప్లాంట్ నిర్మాణంలో వేగం ఈ ప్రాంతంలో వ్యాపార వృద్ధిని దృష్టిలో ఉంచుకుని కోకాకోలా సంస్త అదనంగా రూ.647కోట్ల రూపాయలను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిద్దిపేట జిల్లా ప్లాంట్‌లో పెట్టేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుత నిర్మాణంలో ఉన్న ఈ ప్లాంట్ డిసెంబరు 24 నాటికి పూర్తి అవుతుందని తెలిపారు.
దీంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో తాజాగా రెండవ నూతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇందులో భాగంగా కరీంనగర్, వరంగల్ ప్రాంతంలో ఈ తయారీ కేంద్రం వచ్చే అవకాశం ఉందని సంస్థ తెలియజేసింది. ప్రతిపాదిత నూతన తయారీ ప్లాంట్ పెట్టుబడితో కలుపుకుంటే తెలంగాణ రాష్ట్రంలో కోకాకోల సంస్థ తరుపున అత్యంత తక్కువ కాలంలో వేగంగా విస్తరించిన ప్రాంతంగా తెలంగాణ నిలుస్తుందని సంస్థ ఉపాధ్యక్షులు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్ని రంగాలలో పెద్ద ఎత్తు పెట్టుబడులు వస్తున్నాయనడానికి తాజా కోకాకోలా సంస్థ ప్రకటించిన అదనపు పెట్టుబడి సాక్ష్యంగా నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ తెలిపారు. ఒకవైపు ఐటి, ఐటి అనుబంధ రంగాలలో పాటు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ అనుబంధ రంగాలే కాకుండా, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ వంటి రంగాల్లోనూ భారీగా పెట్టుబడులను తెలంగాణ ఆకర్షించిందన్నారు. తాజాగా అంతర్జాతీయ దిగ్గజ సంస్థ కోకాకోలా తెలంగాణ రాష్ట్రంలో తన పెట్టుబడులను రెట్టింపు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన సంస్థకు దన్యవాదాలు తెలిపారు. త్వరలోనే సంస్థ ప్రతిపాదిస్తున్న నూతన రెండవ తయారీ కేంద్రానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తామని కోకాకోలా సంస్థ ఉపాధ్యక్షులు మేక్ గ్రివికి తెలియజేశారు.

# కెసిఆర్‌ను గద్దెదించాలి..

≫ చేవెళ్ల మండల కేంద్రంలో శనివారం ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను ఏఐసిసి అద్యక్షుడు మల్లీఖార్జున్ ఖర్గే చేతుల మిదుగా అవిష్కరించారు.మొదటగా గద్దర్ చిత్ర పటానికి పూలమాలు వెసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక చైతన్యం కోసం కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉందాన్నారు.తెలంగాణ ఇచ్చింది.. కాంగ్రేస్ పార్టీనే అని, కాని తెలంగాణలో రాజ్యం ఎలుతున్న మాత్రం కెసిఆర్ కుటుంబం మాత్రమే నన్నారు.కెసిఆర్ హయంలో రాష్ట్రం విద్య,వైద్యం, ఉద్యోగంలో వెనుకడిందని, కాని ఒక్క మద్యం దుకాణాలు పెంచుకుని ఖజానాను నింపుకోవడంలో ముందుందన్నారు.కెసిఆర్ హయంలో తాగుబోతుల రాష్ట్రంగా మారిందన్నారు.ఎస్సీ ఎస్టీలను అడగదొక్కుతున్న తెలంగాణ ప్రభుత్వంను
గద్దెదించి కెసిఆర్‌ను గద్దెదించాలన్నారు.సామాజిక న్యాయం కేవలం కాంగ్రేస్ పార్టీతోనే సాద్యపడుతుందన్నారు. దతళితులు గిరిజనలను ఆదుకోవడానికి ఎస్సీ ఎస్టీ డిక్టరేషన్ ప్రకటించామన్నారు. అంబేద్కర్‌హాభయ హస్తం పథకం కింది ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలను అందిస్తామన్నారు. కాంట్రాక్ట్ పనుల్లో రిజర్వేషన్‌లను కల్పించి, ఎస్సీలకు 18 శాతం, 12 శాతంను ప్రభుత్వ కాంట్రాక్టులు అందజేస్తామన్నారు. పోడు భూములకు పట్టాలిస్తాం,ఎస్సీ ఎస్టీలకు 3 కార్పోరేషన్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో కోత్తగా 5 ఐటీడిఎలు 9 సూపర్ స్పెషాలిటీ అసుపత్రులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.25వేలు,పిజీ పూర్తి చేస్తే రూ.లక్ష పిహెచ్‌డి,ఎంఫిఎల్ పూర్తి చేసిన వారికి రూ.5 లక్షల ఇస్తామన్నారు.ప్రతి మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.గ్రాడ్యుయెషన్,పీజీ చదివే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు వసతి కల్పిస్తామన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 18శాతం, ఎస్సీలకు 12 శాతం రిజర్వేషన్‌పెంచుతామన్నారు. ప్రభుత్వ ప్రోత్సాకాలు పోందే కంపనీల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్‌లు కల్పిస్తామన్నారు. ప్రతి తండా గ్రామపంచాయతీకి ఏటా రూ.20 లక్షలు,ఎస్సీ కార్పోరేషన్‌లకు రూ.750 కోట్లు, ఎస్టీ కార్పోరేషన్‌కు రూ.500 కోట్లు అందిస్తామన్నారు. విదేశీ వర్సీటీల్లో ప్రవేశాలు పోందిన ఎస్సీ,ఎస్టీలకు ఆర్థిక సాయం చేస్తామన్నారు.ఈ కార్యాక్రమంలో సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, సంపత్‌కుమార్, హన్మంత్‌రావు, ఎ.చంద్రశేఖర్, షబ్బీర్ ఆలీ, చల్లా నర్సింహారెడ్డి, సిరిసిల్లా రాజయ్య, సితక్క, రాములునాయక్, జానారెడ్డి, రామ్మోహాన్‌రెడ్డి, కె.పుష్పలీల, వంశీచందర్‌రెడ్డి,ప్రతీం, బాలునాయక్,జగ్గారెడ్డి ఉత్తంకుమార్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ
మాజీ డిసిసిఅద్యక్షుడు వెంకట్‌స్వామి, టిపిసిసి కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, అధికారం ప్రతినిధి గౌరిశంకర్, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం,షాబాద్ దర్శన్, బీంభరత్,సత్యనారాయణరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి,జనావర్ధన్‌రెడ్డి,బల్వంత్‌రెడ్డి, ఆగిరెడ్డి,పడాల ప్రబాకర్, మద్దెల శ్రీనివాస్, గుండాల రాములు,శ్రీనివాస్‌గౌడ్,మహేశ్వర్‌రెడ్డి,చేవెళ్ల సర్పంచ్ శైలజ తదితరులు పాల్గోన్నారు.



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న ఖర్గే



శనివారం చేవెళ్ల ప్రజాగర్జనలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న ఖర్గే

# తెలంగాణలో పవర్‌లోకి

≫ చేశారు. కేంద్రంలో ఆయన అధికారంలో ఉన్నారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన బలంతోనే టిఆర్‌ఎస్ ఎదిగిందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాల్సి అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఈ రాష్ట్రంలో ఒకే వ్యక్తి తెలంగాణ సాధించినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ తన గుత్తాధిపత్యంగా భావించడం శోచనీయమని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన రోజు కేసీఆర్ కుటుంబం సోనియా కాళ్ళపై పడిందని, ఆమె నివాసం నుండి బయటకు రాగానే రంగులు మార్చారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చకుండా కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. అందుకే టీపీసీసీ అధ్యక్షులు 12డిమాండ్లతో కూడిన అంశాలను తెరపైకి తెచ్చారని, ఇవన్ని ప్రజల ఆకాంక్షమేరకే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 12అంశాలను అమలు చేస్తామని ఆయన హామి ఇచ్చారు. తొలి క్యాబినేట్ సమావేశంలోనే ఈ 12 అంశాలపై సంతకం చేస్తామని స్పష్టం చేశారు. తమ పార్టీ హామీలకే పరిమితం కాకుండా అమలు చేసి చూపిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్ధానాలను అక్కడ నెరవేరుస్తున్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. సోనియా, రాహూల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని కొనియాడారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన రాహూల్‌గాంధీ ప్రజల సమస్యలను తెలుసుకొని చలించిపోయారని అన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో చేపడుతున్న కార్యక్రమాలను విమర్శించడమే ఈ పార్టీలు పనిగాపెట్టుకున్నాయని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్న ఆయా పార్టీల నేతలు పలు అంశాలను గుర్తించాలని హితవు పలికారు. బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తరువాత ప్రజలను ఏకం చేసిన ఘనత కాంగ్రెస్‌దే అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుండి హైదరాబాద్‌కు విముక్తి కల్పించామని ఆయన గుర్తు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లబాయిపటేల్ చొరవతో ఈ ఘనత సాధించామని అన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు. పటిష్టమైన భారత దేశాన్ని నిర్మించిన కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం బీజేపీకి తగదని హితవు పలికారు. అంతరిక్షపరిశోధన కేంద్రం, ఏయిమ్స్, డిఆర్‌డిఓ, బిడిఎల్, హెచ్‌ఏఎల్, ఓఎంజీసీ, సేయిల్ ఇటువంటి ప్రభుత్వ సెక్టార్లను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని నొక్కి వక్యాణించారు. నెహ్రూ నేతృత్వంలో హైదరాబాద్‌లో ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశారని కొనియాడారు. ఇవన్ని దేశ భద్రత, పురోగతికి తార్కాణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు, విద్యాసంస్థలు నెలకొల్పిన ఘనత తమదేనని మల్లికార్జున్ ఖర్గే వివరించారు. దేశంలో ఆహార భద్రత కల్పించామని చెప్పారు. భూసమస్యలు పరిష్కరించామని, పెత్తందారి వ్యవస్తను నిర్మూలించామని తెలిపారు. ఇందిరాగాంధీ చొరవతో పేదలకు భూపంపిణీ కార్యక్రమం చేపట్టామని వివరించారు. తెలంగాణలో పేదల భూములను లాక్కున్న చరిత్ర పాలకులకు ఉందన్నారు. ఈ భూములను తిరిగి స్వాదీనం చేసుకొని పేదలకు పంచిపెడతామన్నారు. దేశంలో ఉన్న 14 పార్టీలు ఏకమై మోడీ గద్దెదించుతామని స్పష్టం చేశారు. సెక్యూలర్ పార్టీలు అన్ని ఏకమైతే కేసీఆర్ మాత్రం దూరంగా ఉండటం విడ్డూరంగా ఉందని అన్నారు. బీజేపీకి లోపాయికారిగా వ్యవహారిస్తూ పబ్బంగడుపుతున్నారని విమర్శించారు. బీజేపీతో పాటు దానికి మద్దతు ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను గద్దెదించుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ను విభజించి భారతదేశాన్ని నిర్మించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కిందని అన్నారు. సాంకేతిక రంగాన్ని మనదేశంలో ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందని గుర్తుచేశారు. హారిత విప్లవం తీసుకువచ్చిన ఘనత కూడా కాంగ్రెస్‌దే అన్నారు. మోదీ, అమిత్‌షా మాత్రం ఇవేమి తెలుసుకోకుండా కాంగ్రెస్ దేశానికి ఏమిచేసిందని అనడం విడ్డూరంగాఉందని అన్నారు. స్వతంత్రం కంటే ముందు 18శాతం ఉన్న అక్షరాస్యతను ఇప్పుడు నాలుగింతలు పెంచిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. కాంగ్రెస్ కారణంగానే మోదీ, షా, కేసీఆర్ కూడా విద్యావంతులయ్యారని చురకలంటించారు. శిశుమరణాల రేటును తగ్గించామని, మహిళాసాధికారత సాధించామని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్‌గాంధీల చరిత్రను ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని ఖర్గే వాయఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాణిక్‌రావ్ ఠాకూర్, ఉత్తంకుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ప్రసాద్‌కుమార్, దామోదరరాజనరసింహా, సీతక్క, టి.రామ్మోహాన్‌రెడ్డి, రమేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సెకనుకో సెం.మీ కదులుతున్న రోవర్

≫ కనిపిస్తోంది. సెకనుకో సెంటీమీటర్ చొప్పున ముందుకు కదులుతోంది రోవర్. 23న చంద్రుడిపై విక్రమ్ ల్యాండ్ అయిన తర్వాత రోజు నుంచి చంద్రుడిపై రోవర్ కదలికలను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ వస్తోంది ఇస్రో. ఈ నెల 24న రోవర్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చే వీడియో విడుదలైంది. 25న అంటే నిన్న రోవర్ బయటకు రావడానికి ముందు ల్యాండర్ ర్యాంప్ ఎలా తెరుచుకుందో ఇస్రోవిడుదల చేసింది. ఇక ఇవాళ చంద్రుడిపై రోవర్ కదలికలను లోకానికి చూపించింది. ల్యాండర్ నుంచి కొంత దూరం వరకు ముందుకు వెళ్లిన రోవర్ టర్నర్ తీసుకుంది. చంద్రుడిని క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఇక రోవర్ కదలికకు సంబంధించిన దృశ్యాలను ఇవాళ ఉదయం ప్రధాని నరేంద్ర మోడీకి చూపించారు ఇస్రో సైంటిస్టులు.
రోవర్ కదలికలను చూసి ప్రధాని మోడీ సైతం సంతోషం వ్యక్తం చేశారు. చంద్రుడిపై రోవర్ తిరుగాడుతున్న దృశ్యాలు ఒక ఎత్తయితే భారత జాతీయ చిహ్నం, ఇస్రో లోగోలతో కూడిన రోవర్ చక్రాల ముద్రలు చంద్రుడిపై పడడం మరో ఎత్తు. రోవర్, దాని ముద్రల నమూనా ఇప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రోవర్‌కు ఏర్పాటు చక్రాలకు ఇస్రో శాస్త్రవేత్తలు భారత జాతీయ చిహ్నం, ఇస్రో లోగోలను రూపొందించారు. చంద్రుడిపై రోవర్ కదులుతున్న క్రమంలో ఆ ముద్రలు చంద్రుడిపై పడుతున్నాయి. అందుకు సంబంధించిన విజువల్స్ వీడియోలో చాలా స్పష్టంగా కనిపిస్తూ అబ్బురపరుస్తున్నాయి. వరుసగా మూడో రోజు కూడా ప్రజ్ఞాన్ రోవర్ కదలికలకు సంబంధించిన వీడియోను ఇస్రో విడుదల చేయడంతో నెటిజన్లు చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలవుతున్నారు. వీడియోను పలుమార్లు వీక్షిస్తున్నారు. వీడియో రిలీజ్ చేసిన గంట వ్యవధిలోనే వేలల్లో వ్యూస్ రావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# మనదిహారిత తెలంగాణం

≫ రాక్ పేయింటింగ్, ఓపెన్‌జిమ్, ఆంపీ థియేటర్, వాటర్ ఫాల్ తదితర సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహేందర్‌రెడ్డి, ఎంపి సంతోష్, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, సీఎస్ శాంతి కుమారి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, సీఎం కార్యదర్శి భూపాల్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్, జిల్లా చైర్ పర్సన్ అనితారెడ్డి, జిల్లా కలెక్టర్ హారీష్, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్,గండిపేట మండల ఎంపిపి తలారి మల్లేష్, గండిపేట మండల అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా, ప్రవీణ్ యాదవ్, పొన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో భేటీ అవుతున్న సిపిఎం, సిపిఐ

## సానుభూతిపరులతోనూ కలవాలని నిర్ణయం

## ఎన్నికల్లో పోటీకి సర్వం సిద్ధం చేసుకుంటున్న కామ్రేడ్లు





**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల లిస్టును ప్రకటించడంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంది. అధికార పార్టీనే ముందుగా అభ్యర్థుల లిస్టు ప్రకటించడంతో ప్రతిపక్ష పార్టీలు సైతం ఎన్నికల పరుగులో ముందుండటం కోసం పరుగులింఃచుకుంటున్నారు. బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు తమ అభ్యర్థులను ప్రకటించిన క్రమంలో తాము సొంతంగానే పోటీ చేస్తున్నట్టు.. సీపీఎం, సీపీఐలతో పొత్తు లేదని డైరక్టుగానే ప్రకటించారు. ఈ సందర్భంలో విలేకరులు సీపీఐ, సీపీఎంలతో పొత్తు లేదా? అని అడిగితే సీఎం ఇచ్చిన సమాధానంతో కమ్యూనిస్టులు ఖంగుతిన్నారు. సీఎం అభ్యర్థుల లిస్టు ప్రకటించిన మరుసటి రోజే సీపీఎం, సీపీఐ పార్టీలు సమావేశమై తాము స్వతంత్రంగా పోటీ చేస్తామని తమ సత్తా ఏమిటో చూపిస్తామని ప్రకటించాయి. అయితే ఎన్నికల పొత్తులో భాగంగా బీఆర్ఎస్ అధినేత మునుగోడు ఉప ఎన్నిక సమయంలో ఉప ఎన్నికల సందర్భంగా ఇకపై సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆ తరువాత సీట్ల పొత్తుల విషయంలో చర్చలు కూడా జరిగాయి. కానీ చర్చలు సఫలం కాలేదు. ఆ తరువాత సీఎం కేసీఆర్ సీపీఎం, సీపీఐ వాళ్లకు బీఆర్ఎస్ ఇస్తామని చెప్పిన ఒక్కో సీటులో కూడా అభ్యర్థులను ప్రకటించారు. దీంతో సీపీఎం, సీపీఐ సీరియస్‌గా తమ కార్యకర్తలతో భేటీ అవుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము బీఆర్ఎస్‌తో పొత్తుల సమయంలో చర్చకు తీసుకొచ్చిన 10 సీట్లలో తప్పకుండా పోటీ చేయాలని రెండు పార్టీలు నిర్ణయించుకున్నాయి. ఆ 10 నియోజకవర్గాల్లోని కార్యకర్తలతో సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికే సమావేశాలను ప్రారంభించాయి. తమ పార్టీ కార్యకర్తలనే కాకుండా తమకు సానుభూతి పరులుగా ఉండేల వారితో కూడా ప్రత్యేకంగా సమావేశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అయితే అంతకంటే ముందు తమ పార్టీ కార్యకర్తలను యాక్టివ్ చేసి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామని చెప్పి.. వారిని ఉత్సాహ పరిచి ఎన్నికలకు సిద్ధం చేయాలని నిర్ణయించారు. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో బయటకి వెళ్లిన వారిని సైతం సీపీఎం పార్టీ మళ్లీ కలవాలని భావిస్తోంది. అటువంటి వారితో ప్రత్యేకంగా జిల్లాస్థాయి నాయకులే మాట్లాడటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదీ ఏమైనా తమ సత్తా ఏమిటో అధికార బీఆర్ఎస్‌కు చూపించాలని రెండు కమ్యూనిస్టు పార్టీలు భావిస్తున్నాయి. ఈ సారి ఎలాగైనా అసెంబ్లీలో అడుగుపెట్టాలని ధృడసంకల్పంతో కామ్రేడ్లు కసరత్తు చేస్తున్నారు. సీపీఎం బీఆర్ఎస్‌ను అడిగిన 5 అసెంబ్లీ స్థానాలైన మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం, పాలేరు, మధిర నియోజకవర్గాలోలన సీపీఎం పోటీ చేయడానికి ఇప్పటికే అభ్యర్థులను సిద్ధం చేసింది. సీపీఐ అడిగిన 5 అసెంబ్లీ స్థానాలైన మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్, బెల్లంపల్లి స్థానాల్లో కూడా అభ్యర్థులను ఖరారు చేసి పోటీకి సిద్ధంగా ఉన్నాయి. ఈ 10 సీట్లలో గతంలో పోటీ చేసి గెలిచిన వారే తిరిగి పోటీ చేసే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా 5 స్థానాల్లో కూడా పోటీ చేసే యోచనలో రెండు కమ్యూనిస్టు పార్టీలు ఉన్నట్టు తెలుస్తోంది.

అయితే ఇన్ని సీట్లు ఇవ్వడానికి బీఆర్ఎస్ సిద్ధంగా లేదు. రెండు వామపక్ష పార్టీలకు ఒక అసెంబ్లీ స్థానం ఇచ్చి, రెండు ఎమ్మెల్సీలు ఇస్తామని ప్రాథమికంగా జరిగిన చర్చల్లో మాట్లాడుకున్నట్టు పార్టీల వర్గాలు చెబుతున్నాయి. అయితే రెండు పార్టీలు కూడా ఒక ఎమ్మెల్యే సీటు కాదని కనీసం మూడు సీట్లు ఇవ్వాలని కోరాయి. అలా కోరిన వాటిలో సీపీఎం కోరిన మూడు స్థానాలు మిర్యాలగూడ, భద్రాచలం, ఇబ్రహీంపట్నం ఉన్నాయి. ఇక సీపీఐ కోరిన మూడు స్థానాల్లో మునుగోడు, వైరా, హుస్నాబాద్ స్థానాలను కోరాయి. ఈ మూడు సీట్లు కూడా ఇవ్వడానికి బీఆర్ఎస్ అంగీకరించలేదు. ఫైనల్‌గా సీపీఎంకు భద్రాచలం, సీపీఐకి మునుగోడు ఇవ్వడానికి బీఆర్ఎస్ సూచనప్రాయంగా అంగీకరించింది. అయితే సీపీఐ, సీపీఐ మాత్రం కనీసం మూడు స్థానాలు అయినా ఇవ్వాలని పట్టుబట్టాయి. దీంతో తాత్కాలికంగా పొత్తుల చర్చలు మధ్యంతరంగా ముగిశాయి. ఆ తరువాత క్రమంలో పొత్తులపై చర్చలు ముందుకు సాగలేదు. సోమవారం 115 సీట్లు ప్రకటించే వారకు కూడా బీఆర్ఎస్ తమతో సంప్రదించలేదని సీపీఐ, సీపీఎం నేతలు తెలిపారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్‌ఆరాధే

# సత్వర న్యాయం అందితేనే న్యాయవ్యవస్థపై నమ్మకం

### త్వరితగతిన కేసులను విచారించాలి: హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్‌ఆరాధే

**హైదరాబాద్ (కుషాయిగూడ,) ఆగస్టు 26, ప్రభాతవార్త:** త్వరితగతిన కేసుల విచారణ చేపట్టడంతోపాటు సత్వరన్యాయం అందినప్పుడే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్ ఆరాధే పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడ పారిశ్రామికవాడలోని 'ఆపెల్' భవనంలో తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటుచేసిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోర్టుల సముదాయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగపరమైన న్యాయ హక్కు సాధనకై ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం దక్కేలా చూడాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ కుటుంబానికి వేగవంతంగా తీర్పుచెప్పి వాది కుటుంబానికి 25 లక్షల రూపాయలను హైకోర్టు చీఫ్‌జస్టిస్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, రాచకొండ సి.పి. డి.ఎస్.చౌహాన్, టీఎస్ఐఐసి ఎం.డి ఇ.వెంకట నర్సింహారెడ్డి, మాజీ జస్టిస్ పి.నవీన్‌రావు, హైకోర్టు న్యాయమూర్తి టి.వినోద్ కుమార్‌తోపాటు వివిధ కోర్టుల న్యాయమూర్తులు ఆర్.రఘు నాథ్‌రెడ్డి, బి.అర్.మధుసూదన్‌రావు, డి.ఎస్.ప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, రిజిస్ట్రార్ జనరల్ తిరుమలదేవి, జోనల్ మేనేజర్ మాధవి, బార్ అసోసియేషన్ ప్రతినిధులు కోట రామచంద్రారెడ్డి, రాజుయాదవ్, వివిధ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ విభాగాల అధికార సిబ్బంది, జిల్లా కోర్టు అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆర్టీసి కన్వెన్షన్ సెంటర్

### రూ.40 కోట్లతో 2 అంతస్తుల భవనం

### వచ్చే వారం నిర్మాణం పనులకు శంకుస్థాపన

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఖమ్మంలో కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాలని తెలంగాణ ఆర్టీసీ ప్రతిపాదన చేసింది. వచ్చే వారం దీని నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నటున అధికవర్గాలు వెల్లడించాయి. ఈ వారంలో వీటి పనులకు అవసరమైన టెండర్లను పిలవనున్నారు. సెప్టెంబరు నెల నుండి ఈ కన్వెన్షన్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఆర్టీసీ కల్యాణ మండపం ఉండగా, నిర్మల్‌లో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంలో ఉంది. ఇప్పుడు తాజాగా ఖమ్మంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన రెండు అంతస్తుల ఎయిర్ కండిషన్డ్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు సంస్థ యాజమాన్యం సిద్ధమవుతుండటంతో ఇది రాష్ట్రంలో మూడవది అవుతోంది. ఈ కన్వెన్షన్ సెంటర్‌లో 2,000 సీట్ల సామర్థ్యం ఉంటుంది. 1.7 ఎకరాల విస్తీర్ణంలో 40 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో దీన్ని నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ కన్వెన్షన్ సెంటర్‌లో 134 కార్లు పార్కింగ్ ఉండేలా 55,160 చదరపు గజాల విస్తీర్ణంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌లో మరో 15 కార్లు పార్కింగ్ చేయడానికి వీఐపీ కార్ పార్కింగ్ ఏరియా ఉంటుంది. 2,860 చదరపు గజాలు మరియు 2,335 చదరపు గజాల విస్తీర్ణంలో మొదటి అంతస్తు, 5,630 చదరపు గజాలు, 3,825 చదరపు గజాలలో రెండో అంతస్తు విస్తరించి ఉంటుందని ఆర్టీసీ అధికార వర్గాలు వెల్లడించాయి.

# భారీగా కిలో రూ.19కి పడిపోయిన టామాటా

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గత కొన్ని నెలలుగా వినియోగదారులకు చుక్కలు చూపిం చిన టమాటా ఇప్పుడు దిగొచ్చింది. దీంతోపాటు, కూరగాయల ధరలు కూడా తగ్గాయి. దాదాపు మూడు నెలల పాటు తెలంగాణలో టమాటా ధరలు కిలో 200 రూపాయల వరకూ ధర పలికింది. రిటైల్‌లో అయితే 250 రూపాయలు కూడా అమ్మింది. అయితే గత కొద్ది రోజులుగా టమాటా ధరలు క్రమేపీ దిగిపోయాయి. హైదరాబాద్ మెహిదీపట్నం



రైతు బజార్‌లో శనివారం కిలో టమాటా 19 రూపాయలకు వ్యాపారులు అమ్మకం జరిపారు. అదే బీటీ రకం అయితే కిలో 24 రూపాయలకు విక్రయించారు. అదేవిధంగా టమాటాతో పాటుగా, కూరగాయలు కిలో 50 రూపాయలకు పైబడి ధరలు పలుగ్గా ఇప్పుడు అవి కూడా భారీగా తగ్గాయి. కిలో వంకాయలు 23 రూపాయలు, బెండకాయలు 23 రూపాయలు, పచ్చిమిర్చి 35 రూపాయలు, కాకరకాయలు 28 రూపాయలు, బీరకాయలు 23 రూపాయలు, క్యాబేజీ 15 రూపాయలు, బీన్స్ 40 రూపాయలు, గోకరకాయలు 18 రూపాయలు, బీట్‌రూట్ 18 రూపాయలు, కాప్సికం 28 రూపాయలు, బంగాళాదుంపలు 21 రూపాయలు, దొండకాయలు 23 రూపాయలు, కాలీఫ్లవర్‌న 23 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు.

## కార్లకు బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్ల తొలగింపుపై

# పోలీసుల ఆదేశాల ఉల్లంఘన

- ట్రై కమిషనరేట్లలో వేలసంఖ్యలో బ్లాక్ ఫిలింలతో కార్లు
- కార్పొరేటర్లు మొదలుకొని, ఎమ్మెల్యేలు, ఎంపిల బంధుగణం, సెలబ్రిటీల వరకు కార్లకు బ్లాక్ ఫిలింల వాడకం


**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఏడాదిన్నర క్రితం జూబ్లీహిల్స్‌లో అధికార పార్టీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్ నడిపిన కారు కారణంగా జరిగిన ప్రమా దం తీవ్రరచ్చకు దారితీసి చివరకు ట్రై కమిషనరేట్లలో కార్లకు వున్న బ్లాక్ ఫిలింలను తొలగించేందుకు పోలీసు శాఖ ఆగమేఘాల మీద ఆదేశాలు ఇచ్చినా ఇది మున్నాళ్ల ముచ్చటగా మారింది. అప్పటి ప్రమాదంలో ఒక బాలుడు మరణించగా మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రమాదం తరువాత కారులో వున్న ముగ్గురు యువకులు పారిపోగా కారు అద్దాలకు బ్లాక్ ఫిలింలు వుండడం వల్ల అందులో వున్న వారిని పోలీసులు గుర్తించలేక పోయారు. కారుకు బోధన్ ఎం.ఎల్.ఎ షకీల్ స్టిక్కర్ వుండడంతో ఈ ప్ర మాదం దుమారం రేపింది. దీంతో మరు సటి రోజునే కార్లకు వున్న బ్లాక్ ఫిలింలతో ఎంఎల్ఎ, ఎంపిలు, కార్పొరేటర్లు, పోలీస్, మీడియా తదితర స్టిక్కర్లను సంబంధిత వాహనదారులు వెంటనే తొలగించాలని లేకుంటే భారీ జరిమానాలు విధిస్తామని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల తరువాత కొన్ని రోజుల పాటు పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి పెద్ద సంఖ్యలో కార్లకు వున్న బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లను తొలగించి ఆయా వాహనాలకు జరిమానాలు విధించారు. ఆ త రువాత షరా మామూలు అన్నట్లుగా దీని గురించి ఎవరూ పట్టించుకోక పోవడంతో జంట నగరాలు, శివార్లలో వేల సంఖ్యలో కార్లు బ్లాక్ ఫిలింలు, అన్నిరకాల స్టిక్క ర్లతో దర్జాగా తిరుగుతున్నాయి.

రాష్ట్రంలో కార్లకు వున్న బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లు, ద్విచక్ర వాహనాలకు వున్న స్టిక్కర్ల తొలగింపు విషయంలో పోలీసుల ఆదేశాలు ఎందుకు కొరగాకుండా పోయాయి. ఏదైనా ప్రమాదం జరిగినపుడు హడావిడి చేయడం, అప్పటికప్పుడు అదిచేస్తాం...ఇదిచేస్తాం...అంటూ ఆదేశాలు ఇవ్వడం, ఆ తరువాత నాలుగైదు రోజులు స్పెషల్ డ్రైవ్ పేరిట హల్‌చల్ చేయడం, తదనంతరం ఇతర పనుల్లో పడి అసలు విషయాలను మరచిపోవడం పోలీసులకు పరిపాటిగా మారుతుందని మరోసారి రూఢీ అయ్యింది. ఇంతకు ముందు అనేక సందర్భాలలో పోలీసుల ఆదేశాలు అమలుకాకుండా పోగా తాజాగా బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్ల తొలగింపు ఆదేశాలు కూడా ఇందులో చేరిపోయిందని చెప్పాలి. ఇక బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్ల తొలగింపు అనేది ఈనాటిది కాదు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఎక్కడా ఎవరూ బ్లాక్ ఫిలింలు కార్ల అద్దాలకు వాడరాదు. కేవలం జడ్, జడ్ ప్లస్ సెక్యూరిటీ వున్న ప్రముఖుల వాహనాలకు మాత్రమే ఈ వెసులుబాటు వుంది. జమ్మూకాశ్మీర్‌లో 2000 దశకంలో ఉగ్రవాదులు బ్లాక్ ఫిలింలు వున్న కార్లతో అరాచకాలు చేయడంతో దీనిపై కఠినంగా వ్యవహరించాలని సుప్రీం కోర్టు కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. అప్పటి నుంచి ఈ ఆదేశాలు అమ ల్లో వున్నా ఆచరణలో మాత్రం ఎక్కడా అమలవడం లేదనే చెప్పాలి. రాష్ట్రం వరకు వస్తే ఈ నిబంధన ఎక్కడా అమలడం లేదు. ఏడాదిన్నర క్రితం జూబ్లీహిల్స్‌లో బో ధన్ ఎంఎల్ఎ తనయుడు రాహిల్ కారులో వుండగా చోటుచేసుకున్న ప్రమాదం ఎంతటి దుమారం రేపిందో తెలిసిందే. ఈ ఘటనలో ఒక బాలుడు మరణించగా ఇద్దరు మహిళలు గాయపడ్డారు. గాయపడ్డ వారు రెండు రోజుల పాటు నిమ్స్‌లో వుండి ఆ తరువాత అదృశ్యమవడం, ఆ తరువాత వారి ఆచూకీ లేకుండా పోవడం సంచలన ంగా మారింది. ఈ ఘటనలో మొదట తన కుమారుడు లేదని ఎంఎల్ఎ షకీల్ చెప్పగా మరుసటి రోజు విచారణలో అతను వున్నాడని తేలింది. కారులో వున్న వారిని వెంటనే గుర్తించలేక పోవడానికి ఆ కారుకు బ్లాక్ ఫిలిం వుండడం కారణంగా పోలీసులు చెప్పారు. దీంతో జంట నగరాలు, శివార్లలో వున్న కార్లకు ఎవరైనా బ్లాక్ ఫిలి ంలు, లేదా స్టిక్కర్లు వుంటే వెంటనే తొలగించాలని లేదంటే వెయ్యి రూపాయల వరకు జరిమానాలు విధిస్తామని అదే రోజు పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ తరువాత కొన్ని రోజులు పోలీసులు హడావిడిచేసి పెద్ద సంఖ్యలో కార్లకు వున్న బ్లాక్ ఫిలింలను, స్టిక్కర్లను, ద్విచక్ర వాహనాలకు వున్న స్టిక్కర్లను తొలగించి సదరు వాహనదారులకు జరిమానాలు విధించారు. ఇలా పోలీసుల జరిమానాలకు గురైన వారిలో సినీ తారలు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మంచు మనోజ్ కార్ల తో పాటు ప్రభాస్ బంధువు కారు కూడా వుంది. అనేక సందర్భాలలో పోలీసులు చేబట్టిన సామాజిక కార్యక్రమాలకు హాజరై చట్టాలను అందరు గౌరవించాలని కోరిన సి నీతారలే ఇలా చట్టాన్ని అవహేళన చేయడం కొసమెరుపు.

### ట్రై కమిషనరేట్లలో వేల సంఖ్యలో బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లలో దర్జాగా తిరుగుతున్న వాహనాలు

ఇక బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లు వున్న వాహనాల విషయానికి వస్తే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల విషయం అలావుంచి ట్రై కమిషనరేట్లలో నిత్యం వేల సంఖ్యలో ఇవి దర్జాగా తిరుగుతూనే వున్నాయి. ట్రాఫిక్ పోలీసులు చౌరస్తాలలో సిగ్నల్ పడిన సందర్భాలలో ఇవి కనిపిస్తే ఆపుతూ హెచ్చరించడం తప్పించి, వీటిని తొలగించేందుకు ముందుకు రావడం లేదు. ఇదే సమయంలో వీటిని తొలగించకుంటే భారీ జరిమానాలు విధిస్తామని చెప్పినా, ఇది అమలవడం లేదు. బ్లాక్ ఫిలింలు కలిగిన కార్లు ఎక్కువగా ఎంఎల్ఎలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, సెలబ్రటీలు, కార్పొరేటర్లు, వారి బంధుగణానికి సంబంధించినవే కావడం గమనార్హం. ఈ కార్లన్నీ ఎక్కువగా బంజా రాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ ప్రాంతాలలోనే చక్కర్లు కొడుతున్నాయి. ఇతర ప్రాంతాలలోనూ పెద్ద సంఖ్యలో బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లు కలిగిన కార్లు తిరుగుతుం డడం గమనార్హం. ఆఖరుకు అనేక ప్రైవేటు వాహనాలకు పోలీసు అనే స్టిక్కర్లు లేదా దీంతో పాటు బ్లాక్ ఫిలింలు వుండడం విశేషం. నిబంధనల ప్రకారం వీటిని వెంటనే తొలగించాలని పోలీసులు ఆదేశాలు జారీచేసినా ఈ ఆదేశాలను 90 శాతం మంది వాహనదారులు పాటించడం లేదని నగర రహదారులపై బ్లాక్ ఫిలింలు, స్టిక్కర్లతో తిరుగుతున్న కార్లు, ఇతర వాహనాలు తేటతెల్లం చేస్తున్నాయి.

# ప్రిగోజిన్ మృతి అనంతరం వాగ్నర్ సైనికులతో పుతిన్ సంతకాలు!



**మాస్కో, ఆగస్టు 26:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటుకు తెరలేపిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ అధినేత యెవెగనీ ప్రిగోజిన్ విమానప్రమాదంలో మరణించడం చర్చనీయాంశంగా మారింది. ఆయన మృతిని క్రెమ్లిన్ ఇంకా ధృవీకరించలేదు. మృత దేహాల వైద్య పరీక్ష అనం తరమే దీనిపై ప్రకటన చేస్తామని చెబుతోంది. ఈ నేపథ్యంలోనే వాగ్నర్ గ్రూప్‌ను పూర్తిగా తన ఆధీనంలోకి తెచ్చుకు నేందుకు పుతిన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ బృందానికి ఆదేశాలు జారీ చేసినట్లు వార్తవు వస్తున్నాయి. రష్యాకు విధేయంగా ఉంటామని వాగ్నర్ సైనికులు ప్రమాణ పత్రాలపై సంతకాలు చేయాలని పుతిన్ ఆదేశించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌లో ప్రత్యేక సైనిక చర్యలో రష్యా ప్రభుత్వం తరఫున పాల్గొంటున్న ప్రైవేటు సైనికులందరూ ఈ ప్రమాణ పత్రాలపై సంతకాలు చేయాల్సిందే అని క్రెమ్లిన్ తమ వెబ్‌సైట్‌లో ప్రచురించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఆగస్టు 23న ప్రిగోజిన్, తన నాయకులు కలిసి ప్రయాణిస్తున్న ఓ ప్రైవేటు విమానం కుప్పకూలిన విషయం తెలిసిందే. పుతిన్‌కు వ్యతిరేకంగా ప్రిగోజిన్ తిరుగుబాటు చేసిన సరిగ్గా రెండు నెలల తరువాత ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రమాదం వెనుక రష్యా ప్రభుత్వం హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ ప్రమాద ఘటనపై పుతిన్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ప్రిగోజిన్ తన జీవితంలో ఎన్నో తీవ్రమైన తప్పులు చేసినప్పటికీ ఎంతో ప్రతిభ గల వ్యక్తి ఆనుకున్న ఫలితాలు సాధించాడు అని అన్నారు. ఇక ప్రిగోజిన్ మరణంతో వాగ్నర్ కిరాయి సైన్యం పగ్గాలు సిడాయ్ పేరుతో అందరూ పిలిచే ఆండ్రీ ట్రోషేవ్ చేతికి వెళ్లవచ్చని భావిస్తున్నారు. గతంలో వాగ్నర్ తిరుగుబాటు తర్వాత పుతిన్ మాట్లాడుతూ ఇక నుంచి గ్రూపు బాధ్యతలను ప్రిగోజిన్ కాకుండా ఆండ్రీ ట్రోషేవ్ చూసుకుంటాడని ప్రకటించిన విషయం తెలిసిందే.

# బిఆర్ఎస్‌కు మాజీ మంత్రి కృష్ణయాదవ్ రాజీనామా



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కృష్ణయాదవ్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అసంతృప్త నేతలు ఒకొక్కరూ ఆపార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. టికెట్ రాకపో వడంతో ఇతర పార్టీలవైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా నగరానికి చెందిన మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ బిఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో తాను టిడిపి నుంచి టిఆర్ఎస్‌లో చేరానని 2018లో అంబర్‌పేట్ టికెట్ ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేశారన్నారు. తాజాగా ఇటీవల విడుదల చేసిన అభ్యర్థు జాబితాలో బడగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించకుండా భూస్వాములు, పెత్తందారులకు అవకాశం కల్పించాడన్నారు. దీంతో ఆత్మ గౌరవం లేని పార్టీలో కొనసాగవద్దని నిర్ణయించు కున్నానని తన రాజీనామ లేఖను సిఎం కెసిఆర్‌కు పంపినట్లు కృష్ణయాదవ్ పేర్కొన్నారు. కాగా కృష్ణయాదవ్ త్వరలో బిజెపి పార్టీలో చేరను న్నట్లు ప్రచారం జరుగుతుంది.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం. 031/EE(R&B)/CBD/DB/HD/e-proc/23-24/547 తేది: 26.08.2023
7 నెలల కాలానికి ఈ ఆఫీస్ పరిధి క్రింద వివిధ VVIP నివాస భవనాలలో ప్లంబర్/కార్పెంటర్/పంప్ ఆపరేటర్/జనరల్ హెల్పర్ అర్హత కలిగిన నిర్వహణ సిబ్బంది సేవల ఏర్పాటు. ECV : రూ. 4,33,944. డౌన్‌లోడ్ ముగింపు తేది: 02.09.2023 సా.3.45గం. నుండి. బిడ్ తెరచు తేది: 02.09.2023 సా.4.00గం. నుండి. తదుపరి వివరాలకు దర్శించండి : https://www.eprocurement.gov.in, ఇ-మెయిల్ : ee_rnb_cbdhyd@yahoo.co.in ఫోన్ నెం : 9440818112.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No. 1447-DP/CL/Advt/1/2023-24 తేది: 26.08.2023


# నిబద్ధతతో పనిచేస్తా.. నా జోలికొస్తే సహించను

- వెన్నుపోటు రాజకీయాలు తెలియవు
- బిఆర్ఎస్ పెద్ద నేత తొందరవద్దని సలహా ఇచ్చారు
- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** వెన్నుపోటు రాజకీయాలు తెలియదని ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం తన నైజమని వ్యక్తిగతంగా తన జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. ఇటీవల తిరుపతిలో మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు దుమారం లేపిన విషయం తెలిసిందే. కుమారుడికి మెదక్ టిక్కెట్ విషయంలో అడ్డుపడింది మంత్రి హరీశ్‌రావు అనే కోణంలో ఆయన మట్లాడిన తీరు వివాదాస్ప దంగా మారాయి. ఈ నేపథ్యంలో మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదికగా మంత్రికి మద్దతుగా నిలిచారు. పార్టీ తీరుపట్ల అసహనం వ్యక్తం చేసిన ఆయన పార్టీ కేడర్‌తో చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు. గత నాలుగు రోజులుగా ఆయనతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు టచ్‌లో ఉన్నాయంటూ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. తండ్రీ కొడుకులకు టిక్కెట్లు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయంటూ హంగామా చేశాయి. మైనంపల్లి పార్టీ మారనున్నారనే ప్రచారం జోరుగా సాగింది. శనివారం దూలపల్లిలోని తన నివాసంలో మల్కాజిగిరి, మెదక్ ప్రాంతాలకు చెందిన నేతలు కార్యకర్తలుతో ఎమ్మెల్యే సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. తొందర పాటు నిర్ణయం తీసుకోవద్దని నియోజకవర్గం ప్రజలుతో మాట్లాడాలని బిఆర్ఎస్‌కు చెందిన పెద్ద నేత సలహా ఇచ్చినట్లు పేర్కొనడం రాజకీయ వర్గాలులో ఆసక్తికరంగా మారింది. ఆ పెద్ద నేత ఎవరు అనే దానిపై చర్చోప చర్చలు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ పార్టీపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని అదే విధంగా పార్టీ కూడా తనను ఏమీ అనలేదని చెప్పారు. పార్టీ పటిష్టతకు పని చేయడంతో పాటుగా ఎమ్మెల్యేగా శ్రమించిన కారణంగా ఎన్నడు లేని విధంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. మెదక్‌లో తన క్యాడర్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని మాత్రమే వ్యక్తిగతంగా అన్న విషయం గుర్తుంచు కోవాలని సూచించారు. రాజకీయ బిక్ష పెట్టిన మెదక్ ప్రజలకు రుణ పడి ఉంటానని తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా 8 సంవత్సరాలు పని చేశానని ఆ ప్రాంత ప్రజలుతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. కుమారుడు రోహిత్‌కు మెదక్ టిక్కెట్ అడగడం తప్పని అనుకోవడం లేదన్నారు. కుమారుడికి మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. జిల్లాకు చెందిన కీలక నేత తనను నమ్ముకున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నందు వలనే స్పందించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తాను ఎవరి జోలికి వెళ్ళనని ఇబ్బంది పెడితే మాత్రం ప్రతి చర్య ఉంటుందని స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీని ఎన్నడూ విమర్శించలేదని తెలిపారు. అందరు కలిస్తేనే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావం జరిగిందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో వారం రోజులు పాటు పర్యటించి ప్రజాభిప్రాయాన్ని కోరిన అనంతరమే తన కార్యచరణ ఉంటుందని మైనంపల్లి స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మైనంపల్లి పార్టీ మారే అవకాశం చాలా తక్కువని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కొద్ది రోజులకు ఈ వివాదం మొత్తం సద్దుమణిగి పోతుందని తెలుపుతున్నారు.

### భారీగా తరలివచ్చిన కేడర్

దూలపల్లిలోని ఎమ్మెల్యే నివాసానికి శనివారం భారీగా మద్దతుదారులు చేరుకోవడం జరిగింది. తమ నేత ఎటువంటి నిర్ణయం తీసుకోనున్నారో అనే దానిపై వారిలో ఆసక్తి కనిపించింది. ఉదయం ఆరు గంటలు నుంచే మల్కాజిగిరి, మెదక్ ప్రాంతాలు నుంచి నేతలు కార్యకర్తలు మైనంపల్లి ఇంటికి వచ్చారు. ఎమ్మెల్యేకు మద్దతుగా నినాదాలు చేశారు. మధ్యాహ్నం తరువాత ఇంటినుంచి బయటకి వచ్చిన తమ నేతను చూసిన వారు ఉద్వేగంతో ఊగి పోయారు. బిఆర్ఎస్ నేతలతో పాటుగా వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు. అనుకున్న దాని కంటే అధిక సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో ఎమ్మెల్యే కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సంఖ్య కూడా భారీగానే కనిపించింది. వారం రోజులు తరువాత కార్యచరణ ప్రకటిస్తానని ఎమ్మెల్యే చెప్పడంతో అప్పటి వరకు ఉన్న వేడి కాస్తా చల్లబడింది.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం: 03/AEE/DB/EBD/2023-24/e-proc/970, తేది: 23.08.2023
పనిపేరు : 1. న్యూఢిల్లీ తెలంగాణ భవన్ ప్రాంగణంలో ఆఫీసర్స్ క్వార్టర్ F-4కి మొదటి అంతస్తులో అటాచ్డ్‌టాయిలెట్‌తో కూడిన అదనపు గది మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో బెడ్ రూమ్‌కు అటాచ్ టాయిలెట్ నిర్మాణం ECV: రూ.13,90,936.25/-.బిడ్ ప్రారంభ తేది, సమయం : 28.08.2023 మ.2.30గం. నుండి. బిడ్ ముగింపు తేది సమయం : 15.09.2023 మ.2.30గం. వరకు. బిడ్ మూల్యాంకనం తెరచు తేది సమయం : 15.09.2023 మ.3.00గం. తర్వాత. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ & బి), ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1442-DP/CL/Advt/1/2023-24 తేది: 26.08.2023

రెండు తెలుగు రాష్ట్రాలకు చెందినఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఎన్నడూ లేని గౌరవాన్ని పొందారు. ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో శాస్త్రవేత్తలను నేరుగా అభినందించారు. ఇంతా జరిగిన తర్వాత విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఏమి చేయబోతున్నాయన్న ప్రశ్నలకు ఈ నాలుగు రోజుల్లోనే ధీటైన జవాబు వచ్చింది. మొత్తం 14రోజులపాటు ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై తిరుగుతూ విక్రమ్ ల్యాండర్‌కు విలువైనసమాచారం అందిస్తుంది. అది భూ కేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్తలకు చేరవేస్తుంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిన తర్వాత నాలుగు గంటల వ్యవధిలోఆరు చక్రాలతో కూడిన 26 కిలోల బరువు ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ భద్రంగా దిగి రెండురోజుల్లోనే తన పనితీరు ప్రదర్శించింది. ఇప్పటికి ఇస్రోకు ఫొటోలు, వీడియోలు అందుతూనే ఉన్నాయి. సూర్యుడు ఉన్నప్పుడు సౌరశక్తిని గ్రహించి విద్యుత్‌గా మార్చుకొని రోవర్ పనిచేస్తుంది. ఒకవేళ అది మరింత జీవంనిండి 14రోజుల కన్నా ఎక్కు వగా పనిచేసినా మనకు బోనస్ కిందే లెక్క. అయితే రోవర్ నేరుగా భూకేంద్రాలకు ఏసమాచారమూ అందించలేదు. రోవర్ నుంచి ల్యాండర్‌కి సమాచారం అందాల్సి ఉంది. ఈ కారణంగారోవర్ పనితీరు ముగిసిపోయినా, ల్యాండర్ పనితీరు ముగిసిపోయినా ఇవి 14 రోజులు మాత్రమే పని చేస్తాయి. ప్రొపల్షన్ మాడ్యూల్‌లో ఎక్కువ ఇంధనం ఉన్న కారణంగా అది చంద్ర కక్ష్యలో సక్రమంగా పని చేస్తుండటంతో ఎక్కువరోజులు పని చేసే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా చంద్రయాన్-2 లోని ఆర్బిటర్ పనితీరే దీనికి నిదర్శనం. ఈ చంద్రయాన్-3 ప్రయోగానికి, ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలు చేపట్టే ప్రయోగాలకు ఖర్చు విషయంలో ఎంతోతేడా ఉండటంతో ప్రపంచంలో అంతరిక్ష కేంద్రాలులేని దేశాలు మన ఇస్రో వైపు దృష్టిపెట్టాయి. కేవలం రూ.615 కోట్లతో ఈ ప్రపంచ రికార్డు చంద్రయాన్-3ని ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను పేరుపేరునా దేశ ప్రజలు అభినందిస్తున్నారు.

# చంద్రయాన్-3 ప్రయాణం... ఆద్యంతం అద్భుతం

పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి

చంద్రుడు..చందమామ.. జాబిల్లి.. వెన్నెల.. నెల రాజు..వెన్నెల రేడు..ఇవన్నీ ఒక్కరి పేర్లే.ఆ మాట కొస్తే సోమనాథ్ పేరులోనూ సోముడు అనే చంద్రుడు ఉన్నాడు. భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఈ సోమనాథుడు ఆ చంద్రుడిపై మన భారతీయ జెండా రెపరెపలాడించాడు. అగ్రరాజ్యాలకు సాధ్యంకాని అనితర సాధ్యమైన రికార్డు చంద్రయాన్-3 ప్రయోగం వల్ల సాధ్యమైంది. ఇది ఒక్కరోజు శ్రమ కాదు.ఎన్నో వేలమంది శాస్త్రవేత్తలు, మరెన్నో వేలమంది శ్రమజీవులు, ఇంకెన్నో సంస్థలు, పరిశ్రమలు ఇందుకు దోహదపడ్డాయి. అసలు రాకెట్ ప్రయోగమే నిర్వహించలేని స్థితి నుంచి ప్రపంచంలో కాకలుతీరిన అంతరిక్ష పరిశోధనా సంస్థలకు సాధ్యంకాని చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని మన ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా ఉన్న ఎస్.సోమనాథ్‌కి అపారమైన భక్తివిశ్వాసాలతో పాటు సంస్కృతం, వేదాలలోనూ పట్టుఉంది. అసలు వేదాల నుంచే ఖగోళశాస్త్రం ఆవిర్భవించిందని ఆయన అంటుంటారు.సంస్కృతంలో మన సాంస్కృతిక వైభవం ఈనాటిది కాదని ఇటీవలే ఉజ్జయినిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చెప్పారు. గణితం, వైద్యం, ఖగోళశాస్త్రం, ఆధ్యాత్మిక విద్య వంటివి సంస్కృతంలో రాసి ఉండటంతో వేదకాలం నుంచి మనది విజ్ఞాన సమాజమని అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు సోమనాథ్ గతంలో చెప్పారు. దీనికి తగ్గట్లే మన పురాణ ఇతిహాసాల్లో ఎంతో ప్రాధాన్యత ఉన్న కవులు కూడా ఇష్టపడి చరిత్రలు, పాటలు,పాఠాలు రాసే వైభవం కలిగిన చంద్రుడంటే అందరికీ ప్రేమే. ఒక విధంగా గ్రహాలన్నింటిలోనూ చల్లనివాడుగా, చక్కనివాడుగా ఆయనకు పేరుంది. అటువంటి చంద్రగ్రహం మనకు రాత్రిపూటకనిపిస్తుంది గాని,దగ్గరదూరంలో మాత్రంలేదు.ఈ నిజం సామాన్య జనానికి తెలియకపోవచ్చుగాని ఖగోళ శాస్త్రవేత్తలకు బాగా తెలుసు. అదిగదిగో చందమామ అంటూ చంటిబిడ్డలకు చూపించినప్పుడు అది అందుతుందనే నమ్ముతారు. అయితే ఏకంగా మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరంలో మనకు చందమామ ఉన్నాడు. ఈ చంద్రగ్రహంపై ఎంతోమంది పరిశోధనలు చేసినప్పటికీ స్పష్టంగా కనిపించే చంద్రుడి కన్నా ఆ వెనుక కనిపించకుండా ఉండే చంద్రుడిపై ఇప్పటికి ఏ ఒక్క దేశమూ పరిశోధన చేయలేదు. ఆ ప్రదేశాన్నే ప్రస్తుతం మన భారతదేశ శాస్త్రవేత్తలు ఎంచుకున్నారు. ఒకటికి రెండు ప్రయాణాలు అంతంత మాత్రమే సాగినప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగం గురితప్పకుండా చంద్రుడి చీకటి ప్రాంతంలో ఉన్న దక్షిణ ధ్రువం చేరుకుంది. అప్పటికి అక్కడ సూర్యోదయం వచ్చిన తర్వాత మన చంద్రయాన్-3 అత్యంత క్షేమంగా, భద్రంగా,





నిదానంగా చంద్రునిపై దిగింది. అయితే ఈ ప్రయాణం మధ్యలో జరిగిన పరిశోధనలు ఆషామాషీకాదు.ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి మనవైపే ఉంది. 140 కోట్ల భారతీయులు ఈ ప్రయోగం విజయవంతం కావాలని ఎదురు చూశారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 41 రోజులు చంద్రయాన్-3 ప్రయాణించింది. జూలై 14న భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి మధ్యాహ్నం 2.15 గంటలకు ఎల్‌వీఎం3 ఎం4 అనే అతిపెద్ద బాహుబలి రాకెట్ ద్వారా చంద్రయాన్-3 అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు చేరింది. భూమికి దగ్గరగా 170 కిలోమీటర్లు,భూమికి దూరంగా 36వేల 500కిలోమీటర్ల నిర్దేశిత దీర్ఘవృత్తాకార కక్ష్యలో మన రాకెట్ చంద్రయాన్-3ని విడిచిపెట్టింది.ఆ తర్వాత శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి 5 సార్లు ఈ ఉపగ్రహాన్ని భూకక్ష్యకుదూరంగా రైజింగ్ ఆపరేషన్లతో ప్రయాణింపచేశారు.బెంగళూరు వద్దనున్న ఇస్రో టెలిమెట్రి ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్, బైలాలులో ఉన్న ఇండియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్, బెంగళూరు ప్రధాన కార్యాలయం వద్ద మిషన్ ఆపరేటర్ కాంప్లెక్స్‌ల నుంచి శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు చంద్రయాన్-3ని నియంత్రిస్తూ గమ్యస్థానం వైపునడిపించారు.ఐదుసార్లు భూకక్ష్యకుదూరంగా నడిచినచంద్రయాన్-3 అనంతరం చంద్రకక్ష్యలో ప్రవేశించింది. అక్కడ చంద్రుడికి దగ్గరకావడానికి మరో ఐదుసార్లు శాస్త్రవేత్తలు ఈచంద్రయాన్-3ని దగ్గర దగ్గరగా వెళ్లేందుకు భూ కేంద్రాల నుంచి రైజింగ్ ఆపరేషన్లు చేపట్టారు. ఈ పదిసార్లు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చంద్ర యాన్-3ని తమ ఆధీనంలోనే ఉం చుకొని శాస్త్రవేత్తలు 3లక్షల84 వేల కిలోమీటర్ల దూరాన్ని నడిపించారు. అనంతరం చంద్రయాన్-3 ఉపగ్రహంలో ఉన్న ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విక్రమ్ ల్యాండర్ వేరుపడింది. శాస్త్రవేత్తలు ముందుగానే నిర్ధారించినట్లు ప్రొపల్షన్ మాడ్యూల్ చంద్రునికి చుట్టూ 100 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుంటే విడిపోయిన విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంవైపుక్రమేణా దూసుకెళ్లింది.ఈ పరిశోధన ఇలాజరుగుతుంటే,ఎప్పుడో నాలుగేళ్ల క్రితం మన శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-2 లోని ఆర్బిటర్ చంద్ర కక్ష్యలో తిరుగుతూ ఈ విక్రమ్ ల్యాండర్‌ను ఆహ్వానించింది. శాస్త్రవేత్తలు సైతం ఈ రెండింటినీ అనుసంధానం చేశారు.ఈ నెల 23న సాయంత్రం అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియలో విక్రమ్ ల్యాండర్ భారత శాస్త్రవేత్తల కలలను నిజం చేస్తూ వారి పనితీరుకు నిదర్శనంగా సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యింది. అంటే చంద్రుని దక్షిణ ధ్రువంపై ఎటువంటి ఒడిదుడుకులు లేని ప్రదేశాన్ని తనకు తానుగా ఎంచుకొని కుదుపులు లేకుండా మెల్లిగా తన వేగాన్నినియంత్రించుకుంటూ 6.04 గంటలకు దిగినట్లు సమాచారం భూకేంద్రాలకు అందింది. ఆ క్షణం భారతావని మురిసిపోయింది. ఇటీవల మన దేశానికి సంబంధించిన అత్యంత గుర్తుంచుకోదగిన క్షణాలు ఇవి. ఈ ప్రయోగాన్ని ఎక్కడో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి వీక్షించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ శాస్త్రవేత్తలకు అభినందనలు చెప్పడం కాకుండా మన భారతదేశం గర్వించదగిన రోజుగా ప్రకటించారు. భారత ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుంచి ప్లేక్లాస్ చదివే చిన్నారులు కూడా ఆ రోజు ఈ దృశ్యాలను ప్రసార మాధ్యమాలద్వారా వీక్షించారు.ఎంతోమంది మేధావులు, రాజ్యాంగ నిపుణులు, రాజకీయ ప్రముఖులు,సినీ సెలబ్రిటీలు, ప్రముఖ క్రీడాకారులు ఇలా అందరూ శాస్త్రవేత్తలకు జేజేలు పలికారు. ఈ క్షణాన గూగుల్‌లో ఈ దృశ్యాలను ఏకంగా 77 లక్షల మంది వీక్షించారంటే చంద్రయాన్-3పై ఆసక్తిఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా చంద్రయాన్-3 ప్రయోగంపై విస్తృత ప్రచారం కల్పిం చాయి. అగ్రరాజ్యాలు, పొరుగు దేశాలు అనే తేడాలేకుండా ఇస్రోను అభినందించాయి. నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తలు కూడా ఇకనుంచి ఇస్రోతో కలిసి అంతరిక్ష పరిశోధన చేసేందుకు కరచాలనం చేస్తున్నాయి. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ కాకముందు రష్యా కొంచెం దుందుడుకు ప్రదర్శించింది. మన చంద్రయాన్-3ని ప్రయోగించిన తర్వాత రష్యా వారు లూనా-25ను అదే దక్షిణ ధ్రువంపైకి ప్రయోగించాలని తలపోశారు. రష్యాస్పేస్ ఏజన్సీ రాస్ కాస్మోస్ రెండురోజుల ముందే చంద్రయాన్ కన్నా ముందు దక్షిణధ్రువంపై తమ లూనా-25ను దింపి ప్రపంచ రికార్డు తన్నుకుపోవాలని భావించారు. అయితే వారు అనుకున్న దానికన్నా ముందు ఆగస్టు19నే ఆ ఉపగ్రహం కాస్తావిఫలం చెందింది. ఇక బ్రిటన్ పత్రికలు కొన్నిచంద్రయాన్-3 ప్రయోగంపై గతంలో అక్కసు వెళ్లగక్కి ఉన్నాయి. ఇప్పుడు మన మీడియా కూడా వారికి ధీటైన సమాధానమిచ్చింది. పొరుగు దేశాలు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు మాత్రం చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించిన శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా పాకిస్థాన్ పత్రికలు కొన్ని పతాక శీర్షికల్లో చంద్రయాన్ గురించి వార్తలు రాశాయి. దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్న ఈ విజయం తర్వాత అక్కడ అభినందనల జల్లులుకురిశాయి. ప్రయోగం మరునాడు అక్కడి పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్తలను మోడీచదువుతున్నట్లు ఫొటోలతో కథనాలు వచ్చాయి. ఇక అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్, బ్రిటన్ దేశానికి చెందిన బీబీసీ లు చంద్రయాన్-3కి జయహో అన్నాయి. గూగుల్ ఈ విజయా న్ని ప్రత్యేకంగా గుర్తించింది. ఇన్ని అభినందనల తర్వాత సొంత ప్రదేశాలకు తరలి వస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలను అక్కడ పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా పూలజల్లులతో ఘనస్వాగతాలు పలుకుతున్నారు. ●

విశ్లేషణ

మధ్యప్రదేశ్

# ఎత్తులు..పైఎత్తులు

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలు సమీపిస్తున్న మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు చాలా ఆసక్తికరంగా మారుతున్నాయి. బిజెపికి కంచుకోటలా ఉన్న రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్ ఒకటి. అయితే కర్ణాటక రాజకీయాల ప్రభావం ఇక్కడ కూడా కనిపిస్తున్నదా? అనే సందేహం కలుగుతోంది. దాదాపు 18 సంవత్సరాలుగా ఇక్కడ అధికారంలో ఉన్న బిజెపి మరో మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి యధాశక్తి ప్రయత్నిస్తుండగా, కర్ణాటక తరహాలో రాష్ట్రాన్ని చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వానికి ప్రజలు మంచి మార్కులు వేస్తున్నారు గనుకనే ఆయన 16 సంవత్సరాలుగా సిఎం పదవిలో కొనసాగుతున్నారనీ, ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి పార్టీకి అధికారం అప్పగిస్తాయనీ బిజెపి విశ్వసిస్తుండగా, చౌహాన్ ప్రభుత్వం 225 కుంభకోణాలలో చిక్కుకొన్నదనీ, ఈసారి ఆ పార్టీని ఎవరూ గట్టెక్కించలేరనీ కాంగ్రెస్ భావిస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడైన కమల్‌నాథ్ కొద్ది రోజులుగా చౌహాన్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు ఇంటింటికి పంపిణీచేస్తూ ఇక చౌహాన్ పనిఅయిపోయినట్లేనని ప్రచారం చేస్తున్నారు.గతవారం బిజెపి 39 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసినప్పటి నుంచి కాంగ్రెస్ వ్యతిరేక పోరు కూడా మరింత అధికమైంది. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌పైనే దృష్టినంతా కేంద్రీకరించిన అమిత్‌షా ప్రతివారం రాష్ట్రానికివస్తూ బిజెపి ఇమేజ్‌ను పెంచడానికి ప్రయత్నిస్తున్నా, పార్టీలో మొదలైన'అసమ్మతి' చివరికి ఎటువంటి ఫలితాలనిస్తుందోనని పార్టీ కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్ 1956లో ప్రత్యేక రాష్ట్రంగాఏర్పడిన తర్వాత మధ్యలో ఓ అయిదారు సంవత్సరాలు మినహా 2003 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంది. కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటిగా అప్పట్లో మధ్యప్రదేశ్ పేరు తెచ్చుకొంది. ఆ తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చి 18 సంవత్సరాలుగా నిరాఘాటంగా అధికారం చెలాయిస్తోంది. చౌహాన్ నాయకత్వంలో మధ్యప్రదేశ్ చాలా అభివృద్ధి చెందిందనే పేరు కూడా వచ్చింది. అయితే రానురాను పార్టీలో అంతఃకలహాలు బాగా పెరిగిపోవడం ఇప్పుడు అందరిలో కలవరం పెంచుతోంది.రాష్ట్రంలో పేదరికం గత ఐదు సంవత్సరాలలో గణనీయంగా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నా, అవినీతి, బంధుప్రీతి బిజెపి నాయకులలో బాగా పెరిగిందని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. పదిరోజుల క్రితం అమిత్‌షా ఒకసారి వచ్చి తమ పార్టీ 18యేళ్ల పాలనకు సంబంధించిన 'ఒక రిపోర్ట్ కార్డు' కూడా విడుదల చేశారు.అయితే కార్డులో పేర్కొన్న విషయాలన్ని చాలా తప్పులనీ, బిజెపి ఎమ్మెల్యేలందరు అవినీతిలో ఆరితేరారనీ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తాజాగా విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో నేతల కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్ల పేర్లు నిండిపోయాయనీ, వారివల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం ఉండదనీ కాంగ్రెస్ పేర్కొంటోంది.



శివరాజ్‌సింగ్ చౌహాన్

ఈ ఆరోపణలకు చౌహాన్ నేరుగా సమాధానం చెప్పకుండా, తనదైన రీతిలో రాజకీయం కొనసాగిస్తున్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల ముందు జిల్లాల విభజనను ఆయన ప్రతిపాదించడం కూడా ఆ వ్యూహంలో భాగమే అనిచెప్పాలి. కాంగ్రెస్ బలంగా ఉన్న ఛింద్వారా, మరికొన్ని జిల్లాలను విభజించి, తద్వారా అక్కడకూడా బిజెపి బలం పెంచుకోవాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ బలంగా ఉన్న ఛింద్వారాను రెండు ముక్కలు చేస్తే కాంగ్రెస్‌ను బలహీనపరచవచ్చన్నది ఆ వ్యూహంలో భాగమే. రాష్ట్రంలోని పెద్ద జిల్లాలో ఒకటైన ఛింద్వారా నుంచి పంధుర్నా ప్రాంతాన్నివిడగొట్టి ప్రత్యేకజిల్లా చేస్తే అక్కడ తేలికగా పాగా వేయచ్చన్నది బిజెపి వ్యూహం. దానితోపాటు మరికొన్ని జిల్లాలను కూడా విభజించి కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.ఒక వర్గం ఓటర్లను ఆకర్షించడానికి 'హనుమాన్ లోక్ టెంపుల్' నిర్మాణం కూడా చేపట్టింది. ఈ నిర్మాణం వెనుక కూడా అవినీతి అధికంగా ఉన్నదనీ, సొంత పార్టీ ప్రయోజనం కోసం చౌహాన్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వృధా చేస్తున్నదనీ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇలా ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయం వేడెక్కుతుండగా,మంత్రివర్గ విస్తరణ జరుపుతామంటూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చేసిన మరో ప్రకటన కూడా విపక్షం దాడిని పెంచుతోంది. మూడు నెలల వ్యవధిలో ఎన్నికలు ఉండగా, ఇప్పుడు కేబినెట్ విస్తరణ దేనికని విపక్షం ప్రశ్నిస్తోంది. గత మంగళవారం (22, ఆగస్టు) చౌహాన్ గవర్నర్ మంగుభాయ్ సి పటేల్‌ను కలుసుకొని కేబినెట్ విస్తరణ ఆలోచన చెప్పగానే ఆయన అనుమతి ఇచ్చేయడం కూడా ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. ముగ్గురు మాజీ మంత్రులు రాజేంద్రశుక్లా, గౌరీశంకర్ బిసేన్, జలమ్‌సింగ్ పటేల్‌ను తిరిగి కేబినెట్‌లోకి తీసుకొంటానని చౌహాన్ ప్రకటించడం వెనుక పెద్ద వ్యూహమే కనిపిస్తోంది.రేవాజిల్లా నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శుక్లాకు ఒక వర్గం ప్రజలలో బాగా పట్టు ఉన్నందున ఆయనను తిరిగి కేబినెట్‌లోకి తీసుకొంటే ఓట్లు పెరుగుతాయని భావించడం వల్లనే చౌహాన్ ఈ ఆలోచన చేశారని పార్టీవర్గాలు అంటున్నాయి. రాష్ట్ర ఓటర్లలో దాదాపు 50శాతం ఉన్న ఓబిసి ఓటర్లను ఆకర్షించడం కోసం జలమ్‌సింగ్ పటేల్‌ను తీసుకోవాలనుకుంటున్నారనీ,ఏదిఏమైనా గెలుపేలక్ష్యంగా చౌహాన్ పాచికలు కదుపుతున్నారనీచెబుతున్నారు. అయితే చౌహాన్ వ్యూహాలను ఎదుర్కొనడానికికాంగ్రెస్ 225 ఆరోపణల చిట్టా బయటకు తీసింది. చౌహాన్, కమల్‌నాథ్‌లు ఇద్దరూ సమఉజ్జీలు కావడంతో ఈసారి ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారుతోంది. దేశంలో తిరిగిపెరుగుతున్న ఆదరణ తమకుఅనుకూల ఫలితాలిస్తుందని కాంగ్రెస్ భావిస్తుండగా,తమ18యేళ్ల సమర్థపాలన మరోఅవకాశం తప్పక ఇస్తుందని బిజెపి భావిస్తోంది.ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి. ●

విశ్లేషణ

రష్యా

# ప్రమాదమా...ప్రతీకారమా..?

గన్ని మోహన్

ఉక్రెయిన్‌పై సైనికచర్య కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ప్రయోగించిన ప్రైవేటు సైన్యం అధిపతి మరణం ఒక మిస్టరీగా మారుతోంది. వాగ్నర్ చీఫ్ మరణం ప్రమాదమా లేక ప్రతీకారమా అన్న అనుమానాలు పెరిగిపోతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఆంతరంగికుల్లో ఒకరుగా ఉన్న యెవ్‌గిని ప్రిగోజిన్ వాగ్నార్ అనే ప్రైవేటు సైన్యాన్ని స్థాపించాడు. అధ్యక్షుడు పుతి న్‌కుఅత్యంత అంతరంగికుల్లో ఒకడుగా మెలిగాడు. ఇపుడు ఉక్రెయిన్ యుద్ధంలో వాగ్నార్ ప్రైవేటు సైన్యమే ఆధిపత్యంతో పోరాడింది. అటువంటిది తమకు ఆయుధాలు లేవని,స్థావరాలకు ఆయుధ సామాగ్రి సరఫరా కొరతఉందని చెపుతూ ఏమనుకున్నాడో ఏమోకాని వాగ్నార్ అధిపతి ప్రిగోజిన్ ఏకంగా రష్యాపైనే తిరుగుబాటును ప్రకటించి క్రెమ్లిన్‌వైపు తన సేనలను నడిపించడంతో రష్యా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రష్యాలోని రక్షణరంగ స్థావరాలను స్వాధీనం చేసుకునే దిశగా వెళ్లిన వాగ్నార్‌చీఫ్‌పై దేశద్రోహం, రకరకాల చట్టాలను ప్రయోగిస్తామని బెదిరించినా ఎక్కడా వెరవని ప్రిగోజిన్ చివరకు బెలారస్ అధ్యక్షుడు లుకాషెంకో మధ్యవర్తిత్వంతో మెత్తబడిన అంశం కూడా తెలిసిందే. అలాంటి ప్రిగోజిన్ ఒక్కసారిగా విమానప్రమాదంలో చనిపోయినట్లు ధృవీకరించడం ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇపుడు ప్రిగోఝిన్‌తో పాటు వాగ్నార్ అదనపు దళపతి దిమిత్రి ఉత్కిన్ కూడా మృతిచెందాడు. ఎంబ్రాయిర్ జెట్ కేవలం 13 మందికి మాత్రమే ఆస్కారం ఉంది. వాగ్నార్ చీఫ్‌లు ఇద్దరితోపాటు పదిమంది ప్రయాణీకులు ఉన్నారు. మొత్తం క్రూ సిబ్బందితోసహా ఎవ్వరూ మిగలలేదు. మంటల్లో సజీవదహనం అయ్యారు. 30 సెకన్లముందు వరకూ కూడా విమానంలో ఎలాంటి సమస్య లేన్నట్లు సంకేతాలు కూడా వెలువడ్డాయి. అలాంటిది ఒక్కసారిగా పొగలు కక్కుతూ ఏడువేల అడుగుల ఎత్తునుంచి ఒక్కసారిగా కుప్పకూలడంలో ఏదైనా విద్రోహచర్య ఉందా. లేక పుతిన్ రహస్య ఆపరేషన్ ఏదైనా ఉందా అన్నది ఇపుడు అనుమానాలకు తావిస్తోంది. ప్రిగోజిన్ ప్రయాణించిన విమానం ఎగ్జిక్యూటివ్ జెట్.సాయంత్రం 6.11 గంటలసమయంలో ఎంబ్రాయిర్ లెగసీ 600నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్ మిటింగ్ పొజిషన్ డేటా నిలిచిపోయింది. జెట్‌నుంచి మరో తొమ్మిది నిమిషాలపాటు ఇతర సమాచారం బదలీఅయింది. 28వేల అడుగుల ఎత్తులో ఉన్నపుడు రాడార్‌కు సంకేతాలు వచ్చాయి. అక్కడినుంచి హఠాత్తుగా విమానం 28వేల అడుగుల ఎత్తులోనుంచి 8వేల అడుగుల ఎత్తుకు దిగివచ్చింది. ఆ తర్వాత కొద్దిసెకన్లకే కుప్పకూలి మంటల్లో దగ్ధం అయిపోయింది. ఈ విమానం మాస్కోనుంచిసెయింట్ పీటర్స్ బర్గ్ వెళుతున్నది. ప్రమాదం జరిగిన సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎక్కడ ఉన్నారనే అంశంపైనే ప్రపంచదేశాలు ఆరాతీస్తున్నాయి.బ్రిక్స్ సదస్సులోఆయన వర్చువల్‌గా ప్రసంగించాడు.



ప్రిగోజిన్

రెండో ప్రపంచ యుద్ధంలోని కుర్స్క్ పోరాటం 80వ వార్షికోత్సవంలో పాల్గొన్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటును ప్రకటించిన ప్రిగోజిన్ విమానప్రమాదంలో మరణించాడంటే అగ్రరాజ్యాలకు నమ్మశక్యంగా లేదు.సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మాట్లాడుతూ ఇదేమీ ఆశ్చర్యంకాదని పుతిన్‌హస్తం ఉందనేలా పరోక్ష వ్యాఖ్యలుచేసారు. గతంలో కూడా ప్రిగోజిన్ తాను తినేఆహారం కూడా పరీక్షించుకోవాల్సి ఉంటుందని,అతనికి ప్రాణహాని తప్పదని, పుతిన్ అంత తొందరగా శత్రువులను వదిలిపెట్టడని వ్యాఖ్యలుచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న సైనిక చర్యలో రష్యా రక్షణరంగ దళాలకంటే వాగ్నార్ సైన్యమే కీలకంగా పనిచేసింది. ఉక్రెయిన్‌కోసమే వాగ్నార్ మాజీ ఖైదీలు, రక్షణరంగంలో పనిచేసిన మాజీలు, సైన్యంలో పని చేసిన అనుభవం ఉన్న ఉద్దండులందరినీ ఏకబిగిన తనసేనలుగా చేర్చుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రలో కీలకంగా వ్యవహరించాడు.కేవలం తమను నిర్వీర్యం చేసేందుకే రష్యారక్షణమంత్రి సెర్గేయి షోయిగు,రష్యా సైనికచీఫ్‌లు కుట్రలు చేస్తున్నారని, అందువల్ల రక్షణ రంగ స్థావరాలు ముందు తాముస్వాధీనం చేసుకుంటామని మరీ ప్రకటించాడు. ఒక్కసారిగా పుతిన్‌కు మతిపోయినంతపని అయింది.అంతేకాకుండా అప్పటికప్పుడు ఆయన్ను భద్రతాధికారులు తమ వలయంనుంచి రక్షించుకుంటూ రహస్య స్థావరాలకు తరలించేసారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ప్రిగోజిన్ సర్దుకున్న సంగతి తెలిసిందే. రష్యా రక్షణరంగపరంగా మద్దతిచ్చే అన్నిదేశాలకు సైతం వాగ్నార్‌సైన్యం తన సేవలందించింది. అత్యంత కఠినమైన కార్యాచరణ అమలుచేయడంలో ప్రిగోజిన్ నేర్పరి. అందువల్లనే పుతిన్ అతడినే ఎక్కువ విశ్వసించేవాడు. కేసులన్నీ ఎత్తివేసి తదుపరి సైనిక కాంట్రాక్టులు కూడా ఇస్తామని చెప్పి తనవైపునకు తిప్పుకున్న వాగ్నార్‌చీఫ్ ఒక్కసారిగా ఎగ్జిక్యూటివ్‌జెట్ కుప్పకూలిన కారణంగా చనిపోయాడంటే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అమెరికా,బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి దేశాలు నమ్మడంలేదు. కచ్చితంగా అదృశ్య హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలు పెరిగిపోతున్నాయి.విద్రోహచర్యలా? పుతిన్‌పై తిరుగుబాటును ప్రకటించినందుకు ప్రిగోజిన్ చెల్లించిన మూల్యమా? అదే అయితే ప్రయాణీకులేం చేశారు? వారిని మట్టుబెట్టాల్సిన అవసరం ఎందుకుంటుంది? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ వాగ్నార్ దళపతితోపాటు రెండో కమాండ్ఇన్ చీఫ్‌గా వ్యవహరించిన దళపతి కూడా ఈ ప్రమాదంలో చనిపోవడం ఇపుడు పాశ్చాత్య దేశాల అనుమానాలను బలపరుస్తోంది. ఈప్రశ్నలన్నింటికీ రష్యా స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. విమానం కుప్పకూలడానికి తెరవెనుక అదృశ్య శక్తుల ప్రమేయం ఉందా అన్నదానిపైనే ఇపుడుపుతిన్, అటు రక్షణమంత్రి షోయిగు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో కచ్చితంగా ప్రతీకార చర్యల కిందకే వస్తుందనడంలో సందేహంలేదు. ●

# చట్టసభల్లో ప్రవేశానికి బిసిలు అర్హులు కారా?



డాక్టర్ నీలం సంపత్

ప్రజల చేత, ప్రజల కొరకు,ప్రజలే ఎన్నుకోవడం ద్వారా ఏర్పడే పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యం. కాగా సదరు ఎన్నికల ప్రక్రియలో రాజ్యాంగ నిబంధనలననుసరించి కులం,మతం, భాష, లింగ,ప్రాంత వివక్ష లేకుండా వయోజనులైన వ్యక్తులంతా చట్టసభలకు పోటీచేసే అభ్యర్థులుగా, ఓటర్లుగా పాలుపంచుకోవడానికి అర్హులే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 330,332 దేశంలోని ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు సామాజిక న్యాయాన్ని సమకూర్చడంలో భాగంగా పార్లమెంట్‌లో అసెంబ్లీల్లో రిజర్వేషన్లను ప్రతిపాదించింది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి 19 ఎస్సీ, 12ఎస్టీ రిజర్వుడు స్థానాలు కేటాయించబడడం గమనార్హం. సదరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు మాత్రమే పోటీ చేయడానికి అర్హులు. ఈ నేపథ్యంలో నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి విడుదల చేసిన 115 మంది అభ్యర్థులతో కూడిన తొలి అభ్యర్థుల జాబితాను నిశితంగా పరిశీలించినప్పుడు 119 శాసనసభ స్థానాల్లో ఎస్సీ 19, ఎస్టీ 12అనగా మొత్తం 31స్థానాలు రిజర్వుడు స్థానాలే అయినప్పుడు ఆ స్థానాలలో అనివార్యంగా ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులే పోటీపడతారు. ఇకపోతే మిగిలిన 88శాసనసభా నియోజకవర్గాల్లో 58 స్థానాలలో రాష్ట్ర జనాభాలో సింగిల్ డిజిట్‌కే పరిమితమై ఉన్న అగ్రవర్ణాల వారినే అభ్యర్థులుగా ప్రకటించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి 65 శాతం మంది అగ్రవర్ణాల వారిని పంపడమే బిఆర్‌ఎస్ తన అభీష్టంగా భావించిందనే సంకేతాన్నిచ్చిందని భావించకతప్పదు. ఇకపోతే జనాభాలో 52 శాతంగా ఉన్న బిసిలకు కేవలం 22శాసనసభ స్థానాలను కేటాయించడం ద్వారా వారి ప్రాతినిధ్యాన్ని 25 శాతానికే పరిమితం చేయడం, చట్టసభల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గించినట్లేననేది ఆ సామాజిక వర్గ నాయకుల అభిప్రాయం. అయితే ఈ వాస్తవాన్ని వక్రీకరించే విధంగా పత్రికలూ, ప్రసార సాధానాలు ఎస్సీ,ఎస్టీలు, బిసి సామాజికవర్గాలకు 119 అసెంబ్లీ స్థానాలలో 53స్థానాలను కేటాయించడం ద్వారా ఆ సామాజికవర్గాలకు బిఆర్‌ఎస్ పార్టీ పెద్దపీట వేసిందని రంగులద్దడం పట్ల బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలో ఎప్పుడెన్నికలు వచ్చినా,అన్ని రాజకీయ పార్టీలు వివిధ కులాలకు చెందిన ప్రజలతో భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనాలు, విందుభోజనాలతో వారిని ఆకట్టుకొని ఆడే రాజకీయ వైకుంఠపాళిలో సదరు కులాల ఓటర్లను నిచ్చెనలుగా మార్చుకొని రాజకీయ అధికారమనే అంతిమలక్ష్యాన్ని చేరుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రక్షణద్వారా రాజకీయ అధికారం అందుబాటులోకి వచ్చిన వైనం గమనార్హం.ఇక వేలాది వెనుకబడిన తరగతులకు చెందినప్రజలు జనాభాలో సగభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారి పట్ల అన్ని రాజకీయ పార్టీల వివక్ష ఫలితంగా వారు అధికారానికి చేరువలోకి రాలేకపోతున్నారు. ఇటీవలే తన స్వాతంత్ర్య అమృతోత్సవాలను జరుపుకున్న దేశంలో గత దశాబ్దకాలంలో స్వయంపాలనలో బానిస తెలంగాణ నుండి బంగారు తెలంగాణగా రూపాంతరం చెందుతుందని చెప్పబడుతున్న తెలంగాణ రాష్ట్రంలో కనీసం వారి సమగ్ర అభివృద్ధికోసం ఓ ప్రత్యేక మంత్రిత్వ శాఖ కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం. వారి అనైక్యతే వారిని అగ్రవర్ణాల పల్లకీని మోసే బోయిలుగా మారుస్తుందని చెప్పకతప్పదు.పార్లమెంట్‌తోసహా అన్ని రాష్ట్రాల చట్టసభల్లో 33 శాతం మహిళల ప్రాతినిధ్యం కోసం ఢిల్లీ వేదికగా పోరాటం చేసిన మహిళా నాయకురాలి పార్టీ రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల ద్వారా రాష్ట్ర శాసనసభకు 33శాతం మంది మహిళలను అనగా కనీసం 36 మంది మహిళలను ప్రతినిధులుగా పంపే అవకాశాన్ని తోసిరాజని కేవలం ఏడుగురు మహిళలను ఎంపిక చేసినా తమ పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నించకపోవడం చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నించేదిగా అభివర్ణించక తప్పదు. ఈ నేపథ్యంలో గెలుపు గుర్రాల పేరుతో




మిగతా రాజకీయ పార్టీలు ఈ సాంప్రదాయాన్నే కొనసాగిస్తాయా లేదా తమ పార్టీల తరపున 36 మంది మహిళల అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల పట్ల తమ నిబద్ధతను చాటుకుంటాయో వేచిచూడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో శాసనసభా స్థానాలను గెలుచుకోబోయే రాజకీయపార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే సత్యాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు శాసన సభ్యత్వానికి పోటీ చేయడానికి బి.సిల అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించనప్పుడు జనాభాలో సగభాగానికి మించి ఉన్నవారు పాలకులుగా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండరు. కేవలం ఓటర్లుగా మాత్రమే ఉపయోగపడతారని నిర్ధారించినట్లేననే సత్యం బిసి నాయకులకు ఎందుకు బోధపడడం లేదో అర్థంకావడం లేదు. జనాభాలో ఒకటి, రెండు శాతంగా ఉన్న వారే రాజకీయ పార్టీలను స్థాపించి నాయకులుగా చెలామణి అవుతూ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటూ తొంభై శాతానికిపైగా ఉన్న దళిత బహుజన వర్గాలను పరిపాలించే క్రమంలోవారి ప్రాతినిధ్యమే లేని చట్టసభల్లో వారి సంక్షేమం,అభివృద్ధి కేవలం గొర్రెలు,బర్రెలు, చేపల పెంపకంతోసహా వారి కులవృత్తికవసరమైన పనిముట్ల ను సమకూర్చడం ద్వారా మహా అయితే గుప్పెడు మందికి ఓ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడానికే పరిమితమవుతోంది. మెజార్టీ సాధనతోనే రాజ్యాధికారం సాధ్యపడుతుందనే ప్రజాస్వామ్య వ్యవస్థ మూలసూత్రాలననుసరించి జనాభాలో సగభాగానికి పైగా ఉన్న సామాజిక వర్గాలకు వంద శాతం రాజ్యాధికారాన్ని సొంతం చేసుకునే అవకాశాలున్నప్పుడు వారి మధ్య కులాల కుమ్ములాటలకు పోకుండా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలి.ఈ నేపథ్యంలో ఏపార్టీ తమ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించడానికి సిద్ధంగా లేనప్పుడు జనాభాలో సగభాగాన్ని మించి ఉన్న సదరు సామాజిక వర్గాలు తమ హక్కులను కాపాడుకోవడానికి తమ నాయకత్వంలో ఓ రాజకీయ పార్టీని తక్షణమే ఏర్పాటు చేసుకోవాలి. ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో ముందుకు సాగాలి. అలా చేయకుండా వేలసంఖ్యలో ఉన్న బిసి కులాలు తమ మధ్య ఆధిపత్యపోరుతో అగ్రవర్ణాలను అందల మెక్కిస్తున్న వైనం దురదృష్టకరమే. నిజానికి ఎన్నికల సమయంలో మాత్రమే తమ కులాల ఉనికిని బయటపెడుతూ వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారంలో ఉన్న అగ్రవర్ణాల ప్రభుత్వాలతో బేరమాడుతూ మళ్లీ వారిని అందలమెక్కించడానికి దోహదపడుతున్నారే తప్ప ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నం చేయడం లేదు. ఫలితంగా సదరు సామాజిక వర్గాలు శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరమవుతున్నాయి. మరోవైపు ఎన్నికలు ఫక్తు వ్యాపారంగా మారి కోట్ల రూపాయలున్న ధనవంతులే ఎన్నికల మార్కెట్లో వేల రూపాయలకో ఓటు చొప్పున ఓటర్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ వారి దగ్గర డబ్బులు తీసుకుని మాకు ఓట్లు వేయండని అధికార, విపక్ష పార్టీలు బాహాటంగా ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్న వేళ అలాంటి ఎన్నికల అవినీతికి, ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా సమర్థులైన వ్యక్తులనే తమ ప్రతినిధులుగా చట్టసభలకు పంపడానికి కంకణం కట్టుకోవాలి. ఓటర్ తన చైతన్యంతో రాజకీయాన్ని వ్యాపారంగా కాకుండా సేవగా మార్చాలి. అందుకోసం రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తూ తన బాధ్యతలను త్రికరణశుద్ధిగా నిర్వర్తించాలి. అది జరగాలంటే ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల కమిషనర్ నియామకం జరగాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణజరగాలి. జనాభా నిష్పత్తి ప్రకారం వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు చట్టసభలలో ప్రతినిధులుగా ప్రవేశించే అవకాశాలను కల్పించినప్పుడే చట్టసభల నిర్మాణంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. అప్పుడే సామాన్యులకు సైతం ఎన్నికల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్రజలకు సేవ చేసే వీలు కలుగుతోంది. ఇవన్నీ జరిగినప్పుడే సిసలైన ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుతాయి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఆచరణలో ప్రజాస్వామ్యం పిడికెడు మంది ధనవంతులు, నేరస్తుల చేతుల్లో బందీగా మారి ఓ నియంతృత్వ పాలనా విధానంగా రూపాంతరం చెందే ప్రమాదముందని పాలనా రంగనిపుణులు అనుకుంటున్నారు. ●



శనివారం బెంగళూరులోని ఇస్రో కార్యాలయంలో సైంటిస్టులతో ప్రధాని మోడీ మాటామంతీ..



శనివారం భోపాల్‌లో ప్రధాని మోడీ ప్రసంగాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్, మధ్యప్రదేశ్ సీఎం చౌహాన్ తదితరులు

# జయహో ఇస్రో తుజే సలామ్ పాటకు పెరిగిన క్రేజ్

**హైదరాబాద్,ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రకృతిని సమకాలిన సమాజం తీరు తెన్నులు నిశితంగా పరిశీలించి స్పందిస్తేనే ఏ కవి అయినా,రచయితైనా తన కలంపదును పెరిగి ముందుకు సాగుతుంది.ఖాధర్ అనే అధ్యాపకుడు అంతరిక్షం పరిశోధ సంస్థను ఇతివృత్తంగా గతఐదేళ్ళుగా సాహిత్య సేవచేస్తూ వున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌ఏ ఖాదర్ ఇస్రో చేపడుతున్న పరిశోధనలు రాకెట్ ప్రయోగాలను స్పృశిస్తూ వైజ్ఞానిక దేశభక్తి గేయం రచించారు. ఇస్రో అధికారిక వెబ్‌సైట్‌లో లోడ్ చేయడంతో వైజ్ఞానిక దేశభక్తి గేయాన్ని ఇస్రో కూడా ఉపయోగిస్తున్నది. 2017 అక్టోబర్ దీపావళినాడు విడుదల చేసిన ఈ పాట అనేక మంది మన్నలు పొందింది. జయహో ఇస్రో సలామ్ తుజే ఇస్రో అంటూ సాగపోయే ఇస్రో చరిత్రాత్మక ప్రగతిని ఆవిష్కరిస్తు ఉంటుంది. నల్లగొండ జిల్లా సూర్యపేటలో పుట్టిన ఖాదర్ ఆంగ్లభాష బోధిస్తారు.

# సిఎంని రావొద్దని నేనే చెప్పా: మోడీ



**బెంగళూరు, ఆగస్టు 26:** శనివారం ఉదయం బెంగళూరుకు వచ్చిన ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు కర్ణాటక సిఎం, డిప్యూటీ సిఎం ఇద్దరిలో ఎవరూ హాజరుకాలేదు. మోడీ ఉద్దేశపూర్వకంగానే వారిని ఎయిర్‌పోర్టుకు రావొద్దన్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అందుకు ప్రధాని నరేంద్ర మోడీనే స్వయంగా స్పష్టత ఇచ్చారు. తనకంటే ముందు కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడంపై మోడీ చాలా చికాకుగా ఉన్నారు. అందుకే ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వారిద్దరిని ఉద్దేశపూర్వకంగా ఎయిర్ పోర్టుకు రాకుండా ఆపేశారు. ఇలాంటి రాజకీయాలు హాస్యాస్పదం. చంద్ర యాన్-1 విజయం వేళ, 2008లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కంటే ముందు సిఎంగా ఉన్న మోడీ అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్‌కు వెళ్లారు. ఆ విషయాన్ని మోడీ మర్చిపోయారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. దీనిపై మోడీ నుంచి స్పష్టత వచ్చింది. బెంగళూరులోని హాల్ ఎయిర్‌పోర్టు వెలుపల ప్రధాని మాట్లాడుతూ, వారిని రావొద్దనడానికి కారణం చెప్పారు.'బెంగళూరుకు నేను ఏ సమయంలో చేరుకుంటానో కచ్చితంగా తేలీదు. అందుకే ప్రొటోకాల్ విషయంలో గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని ఇబ్బంది పెట్టదల్చుకోలేదు. అందుకే వారిని రావొద్దని చెప్పాను' అని మోడీ వెల్లడించారు. శుక్రవారం గ్రీస్ దేశంలో పర్యటించిన ప్రధాని మోడీ, శనివారం ఉదయం నేరుగా బెంగళూరు వచ్చి, శాస్త్రవేత్తలతో మాట్లాడారు. వారి కృషికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రయోగం తీరును ప్రధానికి ఇస్రో చైర్మన్ సోమనాథ్ వివరించారు.

# టూరిస్ట్ రైలులో అగ్ని ప్రమాదం 10 మంది మృతి, 20మందికి పైగా గాయాలు



**చెన్నై, ఆగస్టు 26:** తమిళనాడు రాష్ట్రంలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై సమీపంలో మధురై రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న టూరిస్ట్ రైలులో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. దాదాపు 20 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. పునలూర్-మధురై ఎక్స్‌ప్రెస్‌లో శనివారం ఉదయం 5:15 గంటలకు మధురై యార్డ్‌లో మంటలు చెలరేగాయని దక్షిణ రైల్వే అధికారి తెలిపారు. ఇతర కోచ్‌లకు ఎలాంటి నష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గత కారణాన్ని వివరిస్తూ, ప్రయాణికులు గ్యాస్ సిలిండర్‌ను అక్రమంగా తరలించారని, ఇది మంటలకు దారితీసిందని రైల్వే అధికారి తెలిపారు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నుంచి రామేశ్వరానికి ఆధ్యాత్మిక యాత్ర కోసం వచ్చిన టూరిస్ట్ రైలు చెన్నై సమీపంలోని మధురై రైల్వే స్టేషన్‌లో ఆగింది. ఈ క్రమంలో ఈ ప్రైవేట్ పార్టీ కోచ్‌లోని ప్రయాణికులు అక్రమంగా తరలిస్తున్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటలు చెలరేగాయని దక్షిణ రైల్వే తెలిపింది. ఆ మంటలు వెంటనే రైలులోని రెండు కోచ్‌లకు వ్యాపించాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న రైల్వే, అగ్నిమాపక, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. పర్యాటకులను రక్షించేందుకు, మంటలను అదుపులోకి తీసుకురావడానికి ముమ్మరంగా ప్రయత్నించాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మధురై కలెక్టర్ సంగీత ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదులకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన ఎన్ఐఎ కోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ సహా దేశంలోని పలు ప్రాంతాలలో పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఇస్లామిక్ స్టేట్స్(ఐసిస్) ఉగ్రవాదులకు ఢిల్లీ ఎన్ఐఎ కోర్టు శనివారం నాడు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ బాసిత్, అబ్దుల్ ఖాదీర్‌లు 2017లో ఏడాది వ్యవధిలో ఐసిఎస్‌లో చేరారు. మొదట బాసిత్ చేరగా ఆతరువాత ఇతని ప్రేరణతో ఖాదీర్ చేరాడు. వాస్తవానికి బాసిత్ తన ప్రసంగాల ద్వారా చాలా మం ది యువతను ఐసిస్ వైపు మళ్లించాడు. అయితే ఖాదీర్ బాసిత్‌కు అనుచరుడుగా మారాడు. కాగా బాసిత్ గల్ఫ్ దేశాలకు పారిపోయి అబూదబిలో స్థిరపడి అక్కడి నుంచి భారత్‌లో పేలుళ్లకు కుట్రలు పన్నాడు. ఇందుకు ఖాదీర్ సహకరించాడు.కాగా వీరిని 2018లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసి అబూదబి మాడ్యూల్ కుట్రను చేధించింది. అనంతరం వీరిని తీహార్ జైలుకు తరలించారు. వీరు ప్రస్తుతం అక్కడే వున్నారు. వీరిపై 2019లో ఛార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసుపై ఇంత కాలం విచారణసాగింది. చివరగా శనివారం దీనిపై ఎన్ఐఎ కోర్టు తీర్పును వెలువరిస్తూ బాసిత్, ఖాదీర్ లకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది.

# 'రెడ్‌డైరీ' వ్యవహారంలో రాజస్థాన్ సిఎం గెహ్లాట్ రాజీనామా చేయాల్సిందే: అమిత్‌షా

**జైపూర్, ఆగస్టు 26:** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అక్రమాలు, బ్లాక్ దందాల వివరాలు ఉన్న రెడ్ డైరీ వ్యవహారంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా శనివారం డిమాండ్ చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లోని గంగాపూర్ నగరంలో నిర్వహించిన సహకార్ కిసాన్ సమ్మేళన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా మాట్లాడారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కారు వ్యవసాయ బడ్జెట్‌ను ఆరింతలు పెంచిందన్నారు. అంతేకాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతులకు, వ్యవసాయ రంగానికి చేసిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. తన సభా కార్యక్రమంలో గలాభా సృష్టించడానికి కొంతమందిని పంపి నినాదాలు చేయించడం ద్వారా మీకు ఒరిగేదేమి ఉండదని తాను ముఖ్యమంత్రి గెహ్లోట్‌కు చెప్పదలుచుకున్నానని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. ఆయన సభలో ప్రసంగిస్తుండగా కొంతమంది నినాదాలు చేస్తుండడంతో వారిని చూపిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. నిజంగా సిఎంకు ఏమా త్రం సిగ్గున్నా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను బయటపెట్టి కలకలం రేపిన రెడ్ డైరీ అంశంపై తక్షణమే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన సవాల్ చేశారు. ఎరుపు రంగు ఎక్కడ కనబడినా ప్రస్తుతం గెహ్లోట్‌సాబ్ గజగజా వణికిపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ఎరుపు రంగులో ఉన్న సదరు డైరీలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు, నల్ల వ్యాపారాల లొసగులన్నీ అందులో నిక్షిప్తమై ఉన్నాయని కేంద్రమంత్రి అమిత్‌షా



అన్నారు. 2020 జులైలో ఆదాయపు పన్ను అధికారులు కాంగ్రెస్‌నేత ధర్మేంద్ర రాథోడ్ నివాసంలో దాడులు నిర్వహించినపుడు ఆ ఇంట్లో దాచి పెట్టి రెడ్ డైరీ బయటపడిందని మంత్రివర్గం నుంచి తప్పించిన రాజేంద్ర గుడా పేర్కొన్నారు. ఆ డైరీలోనే ముఖ్యమంత్రి గెహ్లోట్ అక్రమ ఆర్థిక వ్యవ హారాలన్నీ నిక్షిప్తమై ఉన్నాయని మాజీ మంత్రి రాజేంద్ర గుడా పేర్కొన్న సం గతి విదితమే. ఈ యేడాది చివరలో రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. కిసాన్ సమ్మే ళన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో ప్రయో జనాలు చేకూర్చిందని, అలాగే వారి కోసం వివిధ పథకాలు కూడా ప్రారంభించిందన్నారు. ఇకపోతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసా యానికి బడ్జెట్ రూ. 22,000 కోట్లు కేటాయించగా, నరేంద్రమోడీ ప్రభుత్వం దాన్ని తొమ్మిదేళ్ల కాలంలో ఆరింతలుగా అంటే రూ. 1,25,000 కోట్లకు పెంచిందని ఆయన అన్నారు. అంతేకాకుండా చాలాకాలంగా పెం డింగ్‌లో ఉన్న రైతులు డిమాండ్‌లను నెరవేర్చిందని, అందులో భాగంగానే రైతులు మేలు చేకూరేలా సహకార సొసైటీలకు ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి అమిత్‌షా గుర్తుచేశారు.

# 11 యేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తి అండమాన్‌లో అరెస్టు

**పోర్ట్‌బ్లెయిర్, ఆగస్టు 26:** భార్య హత్యకేసులో 11 ఏళ్లుగా తప్పించుకున్న ఓ వ్యక్తి ఎట్టకేలకు అండమాన్ నికోబార్‌లోని ఓ మారుమూల దీవిలో చిక్కాడు. పోలీసుల వివరాల ప్రకారం ఎపి సెల్వన్ (54) అనే వ్యక్తి తన భార్యతో కలిసి హర్యానాలోని అంబాలాలో నివసించేవాడు. 2007లో ఆమె అనుమానాస్పదస్థితిలో మృతదేహమైతేలారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు సెల్వన్‌ను అరెస్టు చేశారు. అయితే అతడిపై సాక్షాలు లేకపోవడంతో బెయిల్‌పై విడుదలయ్యాడు. అనంతరం కేసు దర్యాప్తు క్రమంలో ఆమె హత్యలో సెల్వన్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఏమేరకు సేకరించిన సాక్ష్యాలను అంబాలా కోర్టు ముందు ఉంచడంతో అతడిని మరోసారి అరెస్టు చేయాలంటూ 2012లో కోర్టు వారెంట్ జారీ చేసింది. అప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఇటీవల అండమాన్ నికోబార్ దీవుల్లోని క్యాంప్‌బెల్ బేలో అతడి ఆచూకీ లభ్యమైంది. దేశ దక్షిణ చివరి ప్రాంతంగా గుర్తింపు ఉన్న ఇందిరా పాయింట్ ఇక్కడే ఉంటుంది. ఈ క్రమంలోనే క్యాంప్‌బెల్ బేకు చేరుకున్న హర్యానా పోలీసు బృందం స్థానిక పోలీసులు సమన్వయంతో అతడిని అరెస్టు చేసింది. అండమాన్ నికోబార్ డిజిపి ఈ విషయాన్ని వెల్లడించారు.



ప్రస్తుతానికి అతడిని పోర్ట్‌బ్లెయిర్‌లోని జైల్లో ఉంచారు. ఆదివారం ఢిల్లీకీ, అటునుంచి హర్యానాకు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. భారత ప్రధాన భూభాగానికి చెందిన పోలీసులు అండమాన్‌లోని ఒక మారుమూల ప్రాంతంలో నిందితుడిని అరెస్టు చేయడం బహుశా ఇదే మొదటిసారని ఓ వార్తా సంస్థ తెలిపింది.

# ఎక్కాలు నేర్చుకోలేదని బాలుడిని గంటపాటు కొట్టించిన టీచర్

**లక్నో, ఆగస్టు 26:** ఓ బాలుడిని తరగతిలోని తోటి విద్యార్థులతో కొట్టించారో ఉపాధ్యాయురాలు. ఎక్కాలు నేర్చుకోలేదని ఆ శిక్ష విధించారు. ఆ విద్యార్థిని శిక్షించిన వీడియో వైరల్ కావడంతో ఆ టీచర్‌పై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన రాజకీయంగాను దుమారం రేపింది. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోన్న దృశ్యాల ప్రకారం ఒకటో తరగతి చదువుతోన్న బాలుడు చెప్పిన హోం వర్క్ చేయలేదని టీచర్ తోటి విద్యార్థులతో కొట్టించారు. మధ్యలో సెలవు వచ్చినా ఎక్కాటు నేర్చుకుని రాలేదని కోపగించుకుంటూ అతడిని గట్టిగా కొట్టాలని ఇతర విద్యార్థులకు చెప్పారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడారు. మా అబ్బాయికి ఏడు సంవత్సరాలు. మా కుమారుడిని టీచర్ పదేపదే కొట్టించారు. ఏదో పనిమీద పాఠశాలకు వచ్చిన మా బంధువు ఆ వీడియో తీశాడు. నా కుమారుడిని గంటపైగా వేధించారు అని వెల్లడించారు. ఈ వీడియో వైరల్



కావడంతో రాజకీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనిపై పోలీసులు స్పందిస్తూ ఈ ఘటనపై ప్రిన్సి పల్‌తో మాట్లాడామని, ఆ టీచర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఆ టీచర్ మీడియాతో మాట్లాడుతూ చదువు విషయంలో పిల్లాడితో కఠినంగా ఉండమని అతడి తల్లిదండ్రులే ఒత్తిడి చేసేవారు. నేను దివ్యాంగురాలిని కావడంతో ఇతర విద్యార్థులకు చెప్పి దెబ్బలు వేయించాను. ఆ చిన్నారి బంధువు తీసిన వీడియోను వక్రీకరించారు అని తన చర్యను సమర్థిం చుకున్నారు. ఇదిఅ ఉంటే ఆ విద్యార్థి తల్లిదండ్రులు మొదట కేసు పెట్టడానికి నిరాకరించారని, కానీ ఈ రోజు ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అరవింద్ బంగారీ వెల్లడించారు. ఆ పిల్లాడి గుర్తింపు వెల్లడయ్యేలా ఉన్న ఆ వీడియోను షేర్ చేయొద్దంటూ జాతీయ బాలల హక్కుల పరరక్షణ కమిషన్ ప్రజల్ని కోరింది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు


**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా ప్రయాణికుల సౌకర్యార్థం సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 24 వరకు పొడిగించగా, ప్రతి సోమవారం సాయినగర్ షిర్డి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 25 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేటకు బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాక్సువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు, ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాక్సువల్‌కు బయల్దేరే నెంబర్ 07007 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి శుక్రవారం రాక్సువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07008 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జూపూర్‌కు బయల్దేరే నెంబర్ 07115 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి ఆదివారం జైపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07116 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళవారం బికనీర్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07054 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు-60 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** భారత్ లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,919కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,488మంది కోలుకోగా 1503 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,578కి చేరగా, 80,21,857 మంది వరకు కోలుకున్నారు.1,48,557మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,193కి చేరింది. అందులో 68,34,244మంది కోలుకున్నారు. 71,948 మంది మరణించారు.

# నైజీన్ సరస్సులో సోనియా గాంధీ ప్రయాణం

**సిమ్లా, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ తాజాగా శ్రీనగర్‌లోని నైజీన్ సరస్సులో బోటు షికారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే ఇది కేవలం కుటుంబ పర్యటన మాత్రమేనని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కూడా ప్రస్తుతం శ్రీనగర్‌లోనే



ఉన్నారు. ఇటీవల లద్దాఖ్‌లో పర్య టించిన ఆయన కార్గిల్‌లో బహిరంగ ర్యాలీని పూర్తి చేసుకుని శ్రీనగర్‌కు చేరుకున్నారు. మరోవైపు ఆయన సోదరి ప్రియాంకగాంధీ, తన భర్త రాబర్ట్ వాద్రాతో కలిసి శ్రీనగర్‌కు చేరుకోనున్నారు. వీరంతా రెండు రోజుల పాటు శ్రీనగర్‌లో గడిపి అక్కడి నుంచి గుల్మార్గ్‌కు వెళతారు. గత కొన్నేళ్లుగా శ్రీనగర్‌లోని రైన్‌వారి ప్రాంతంలోని ఓ హోటల్‌లో రెండు రాత్రులు నిద్ర చేయడం ఈ కుటుంబానికి సెంటిమెంట్‌గా వస్తోంది. అయితే ఈ సారి రాహుల్ గాంధీ నైజీన్‌సరస్సులోని బోటు హౌస్‌లో ఉంటారని సమాచారం. మిగతా కుటుంబ సభ్యులు మాత్రం వారిసెంటిమెంట్ మేరకు పాత హోటల్ లోనే బస చేయనున్నారు.



# ట్రంప్ మగ్‌షాట్ ఫోటో.. అందంగా ఉన్నారంటూ బైడెన్ సెటైర్

**వాషింగ్టన్,ఆగస్టు 26:** అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకొన్న తొలి మాజీ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. దీంతో అధ్యక్షుడు జో బైడెన్ ట్రంప్ మగ్‌షాట్ ఫోటోపై సెటైర్ వేశారు. తాహోలోని వ్యాయామ క్లాస్ నుంచి బయటకు వచ్చే సమయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ట్రంప్ నిజంగా అందమైన, అద్భుతమైన వ్యక్తి' అని బైడెన్ సెటైర్ వేశారు.అయితే ట్రంప్ జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైల్లో ఉన్న సమయంలో బైడెన్ నిధుల సేకరణకు సంబంధించి ఇ-మెయిల్స్‌ను తన మద్దతుదారులకు పంపించారు. మనం ప్రచారాన్ని మొదలుపెట్టేందుకు ఇంత కంటే మంచిరోజు ఇంకోటిలేదు అంటూ బైడెన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 2020అధ్యక్ష ఎన్నికలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రంప్ జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయిన విషయం విదితమే. పోలీసు రికార్డుల కోసం ఆయన ఫోటో (మగ్‌షాట్) తీశారు. దీంతో మగ్‌షాట్ తీయించుకున్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అరెస్టు అయిన 20 నిమిషాల అనంతరం 2లక్షల డాలర్ల పూచికత్తుపై ఆయన విడుదలయ్యారు.



# మడగాస్కర్ స్టేడియంలో తొక్కిసలాట.. 13 మంది మృతి, 107 మందికి గాయాలు

**అంటానానారివో, ఆగస్టు 26:** మడగాస్కర్ రాజధాని అంటనానారివోలోని స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 13 మంది మరణించగా, 107 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఏడుగురు పిల్లలు కూడా ఉన్నారని రెడ్‌క్రాస్ తెలిపింది. రెడ్‌క్రాస్ తెలిపిన వివరాల ప్రకారం, ఇండియన్ ఓషన్ ఐలాండ్ గేమ్స్ ప్రారంభోత్సవం సందర్భంగా కనీసం 50వేల మంది బారే స్టేడియానికి తరలిరాగా ఎంట్రన్స్ వద్దే ఈ తొక్కిసలాట జరిగింది. ఒకేసారి జనం ఎంట్రన్స్ వద్దకు దూసుకురావడం వల్లనే ఈ తొక్కిసలాట జరిగిందని రెడ్‌క్రాస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.ఆ సమయంలో ప్రారంభోత్సవాలకు హాజరై అక్కడే ఉన్న మడగాస్కర్ అధ్యక్షుడు ఆండ్రీ రజోఎలినా అక్కడే మౌనం పాటించాలని కోరారు. సంఘటన తర్వాత స్టేటియంలో ఎక్కవ చూసినా జనం తన వారి కోసం తమ వస్తువుల కోసం వెతుకులాడుతున్న దృశ్యాలే దర్శనమిచ్చాయి. ఈ దారుణానికి కారణంగా ఏమిటన్నది ఇంకా తెలియరాలేదు. కానీ మృతుల సంఖ్యమరింత పెరిగే అవకాశముందని రెడ్‌క్రాస్ తెలిపింది. 40 యేళ్లుగా జరుగుతున్న ఈ ఇండియన్ ఓషన్ ఐలాండ్ గేమ్స్ ప్రతి నాలుగేళ్లకు హిందూ మహాసముద్రం పరిసర ద్వీపాల్లో ఒక్కోసారి ఒక్కో ద్వీపంలో నిర్వహిస్తూ ఉన్నారు. గతపర్యాయం ఈ గేమ్స్ మారిషస్‌లో జరగ్గా ఈసారి వీటిని మడగాస్కర్‌లో నిర్వహించ తలపెట్టారు నిర్వాహకులు. మడగాస్కర్ స్టేడియానికి విషాదాలు కొత్తేమీ కాదు. 2019లో ఇదే స్టేడియంలో జాతీయ సెలవు రోజున ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. ఆ రోజు జరిగిన తొక్కిసలాటలో 16 మంది మృతి చెందారు. అందులో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. అంతకుముందు 2016లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జరిగిన బాండు దాడిలో ముగ్గురు చనిపోయారు.



# చంద్రయాన్-3 విజయాన్ని ప్రశంసించిన పాక్

**ఇస్లామాబాద్, ఆగస్టు 26:** చంద్రయాన్-3తో భారత్ సాధించిన విజయంపై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇస్రో సాధించిన ఘనతను పలు దేశాలు కొనియాడగా, దాయాది పాకిస్థాన్ కూడా అభినందించింది. ఇప్పటికే పాక్ మాజీ మంత్రి పవాద్ ఛౌదరీ చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌పై ప్రశంసలు కురిపించిన విష యం విదితమే. తాజాగా పాక్ విదేశీ వ్యవహారాల కార్యాలయ అధికారి ముంతాజ్ జహ్రా బలోచ్ చంద్రయాన్-3 చారిత్రక విజయంపై స్పందించారు.'భారత్ సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందింది. ఇది గొప్ప విజయం. ఈ విజయానికి ఇస్రో శాస్త్రవేత్తలు అర్హులు. వారికి అభినందనలు' అని కొనియా డారు. అనంతరం ముంతాజ్ జహ్రా మీడియాతో మాట్లాడుతూ, 'బ్రిక్స్ కూటమిలో చేరేందుకు పాకిస్థాన్ అధికారికంగా ఎలాంటి అభ్యర్థన చేయలేదు. బ్రిక్స్‌లో జరిగిన తాజా పరిస్థితులను పాక్ పరిశీలిస్తోంది. దీనిలో భాగస్వామ్యం గురించి భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటాం. బ్రిక్స్ విస్తరణలో పలు దేశాలను ఆహ్వానించడం మేం అంగీకరిస్తున్నాం. భాగస్వామ్య దేశాల పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడాన్ని స్వాగతిస్తాం. గతంలో కూడా చాలా సార్లు మా మద్దతు తెలిపాం' అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఐదు దేశాల కూటమిగా ఉన్న 'బ్రిక్స్' మరింత విస్తరించనుంది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, అర్జెంటీనా, యుఎఇ, సౌదీ అరేబియాలు ఈ కూటమిలో శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస ప్రకటించారు. భారత ప్రధాని మోడీతో పాటు ఇతర సభ్యదేశాధినేతల సమక్షంలో సిరిల్ ఈ ప్రకటన చేశారు. వచ్చే జనవరి 1 నుంచి ఆ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం 'బ్రిక్స్'లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా ఉన్న విషయం విదితమే.

# సున్నిత సమాచారం చేరవేత.. పాకిస్థాన్ గూఢచారి అరెస్టు!

**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తోన్న ఓ వ్యక్తిని పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి బెంగాల్‌లోని హావ్‌డాలో నివాసం ఉంటున్నాడు. అతడిని పాకిస్థాన్ గూఢచారిగా అనుమానిస్తోన్న పోలీసులు పక్కా సమాచారంతో అతడి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే దేశ భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాల్లో అతడి ప్రత్యక్ష పాత్ర ఉన్నట్లు గుర్తించామని ఓ పోలీసు అధికారి తెలిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 'ఫోటోలు, విడియోలు, చాట్‌ల రూపంలో అతడి ఫోన్‌లో సున్నిత సమాచారం లభ్యమైంది. వీటిని అతడు పాకిస్థాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలకు పంపినట్లు తెలుస్తోంది' అని అధికారి తెలిపారు. కోల్‌కతాలోని కొరి యర్ సర్వీస్‌లో పనిచేస్తున్న నిందితుడు గతంలో ఢిల్లీలో ఉన్నాడని వెల్లడిం చారు.



# సినీహీరో అల్లు అర్జున్‌కు సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేశీయ చలన చిత్రాలకు ప్రతీయేటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే జాతీయ అవార్డుల్లో భాగంగా ఇటీవల ప్రకటించిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో.. తెలుగు చలన చిత్రాలకు పలు విభాగాల్లో జాతీయ అవార్డుల దక్కడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. విలక్షణమైన రీతిలో తన అత్యుత్తమ నటన ద్వారా ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు దక్కించుకున్న ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభినందించారు. 69 ఏండ్ల కాలంలో మొదటిసారి తెలుగు హీరోకి ఉత్తమ నటుడిగా అవార్డు దక్కడం గొప్ప విషయమన్నారు. కథానాయకుడిగా,పలు సినిమాల్లో వైవిధ్యభరితమైన పాత్రల ద్వారా తెలుగు సహా జాతీయ అంతర్జాతీయ ప్రేక్షకులను అలరించిన అల్లు అర్జున్,తన నటనా ప్రతిభతో మొట్టమొదటి జాతీయ అవార్డు పొందిన తొలి తెలుగు చలన చిత్ర నటుడు కావడం, తెలుగు చలన చిత్ర రంగానికి గర్వకారణమన్నారు. నాటి తర గొప్పనటుడు అల్లు రామలింగయ్య వారసుడిగా,విలక్షణ నటులైన చిరంజీవి వంటి వారి స్ఫూర్తితో నేటితరం నటుడిగా స్వశక్తితో ఎదిగిన అల్లు అర్జున్ కృషి గొప్పదని సిఎం అన్నారు. అదే సందర్భంలో తన సృజనాత్మక రచనతో సినీ పాటల సాహిత్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు ఉత్తమ సినీ సాహిత్యానికి గాను జాతీయ అవార్డు దక్కడం పట్ల సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ చంద్రబోస్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉత్తమ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్,ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ కాళభైరవ,ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ పురుషోత్తమాచార్యులుతో పాటు ఆయా విభాగాల్లో జాతీయ అవార్డులు పొందిన పలు సినిమాలకు చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు,సాంకేతిక సిబ్బందికి సిఎం కెసిఆర్ అభినందనలు తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగం నేడు హైదరాబాద్ కేంద్రంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుతుండటం గొప్ప విషయమని సిఎం అన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షాదరణ పొందుతూ ఫిల్మ్ ప్రొడక్షన్‌లో తెలుగు సినిమా దేశానికి ఆదర్శంగా నిలవడం మనందరికీ గర్వకారణమని సిఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో హైదరాబాద్ కేంద్రంగా తెలుగు సినిమా భారతీయ సినిమాతో పోటీ పడుతుండటం పట్ల సిఎం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర రంగాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి కొనసాగిస్తూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. విభిన్న సంస్కృతుల మేళవింపుతో భవిష్యత్తులో తెలుగు సినిమా విశ్వవ్యాప్తంగా మరింతగా విస్తరించాలని సిఎం అకాక్షించారు.

## ఒయు మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.నవనీతరావు కన్నుమూత



మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.నవనీతరావు (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో సుదీర్ఘంగా వైస్ చాన్సలర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన ప్రొ. టి.నవనీత రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఖ్యాతిని పతాక స్థాయికి చేర్చిన ఆయన శనివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మృతి చెందారు. ప్రొపెసర్ నవనీత రావు 1985 నుంచి 91వ సంవత్సరం వరకు ఓ.యూ వైస్ చాన్సలర్‌గా పనిచేశారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న ఓ.యూ ఉప కులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణతో పాటు అధ్యాపకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రొ.నవనిత రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఓ.యూ ఖ్యాతిని పతాక స్థాయికి నవనీతరావు చేర్చారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొ.నవనీతరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఓ.యూకు ప్రొ.నవనీత రావు అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని 1988, ఆ తరవాత విద్యా సంవత్సరాన్ని కాపాడారని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన వీసీగా, రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించి మంచి పేరుతెచ్చుకున్నారని పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో మల్లికార్జునఖర్గేకు ఘనస్వాగతం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శనివారం సాయంత్రం ఐదు గంటల సమయానికి శంషాబాద్ విమానశ్రయానికి మల్లికార్జున ఖర్గే చేరుకోగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. విమానశ్రయంలో పార్టీ అధినేతకు ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే , టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టీ విక్రమార్క, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్వాగతం పలికారు. చేవెళ్ళ ప్రజాగర్జనలో ఆయన పాల్గొంటారు. విమానశ్రయం నుంచి నేరుగా హోటల్‌కువచ్చారు అక్కడ తెలంగాణ కాంగ్రెస్ నేతలను కలుసుకొని చర్చించారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అకునూరి మురళి, డాక్టర్ పృథ్వీరాజ్ తదితరులు

## అవినీతి నిర్మూలనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

### సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ అకునూరి మురళి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలను రాజ్యాంగ బద్ధసంస్థ అవినీతి నిరోధక కమిషన్ ఏర్పాటు చేయాలని సోషల్ డెమెక్రటిక్ ఫోరం కన్వీనర్ మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోకన్వీనర్ డాక్టర్ పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన సమూవేశంలో తెలంగాణలో అవినీతిని ఎట్లా నిర్మూలించాలి..? ఉద్యోగ భర్తీ, ఉపాధి కల్పన ఎట్లా చేయాలి ? కులగణన చెందుక చెయాలని ?అనే పుస్తకాలను ఆవిషనకరించి ఆయా అంశాలపై రౌండ్‌టేబుల్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా అకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి తగ్గాలంటే రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపంలో లోకాయుక్త స్థానంలో అవినీతి నిరోధక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి 7గురు సభ్యులను సిఎం హైకోర్టు ఛీఫ్ జస్టిస్, ప్రతిపక్ష నాయకుడితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఎంపిక చేసి గవర్నర్ ఆమోదం తీసుకోవాలన్నారు. ఈకమిషన్‌కు ప్రతిఏడాది 0.2శాతానికి తక్కువ కాకుండా బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఏసిబి, విజిలెన్స్ వంటి సంస్థలను ఈకమిషన్ పరిధిలోకి తేవాలన్నారు. అలాగే ప్రతి అవినీతి కేసును ఒక సంవత్సరంలోపు ఎంక్వైరీ పూర్తి చేయాలని అందుకు ప్రభుత్వం తగినన్ని అవినీతి నిరోధక కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వంలోని ఏప శాఖల్లో అవినీతి అధికంగా జరుగుతుందో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు సైతం అవినీతికి పాల్పడుతూ వందలకోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. కావున ప్రత్యేక కమిషన్ వేయడం ద్వారా అవినీతిని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈసమూవేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట

● మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ● మూడు లక్షల ఉచిత చేపపిల్లల పంపిణీ ● రూ.2 కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన



చేపల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కోన్నారు.రాష్ట్ర వ్యాప్తంగ చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శనివారం మంత్రి శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు కలిసి లాంచనంగా ప్రారంభించారు.
మండల పరిధిలోని శేరిగూడ సమీపంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించనున్న చేపల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సీతరాంపేటలో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. హరితాహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం పెద్దచెరువు వద్ద మత్స్యకారులతో ఏర్పటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.. ముఖ్యమంత్రి కేసిఆర్ కుల వృత్తిదారులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించి ఉన్నతంగా జీవిం చాలనేదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. మత్స్యకారులకు అదనపు ఆదాయ వరనరుగా మారాలనే ఉద్దేశంతో ఉచిత చేపపిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ముదిరాజులు,గంగపుత్రులు అన్నదమ్ముల్లా ఉండాలని సూచించారు.పెద్ద ఎత్తున నీటి వరనరులు ఉండడంతో మత్స్యసంపద గణనీయంగా పెరిగిందని ,చెప్పారు.చెరువులోని మత్స్యసంపదపై పూర్తి హక్కులు మత్సకారులకే కల్పించబడ్డాయని చెప్పారు.వచ్చే నెలలో 60శాతం సబ్సీడితో సంచార వాహనాలు అందజేస్తున్నట్లు, అవసరమైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మత్స్యసంపద పెద్ద ఎత్తున పెరిగి మత్స్యకారుల కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. నూతనంగా నిర్మించే చేపల మార్కెట్‌తో 74సొసైటీలకు లబ్ధిచేకూరు తుందన్నారు.
ఎన్నో సంవత్సరాల నుండి మత్స్యకార సొసైటీల మధ్య ఉన్న సమస్యలు పరిష్కరించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, పంట రుణమాఫీ వంటి అనేక పథకాలు తీసుకవచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని కొనియాడారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు చొరువతో రూ.15 కోట్లతో మీర్‌ఖాన్‌పేట్ నుండి ఇబ్రహీంపట్నం వరకు 36కిలోమీటర్ల మేర పెద్ద చెరువుకు నీరు వచ్చే ప్రధాన కాలువను అభివృద్ధి చేసినట్లు వివరించారు.రూ.8కోట్లతో పెద్ద చెరువుకట్టపై హెచ్‌ఎండిఏ నిధులతో సుందరీకరకణ పనులు చేపట్టినట్లు మరో 20రోజుల్లో పూర్తి కావస్తాయని వివరించారు.హరితాహారంలో మొక్కలు పెంచి పచ్చదనంతో పెరిగి సంవృద్ధిగా వర్షాలు కురువడంతో దీనికి తోడు మిషన్ కాకతీయలో భాగంగా చెరువులు పూడిక తీయడంతో ఇంత పెద్దఎత్తున చెరువుల్లో నీరు ఉందన్నారు.
త్వరలో శివన్నగూడ నుండి ఇబ్రహీంపట్నంకు సాగునీరు అదండంతో ఈ ప్రాంతం సశ్యశ్యామలం అవుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మత్స శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యా, జెడి రాతోడ్ శంకర్,జిల్లా అధికారిణీ సుకీర్తణ,రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ సత్తయ్య,మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,ఎంపిపి కృపేష్,మున్సిపల్ చైర్‌పర్సెన్ స్రవంతి,వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి,ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి,ఉప్పరిగూడ పిఏసిఎస్ చైర్మెన్ సుదార్శన్ రెడ్డి,వైస్ చైర్మెన్ క్యామ శంకర్,కౌన్సిలర్లు నరాల విశాల,కొంద్రు శ్రీలత,ఇబ్రహీంపట్నం గంగపుత్ర సంఘం అధ్యక్షకార్యదర్శులు దీవిటి రాములు,గుంటి భీంరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పెద్దఎత్తున అక్రమాలు

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లు, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితబంధు, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల సాయం, డబుల్‌బెడ్ రూం ఇంళ్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. లబ్దిదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. లబ్దిదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించడం లేదన్నారు. వివిధ సంక్షేమ పతకాలకు లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న దృష్ట్యా, బంధుప్రీతి, అవినీతి, రాజకీయాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై విచారణ జరిపేందుకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని, ఒక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపికపై ప్రభావం వివిధ పథకాల కోసం బలవంతంగా డబ్బులు తీసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్న అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన పేర్లను మాత్రమే పరిశీలిస్తున్నామని ఆరోపించారు.
బిఆర్ఎసన ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జిఓ ప్రకారం ఒక్కో నియోజకవర్గంలో 500 ఇళ్లు మాత్రమే కేటాయిస్తూ బయటకు వ్యక్తులకు బ్యాలెన్స్ ఇస్తారని, సిఎం కెసిఆర్ నిత్యం టోల్ వాగ్దానాలు చేసి ఎన్నికల తరువాత మరిచిపోతారన్నారు. అవసరమైన డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడంలో సిఎం కెసిఆర్ అసమర్థతను అంగీకరించాలని ఆ పార్టీ ధైర్యం చేసిందన్నారు. తాను ఇచ్చిన మాటలను నిలబెట్టుకోనందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఎంఐఎం అధ్యక్షులు అసుద్దిన్ ఓవైసిన ప్రధాని నరేంద్రమోడికి తమ్ముడంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వామపక్షాలను ఐక్యం చేసేందుకు గత అసెంబ్లీ ఎన్నికల్ల పెద్దన్నయ్య పాత్ర పోషించి అసదుద్దిన్ ఓవైసి అని దూయబట్టారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ఎంపి ఓవైసి అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మధ్య పెద్దన్నయ్యగా మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి, కుటుంబ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, ఎన్నిక ప్రయత్నాలు చేసినా తెలంగాణలో వచ్చేది బిజెపి అన్నారు.

# మళ్లీ బిఆర్ఎస్ సర్కారు ఖాయం

● ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తాం
● రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారునున్న చెన్నూర్
● ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ సర్కారు రావడం ఖాయమని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. చెన్నూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కెసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన బాల్క సుమన్‌కు మంగళహారతులు, డప్పుచప్పుళ్లు, బతుకమ్మలతో బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వాగతం పలికారు. చెన్నూర్ అంబేద్కర్ చౌక్ లోని అంబేద్కర్ విగ్రహాలనికి పూలమాల వేసిన అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 82శాతం ప్రజలు బిఆర్ఎస్‌కే ఓటేస్తారని సర్వేలు చెబుతున్నాయని, చెన్నూర్ బిఆర్ఎస్ కంచుకోట అని అన్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. చెన్నూర్ రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారుతుందన్నారు. నాలుగు కోట్లతో నాలుగు ఎకరాల్లో చెన్నూరు బస్సు డిపోను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హఠావో.. తెలంగాణ బచావో

### యువతను మోసం చేసిన బిఆర్ఎస్‌ను ఓడించాలి

### ఎఐవైఎఫ్ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాష్ట్రంలో యువతను మోసం చేస్తున్న భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)ను ఓడించాలని అఃల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ యువతకు పిలుపునిచ్చింది. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి బుద్ధి చెప్పా లని సంఘం రాష్ట్ర అధ్యఒఉలు వలీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధరేంద్ర ఉద్ఘాటించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో బీఆర్ఎస్‌కు హఠావో- తెలంగాణ బచావో పేరుతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని వలీ ఉల్లా, ధర్మేంద్ర విమర్శించారు. పేపర్ లీకేజీ ప్రభుత్వాన్ని, లిక్కర్ మాఫియా ప్రభుత్వాన్ని, మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాన్ని, మత్తు పదార్థాలను కట్టడి చేయలేని ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని యు వతకు పిలుపు నిచ్చా రు. రాష్ట్రంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 6753 కోట్ల బోధనా రుసుం, ఉపకారవేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 3,116 ఇస్తామని చెప్పిన కేసీఆర్ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా ఇవ్వలేని సీఎం కేసీఆర్‌ను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు.

# ట్రాఫిక్ పోలీసు అధికారులతో కొత్వాల్ విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నగర ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు, తద్వారా ట్రాఫిక్ వ్యవస్థకు కాయ కల్ప చికిత్స అందించేందుకు సి టీ కొత్వాల్ ఆనంద్ శనివారం ట్రాఫిక్ పోలీసు అధికారులతో నేరుగా విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి ఆయన ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ తరహా విడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో కొత్వాల్ రోడ్ ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆక్రమణలను తొలగించడంపై ట్రాఫిక్ పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ చూసేందుకు సాదాసీదాగా కనిపించనున్నా వాస్తవంలో భిన్నమైన పరిస్థితుల్లో వుంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వ హించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో పాఠశాలల యాజమాన్యాలతో సమన్వయం చేసుకుని విద్యార్థుల రాకపోకల స మయంలో ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా ట్రాఫిక్ పోలీసులపై వుంటుందని ఆనంద్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేలా నిరంతరం చర్యలు తీ సుకోవాలని ఆయన సూచించారు. రోడ్ల ఆక్రమణలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ నిరంతరంగా జరగాలని, ఈ విషయంలో వున్న రోప్ పథకం మరింత పటిష్టంగా అమ లు చేయాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు విధి నిర్వహణలో మరింతగా రాణించేందుకు ఎప్పటికప్పుడు శిక్షణ తీసుకోవాలని ఆయన సూచించారు.సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు కూడా పాల్గొన్నారు.



ట్రాఫిక్ పోలీసు అధికారులతో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కొత్వాల్‌ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులున్నారు



డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులున్నారు

# డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి విడియో కాన్ఫరెన్స్

### నేరాల నివారణ, పెండింగ్ కేసులపై కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** డిజిపి అంజనీకుమార్ శనివారం నాడు అన్ని రేంజిల డిఐజిలు, జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. డిజిపి కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నెలవారి కేసుల పరిశీలన, తీవ్రమైన కేసులకు సంబంధించిన పురోగతి, నేరాల నివారణ, పె ండింగ్ కేసులు, శిక్షల శాతం పెరుగుదలకు సంబంధించిన పురోగతి గురించి ఈ సందర్భంగా డిజిపి డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో మాట్లాడి వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులన్నీ ఒక నిర్ణీత కాలపరిమితిలోపు విచారణ చేయాలని, ఇదే సమయంలో నేరగాళ్లకు శిక్షలు పెంచడంపై మరింత తీవ్రంగా దృష్టి సారించాలని, ముఖ్యంగా తీవ్రమైన కేసుల్లో నేరగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో అయినా శిక్షలు పడేలా చూడాలని ఆయన ఆదేశించారు. నేరాల నివారణ, సైబర్ నేరాల నివారణపై అందరు దృష్టి సారించాలని, నేరగాళ్ల అరెస్టును వేగిరం చేయాలని డిజిపి ఆదేశించారు. 21 వర్టికల్స్ అమ లులో రాచకొండ కమిషనరేట్ 11 అంశాలలో, సైబరాబాద్ పది అంశాలలో అగ్రభాగాన నిలిచిందని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో ఇతర అంశాలలో ఇతర పోలీసు విభాగాలు సాధించిన పురోగతిని కూడా డిజిపి కొనియాడా రు. ఈ సమావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, మల్టీ జోన్ ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్ర శేఖర్ రెడ్డి, సైబర్ క్రైం ఎస్‌పి విశ్వజిత్ కంపాటి, ఎస్‌సిఆర్‌బి డైరక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 1,523 స్పెషల్ టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6,612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందులో 5,089 పోస్టుల భర్తీకి అనుమతి ఇస్తూ ఆర్థిక శుక్రవారం ఉత్తర్వులిచ్చున సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం ప్రకటించిన మరో 1523 స్పెషల్ టీచర్స్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబందించిన జీవో ఎంఎస్ నంబర్ 97ను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాటిలో 796 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌న పోస్టులు ప్రైమరీ స్కూల్స్‌లో భర్తీ చేయనుండగా.. మరో 727 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను అప్పర్ ప్రైమరీ స్కూల్ స్థాయిలో భర్తీ చేయనున్నారు. మొత్తం 1523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులుగా భర్తీ చేయనున్నారు. ఈ 1523 ఎస్‌జీటీ పోస్టులను కూడా డీ ఎస్సీ ద్వారానే భర్తీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 6,612 టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో టెట్ పరీక్ష సెప్టెంబర్ 15న ముగిసి.. 27న ఫలితాలు వెలువడిన అనంతరం ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు ప్రతి 15 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి ఈ పోస్టులను మంజూరు చేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన బిఆర్ఎస్‌ను నమ్మకండి

### జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఖమ్మంలో గిట్టుబాటు ధరను డిమాండ్ చేసిన రైతుకు బెడిలు వేశారని ఎన్నికలపుడు మాత్రమే రైతు పక్షపాతిగా కెసిఆర్ వ్యవహరిస్తారని జాతీయ కిసాన్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శనివారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ విషయంలో రైతులుప్రశ్నిస్తే కూడా బేడిలు వేసిన చరిత్ర కెసిఆర్‌దని ఆయన గుర్తుచేశారు. కిసాన్‌సెల్ రైతుల కోసం పనిచేస్తుందని రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అధికారం రైతులకు అందేలా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రకిసాన్ సెల్ చైర్మన్ అన్వేషన్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం కిసాన్ సెల్ సమావేశం ఉదయం 10 గంటలకు లకు జరుగుతుందని తెలిపారు.జిల్లా మండల్, కిసాన్ సెల్ కాంగ్రెస్ నేతలు రైతులు బాధితులుపాల్గొంటారనిఆయన తెలిపారు. ఈ సమావేశంకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాణిక్‌ఠాక్రే పాల్గొంటారు. దళితుల భూమలు ధరణితో భూముల హక్కులు కోల్పోయిన పంటనష్టం పై చర్చ వుంటుందని ఆయన తెలిపారు.

# రక్షాబంధన్‌కు 3 వేల ప్రత్యేక బస్సులు

## ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణీకులకు ఇబ్బంది కలుగకుండా బస్సులను నడపాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ తెలిపారు. ఇందుకు అనుగుణంగా 3 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో శనివారం వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాఖీ పౌర్ణమికి హైదరాబాద్ నుండి కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, గోదావరిఖని, మంచిర్యాల తదితర రూట్లలో ప్రయాణీకుల రద్దీకి తగినట్లుగా బస్సులు నడపాలన్నారు. రద్దీగా ఉండే ఎంజిబిఎస్, జేబీఎస్ తదితర బస్టాండ్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. గత ఏడాది రాఖీ పండగకు ఒక్క రోజునే 87 శాతం ఓఆర్‌తో 20 కోట్ల రూపాయల రెవెన్యూ సమకూరిందన్నారు. సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ సమావేవంల జెడి సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్, ఇడిలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఖాళీ పోస్టులన్నింటినీ డీఎస్సీ ద్వారానే భర్తీ చేయాలి

## ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లోని ఖాళీ ఉపాధ్యాయుల పోస్టులన్నింటినీ డీఎస్సీ ద్వారానే భర్తీ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి డిమాండ్‌న చేశారు. వాస్తవంగా 22వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీలుంటే అందులో కేవలం 5,089 పోస్టులకే డీఎస్సీ వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం కంటి తుడుపు మాత్రమేనని అన్నారు. పాఠశాల విద్యలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 5 లక్షల మందికి చదువు చెప్పే గురుకులాలను చూపించి, మిగిలిన ప్రభుత్వ పాఠశాలల్ని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5,089 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పాఠశాల విద్యను ప్రైవేటుపరం చేయుటకు నిర్ణయించుకున్నదని విమర్శించారు. ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు ఒక్కరు, ఇద్దరు ఉపాధ్యాయులతో మనుగడ కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. ఖాళీలన్నింటినీ భర్తీ చేసినట్టయితే ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచవచ్చన్నారు. తద్వారా పాఠశాలల్లో నమోదు పెరుగుతుందని తెలిపారు. కానీ గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సర్దుబాటు పేరు చెబుతున్నారు తప్ప.. సర్దుబాటు చేయలేదని మండిపడ్డారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 150కి పైగా విద్యార్థులున్నారు. వారికి ప్రధానోపాధ్యాయుడితోపాటు 5 మంది ఉపాధ్యాయులు ఉండాలి.. కానీ అక్కడ ముగ్గురే ఉపాధ్యాయులున్నారు. గత 4 సంవత్సరాలుగా గ్రామస్తులే చందాలు వేసుకొని మరో ముగ్గురు టీచర్లను నియమించు కుంటున్నారని నర్సి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఇంకెంత కాలమని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. పిల్లలున్న పాఠశాలలకు సైతం ఉపాధ్యాయులను ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.

# బ్లేడుతో యువతి దాడి.. హాల్‌చల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఒక యువతి బ్లేడుతో మనుషులపై దాడి చేస్తూ హాల్‌చల్ చేసిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశోక్‌నగర్ చౌరస్తాలో ఒక యువతి బ్లేడు తీసుకుని జనాల మీదకు రావటంతో అందరూ భయపడి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు మహిళా కానిస్టేబుల్స్ సాయంతో ఆమెను ముందుగా చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కానీ ఆ ప్రాంతం దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోనిది కావటంతో అక్కడ నుండి ఆమెను దోమలగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే ఆమె దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో మంచినీరు తాగి వెళ్లి పోయిందని, ఆమె ఎవరు ఎక్కడ నుండి వచ్చింది, మతిస్థిమితం లేక ఆ విధంగా ప్రవర్తించిందా, లేక మద్యం మత్తులో ఉందా అనే విషయాలు కూడా తెలియలేదని పోలీసులు తెలిపారు.

# ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20 శాతం పన్ను

## కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** ఉప్పుడు బియ్యం ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఉప్పుడు బియ్యం ఎగుమతులపై 20 శాతం పన్ను విధిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త పన్నుల విధానం వెంటనే అమల్లోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఈ కొత్త నిబంధన అక్టోబరు 16వ తేదీ వరకూ కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు. ఇక పోర్టులో ఇప్పటికే లోడ్ చేసి ఉంచిన ఉప్పుడు బియ్యం నిల్వలకు ఈ నిబంధన వర్తించదని చెబుతున్నారు.

# థాయ్‌లాండ్‌లో తెలంగాణ సహకార బృందం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** థాయిలాండ్‌లో నాఫ్‌స్కోబ్ చైర్మనన కె రవీందర్‌రావు నేతృత్వంలోని తెలంగాణ సహకార బృందం పర్యటించింది. అక్కడి ప్రముఖ సహకార సంస్థలను సందర్శించింది. బ్యాంక్‌కాక్‌లోని ఫెడరేషన్ ఆఫ్ సేవింగ్స్ అండ్ క్రెడిట్ కోపరేటివ్స్ ఇన్ థాయిలాండ్ లిమిటెడ్ (ఎఫ్ఎస్‌సిటి), బ్యాంక్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చరల్ కోపరేటివ్స్ (బిఎఎసి), ఆసియా పసిఫిక్ రూరల్ అండ్ అగ్రికల్చరల్ క్రెడిట్ (ఎఎఫ్ఆర్ఎసి)తో సహా కొన్ని సహకార సంస్థలను తెలంగాణ సహకార బృందం సందర్శించి వాటి పనితీరును గూర్చి పరిశీలించింది. థాయ్‌లాండ్‌లోని 98 శాతం మంది రైతులకు సేవలందిస్తున్న అతి పెద్ద బ్యాంకు బ్యాంక్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ అగ్రికల్చరల్ కోపరేటివ్స్ అని రవీందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా వారి ఉత్పత్తుల మార్కెటింగ్‌తో సహా అనేక ఇతర ఏజెన్సీల మద్దతును కోరడం ద్వారా అన్ని రకాల పొడిగింపు సేవలను అందిస్తూ అన్నదాతలకు మద్దతు ఇస్తోందన్నారు. ఈ బ్యాంక్ గ్రీన్ బాండ్లను పెంచిందని, రైతులకు తక్కువ వడ్డీ రేటుకు రుణాలు అందిస్తోందని చెప్పారు. అంతేకాకుండా సేంద్రీయ సాగు, ఆహార భద్రత ప్రాజెక్టులు, సౌర శక్తి, కాలుష్యం నుండి పర్యావరణాన్ని రక్షించడం వంటి ప్రత్యమ్నాయ శక్తిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తోందని వెల్లడించారు.

# ప్రపంచవ్యాప్త సాంస్కృతిక వైవిధ్యమే మనందరిని కలుపుతోంది

## భిన్న సంస్కృతుల రక్షణ దిశగా కాశీ కల్చరల్ పాత్‌వేకు ఏకగ్రీవ ఆమోదం

## వారణాసిలో జి-20 సాంస్కృతిక శాఖ మంత్రుల సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న భిన్న సంస్కృతులను పరిరక్షించుకుంటూ వాటిని ప్రోత్సాహించడం ద్వారా అందరం ఒకతాటిపైకి వస్తూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే దిశగా ముందకెళ్తామని జి 20 దేశాలు, ఆతిథ్య దేశాలకు సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. అందరిని ఏకతాటిపైకి తీసుకుఒచ్చే శక్తి సంస్కృతి, సంప్రదాయాలకే ఉందని ఆయన అన్నారు. కల్చర్ యునైట్స్ ఆల్ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భిన్న ప్రాంతాల్లో భిన్న సంస్కృతుల నిలయమైన భారతదేశం భిన్నంత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్నట్లే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక వైవిధ్యత అన్ని దేశాలను ఒకేతాటిపైకి తీసుకొచ్చేందుకు ఒకరినొకరు సంస్కృతి, సంప్రదాయాలను మరొకరు గౌరవించుకునేందుకు వీలౌతుందన్నారు. భారత నేతృత్వంలో జి 20 సమావేశాల్లో భాగంగా జరిగిన మొదటి మూడు కల్చర్ గ్రూప్ సమావేశాల్లో గ్లోబల్ థిమాటిక్ వెబినార్స్ ద్వారా కీలకమైన అంశాలను చర్చ జరిగిందన్నారు. రోమ్ డిక్లరేషన్, బాలి డిక్లరేషన్‌లలో తీసుకున్న నిర్ణయాలు, వాటిని ఎంత వరకు అమలు చేశామనే అంశాల ఆధారంగా అందరు సభ్యుల అభిప్రాయాల ఆధారంగానే కాశీ కల్చరల్ పాత్‌వేను రూపొందించామన్నారు. సాంస్కృతిక ఆస్తులకు పునర్వవైభవాన్ని కల్పించడం, వాటిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించడం ద్వారా సామాజిక న్యాయంతో పాటు నైతిక విలువలకు పట్టంగట్టాలని నిర్ణయించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు సంస్కృతిక, సంప్రదాయాలకు ఉన్న శక్తి, సామర్థ్యాలను గుర్తెరిగి సరైన ప్రాధాన్యత కల్పించాలి. సంస్కృతికి, పర్యావరణ పరిరక్షణకు మధ్య ఉన్న సంబంధాన్ని గుర్తిస్తూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు సరైన పరిష్కారాలను కొనుగోడం, అన్ని సభ్యదేశాల మధ్య సమయానుగుణంగా చర్చలు జరుపుతూ అందరిని భాగస్వాములను చేస్తూ ముందకెళ్లడం.

# అధిక ధరలకు ఎరువుల విక్రయాలు

## ఇన్‌వాయిస్, ఒ-ఫామ్ లేకుండానే అక్రమ రవాణా

## అధికారులు, డీలర్లు, రిటైలర్ల కుమ్మక్కు!

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో రైతులకు ఎరువులు పెద్ద సమస్యగా తయారైంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మెదక్, గద్వాల, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం, వనపర్తి, ఆసిఫాబాద్, నల్లగొండ, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఎరువులను బ్లాక్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు వ్యవసాయ అధికారులు, డీలర్లు, రిటైలర్లు కుమ్మక్కు కావడంతో ఎరువుల బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. ప్రధానంగా యూరియా, పొటాష్, డీఏపీ, నైట్రేట్ వంటి ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఎరువులు అందుబాటులో లేక వాటి కోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఈ ఎరువుల బ్లాక్ మార్కెట్ దందాలో ఎరువుల కోసం సహకార సంఘాలు ప్రైవేటు షాపుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు డీలర్లు బ్లాక్ చేస్తున్న ఎరువులను అధిక ధరలకు అమ్ముతూ దోచుకుంటున్నారని పలువురు చెబుతున్నారు. డీఏపీ (డ్రై అమ్మోనియం ఫాస్ఫేట్) ఎరువులు బస్తా 1,250 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా, 1,500 నుండి 1,600 రూపాయలకు అమ్ముతున్నారు. యూరియా 50 కిలోల బస్తా 266 రూపాయలకు అమ్మాల్సి ఉండగా, డిమాండ్ ఏర్పడినప్పుడు కొందరు రిటైలర్లు బ్లాక్ చేసి 350 నుండి 400 రూపాయల వరకూ అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల వేరే ఎరువులు, ఇంకొన్ని చోట్ల జింక్ వంటి వాటిని కొంటేనే యూరియా, డీఏపీ తదితర ఎరువులను ఇస్తామంటూ షరతులు పెడుతున్నారు. మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, నర్సాపూర్ తదితర ప్రాంతాల్లో యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని సాకుగా చూపి దుకాణదారులు యూరియాను 300 రూపాయలకు పైగా అమ్ముతున్నారు. దీనికి తోడు యూరియా బస్తా ఇవ్వాలంటే గంట గుళికలతో పాటు, ఇతర మందులు కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. మరోపకక టెంపరరీ బిల్లులు తయారు చేసి వాటిపైనే ఎరువులు కొనుగోలు వివరాలను ఇస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. మరికొన్ని జిల్లాల్లో రైతు ఆధార్ కార్డు తీసుకుని బయోమెట్రిక్ ద్వారా ఎరువులను అమ్మాల్సి ఉన్నా కొందరు దాన్ని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా అమ్ముతున్నట్లు పలువురు రైతులు అంటున్నారు. మరోపక్క బయో ఫెర్టిలైజర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసినప్పటికీ వివిధ జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. 3,17,319 బయో ఫెర్టిలైజర్‌లను, మిక్చర్ ఎరువులను ప్రభుత్వం బ్యాన్ చేసింది. అయినప్పటికీ ఓ ఫామ్, ఇన్‌వాయిస్ లేకుండా అక్రమంగా వీటిని తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. లారీల కొద్దీ బయో ఫెర్టిలైజర్‌లను తీసుకొచ్చి కొందరు డీలర్లు వాటిని సీక్రెట్‌గా ఇండ్ల వద్ద, రహస్య ప్రదేశాల్లో డంప్ చేసి అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

- మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహ
- కాంగ్రెస్ పార్టీతోనే దళిత, గిరిజనులకు న్యాయం: ములుగు ఎమ్మెల్యే సీతక్క

**షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహా, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం చేవెళ్లలో జరిగిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ ప్రజాగర్జన బహిరంగ సభలో వారు ప్రసంగిస్తూ....కన్యకుమారి నుంచి రాహుల్‌గాంధీ కాశ్మీర్ వరకు 4వేల కిలో మీటర్లు పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్నా రన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఆత్మలు ఒక్కటేనన్నారు. దేశంలో ఐఐటీ, ఐఐఎం, బీడీఎల్, డీఆర్‌డీఎల్, బీహెచ్ఈఎల్ వంటి సంస్థలను నెలకొల్పి ఎంతోమందికి ఉపాధి కల్పించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో గుండు సూది కూడా తయారు చేయాలేని పరిస్థితిలో ఉండేవారమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రీశైలం, నాగార్జునసాగర్, కర్నాటక,మహారాష్ట్ర, కేరళ, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాలో బహుళార్థక ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయాన్ని ఆదుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు 25లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూములను లాక్కొని దళిత,గిరిజనులకు అన్యాయం చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తుందన్నారు. కేసీఆర్ ఎన్నికలంటే జాతర, పండుగ అనుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ధరణి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథల్లో వచ్చిన అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేసు_న్నారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లాలోని షాబాద్, ఇబ్రహీంపట్నంలో 10వేల ఎకరాల భూములను తీసుకుని రైతులకు రూ.9లక్షలు ఇచ్చి పెద్ద పెద్ద కంపెనీలకు కోటి రూపాయల చొప్పున అమ్ముకున్నారన్నారు. ఎర్రవల్లిలో తన ఫాంహౌస్‌ను ఎకర రూ.9లక్షల చొప్పున ఇస్తారా.... అని ప్రశ్నించారు. ఆ భూముల్లో దళిత,గిరిజనులకు విద్యాలయాలు,ఆసుపత్రులు కట్టిస్తామన్నారు. దళితబంధులో ఎమ్మెల్యేలు 30శాతం కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఆయా వర్గాలను విభజించు,పాలించు అనే నినాదంతో మోసం చేస్తున్నాడని విమర్శించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, రాంమ్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రులు గడ్డం ప్రసాద్‌కుమార్, షబ్బీర్ అలీ,నాగం జనార్దన్‌రెడ్డి, చిన్నారెడ్డి, మల్లు రవి, రేణుకాచౌదరి, పుష్పలీల, చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షులు కొదండరెడ్డి, మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగాపురం ఇందిరా, మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గౌరీ సతీష్, సంపత్‌కుమార్, వంశీచందర్‌రెడ్డి, సిరిసిల్ల రాజయ్య,మహేష్‌రెడ్డి, రాములునాయక్,రాచమల్ల సిద్ధేశ్వర్ తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ములుగు ఎమ్మెల్యే సీతక్క

# నేడు ఖమ్మం సభకు అమిత్ షా

≫ నల్లగొండ, సూర్యాపేట జిల్లా నుంచి కూడా భారీగా ప్రజలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం జరుగనున్న బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఈ మేరకు స్టేజీ నిర్మాణంతోపాటు భారీకేడ్లు, ప్లెక్సీల ఏర్పాట్లు చకచకా పూర్తి చేశారు. అమిత్ షా పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను ఆ పార్టీ జాతీయ నాయకత్వం పూర్తిగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే గత 15 రోజులుగా గోవా ఎమ్మెల్యేతో పాటు మరి కొంత మంది రాష్ట్ర నాయకులు ఖమ్మంలోనే మకాం వేశారు.

ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జిల్లాలో పర్యటించి జన సమీకరణపై దృష్టి సారించారు. జన సమీకరణ కోసం రెండు జిల్లాల నాయకత్వానికి బాధ్యతలు అప్పగించగా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రచార సభగానే భావిస్తున్నారు. ప్రజలను హామీలు ఇప్పించడమే కాక బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల కోసం అమలు చేయనున్న పథకాలను అమిత్ షాతో చెప్పించేందుకు ప్రణాళిక ఫైనల్ చేశారు. రైతులకు భరోసా ఇచ్చేలా సభ ఉంటుందని ఇప్పటికే ఈటల రాజేందర్ ప్రకటించారు. దీంతో సభకు రైతులను పెద్ద సంఖ్యలో తరలించి.. వారిని ఆకట్టుకోవాలని ఆలోచనలో ఉన్నారు. బీజేపీ ఉమ్మడి జిల్లా రాజకీయ చరిత్రలో చూస్తే కేంద్ర మంత్రి హోదాలో పార్టీ అగ్ర నాయకత్వం ఖమ్మం సభకు రావడం ఇదే తొలిసారి అవుతుంది. ఈసభా వేదికగానే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పార్టీల నుంచి నేతల చేరిక ఉంటుందని తెలిసింది.



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం సభకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

### అమిత్‌షా షెడ్యూల్ ఇలా..

నేడు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1:30 గంటలకు గన్నవరంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఖమ్మంకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ, ముఖ్యనేతలతో సమావేశమవుతారు. సాయంత్రం 5:45 గంటల ప్రాంతంలో ఖమ్మం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు వెళతారు.

### భారీ భద్రత ఏర్పాట్లు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ ధరమ్ వీర్ జాఖర్‌లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తయ్యే వరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, అన్ని సదుపాయాల అంబులెన్స్ ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్‌తో సహా సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి అమలు చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహా సన్నద్ధం అవ్వాలన్నారు.

### భద్రాచలం పర్యటన రద్దు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా భద్రాచలం పర్యటన రద్దయ్యింది. కేవలం ఖమ్మం వరకే అమిత్ షా కార్యక్రమం కొనసాగుతుంది.

# రూ.300 కోట్ల మోసం!

## బ్రైట్‌కామ్ సంస్థపై ఇడి దాడులు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** హైదరాబాద్ కేంద్రంగా బంగారం వ్యాపారం నిర్వహించే బ్రైట్ కామ్ అ నే సంస్థపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైర క్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. ఈ నెల 23వ తేదీన ఈ దాడులు జరిగాయని, ఈ సందర్భంగా 3.3 కోట్ల రూపాయల నగదు, 9.3 కోట్ల రూపాయల విలువ చేసే బంగారాన్ని జప్తు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈ సంస్థకు చెందిన సీఈఓ, సిఎఫ్ఓ, ఆడిటర్ ఇల్లు, కార్యాలయాల్లో మొత్తం ఐదుచోట్ల సోదాలు జరిగా యి. ఆడిటర్ మురళీమోహన్ ఇంట్లో నగదు, బంగారం జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది. దీంతో పాటు సీఈఓ సురేష్‌కుమార్ రెడ్డి, సీఎఫ్ఓ నారాయణ రాజు ఇళ్లలో కీలక పత్రాలు, లాప్‌టాప్‌లు, హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంస్థ షేర్లు విక్రయించి 868 కోట్ల రూపా యలను సమీకరించినట్లు గుర్తించామని ఈడీ వెల్లడి ంచింది కంపెనీ ఖాతాలో జమా అయిన నగదును ఇతర డొల్ల కంపెనీలకు మళ్లించినట్లు ఈడీ పేర్కొంది. దీంతో 300 కోట్ల రూపాయలకు పైగా ఈ సంస్థ మోసానికి పా ల్పడిందని ఈడీ అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కంపెనీపై ఫిర్యాదులు రావడంతో సెబీ రంగంలో దిగి ఈ కంపెనీ లావాదేవీలపై ఆంక్షలు విధించింది. బ్యాంకు ఖాతా వివరాలను ఫోర్జరీ చేసినట్లు సెబి గుర్తిం చింది. ఇదే సమయంలో సిఎండి సీఈఓ కూడా అయిన సురేష్‌కుమార్ రెడ్డి, సీఎఫ్ఓ నారాయణ రాజుల బ్రైట్ కాం కంపెనీ సహా అనుబంధ కంపెనీలలో ఎటువంటి హోదా చేబట్టకుండా సెబి నిషేధం విధించింది. సెబి దర్యాప్తు ఆధారంగా ఈడీ అధికారులు రంగంలో దిగి ఫె మా నిబంధనల ఉల్లంఘన కింద బ్రైట్ కాం కంపెనీపై కేసు నమోదు చేసి దాడులు నిర్వహించారు.

# స్పష్టత లేని పప్పుధాన్యాలు

## కేంద్ర సేకరణపై సందిగ్ధం

## వానాకాలం పంటల కొనుగోళ్లపై మల్లగుల్లాలు

## మిగులు దిగుబడులపైనే దృష్టి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** ప్రస్తుత వానాకాలం సాగుకు సంబంధించి మార్కెటింగ్, కొనుగోళ్ల విషయంలో కేంద్రం ఇంత వరకూ ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. ప్రధానంగా పుప్పు ధాన్యాలను మద్దతు ధరలకు ఏ మేరకు కేంద్రం తీసుకుంటుందనేది సందిగ్ధత ఏర్పడింది. కేంద్రం సేకరించగా, మిగిలిన దిగుబడులను ఏం చేయాలనేదానిపై మార్కెటింగ్, వ్యవసాయ శాఖల్లో అయోమయం నెలకొంది. ప్రధానంగా కంది, పెసర, మినుము, సోయాబీన్ తదితర పప్పు ధాన్యాల విషయంలో కూడా కేంద్రం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఆయా పప్పు ధాన్యాలను మద్దతు ధరలకు అనుమతించాలని ఇప్పటికే కేంద్రానికి మార్కెటింగ్ శాఖ అధికారులు లేఖ రాయగా వాటిని పరిమితంగానే తీసుకుంటామని స్పష్టం చేయడం అధికారులను మరింత గందరగోళానికి దారితీసింది. మినుము, సోయా పంటల దిగుబడిలోసైతం 25 శాతం చొప్పున కొనుగోలు చేసేందుకు కేంద్రం నుండి గ్రీన్‌సిగ్నల్ రావచ్చని సహకార మార్కెటింగ్ సమాఖ్య అధికారులు భావిస్తున్నారు. ఈ వానాకాలం సీజనులో పప్పు ధాన్యాలు పరిమితంగా కొంటామని కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో మిగిలిన దిగుబడిని ఏం చేయాలనేదానిపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో 5,29,362 ఎకరాల్లో పప్పు ధాన్యాలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సీజనులో ఇంత వరకూ 6,41,375 ఎకరాల్లో సాగు కాగా ఈ ఏడాది రాష్ట్రంలో ఒకింత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పప్పు ధాన్యాల సాగు తగ్గింది. ఈ ఏడాది సాగైన వాటిలో కంది 4,57,146 ఎకరాల్లో సాగు చేయగా, తద్వారా దాదాపు 34 నుండి 37 లక్షల క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుందని అంచనా. అలాగే 52,438 ఎకరాల్లో పెసర పంట సాగు చేయగా సుమారు 1.50 లక్షల నుండి 2.50 లక్షల క్వింటాళ్ల వరకూ దిగుబడి రావచ్చని వ్యవసాయ శాఖ అంచనా. గత ఏడాది అయితే కేవలం 25 శాతం మాత్రమే మద్దతు ధరలకు కేంద్రం సేకరించింది. ఈ వానాకాలంలో కేంద్రం పప్పు ధాన్యాలను 30 నుండి 35 శాతం వరకూ మద్దతు ధరలకు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాలు అంచనా వేస్తున్యాఇ. కేంద్రం సేకరించగా పోను మిగిలిన దిగుబడిని ఏం చేయాలనేదానిపై మార్కెటింగ్ శాఖ అధికారులు ఎటువంటి నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇదే విధంగా మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశెనగ పంటల విషయంలోనూ కేంద్రం ఇవే మార్గదర్శకాలను అమలు చేస్తున్నందున మిగిలిన 70 నుండి 60 శాతం పంటల ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సి ఉండగా, దానిపై అధికారులు ఇంకా ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. అయితేదినిపై కూడా ఇప్పటి వరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వానాకాలం పంటల కొనుగోళ్ల విషయంలో స్పష్టత లేకుండా పోయింది.

# ‘కారు’లో కుదుపులు!

≫ రెండు చేతులు జోడించి దండం పెడుతూ కెసిఆర్‌ను వేడుకున్నారు. ప్రజాసేవకు అంకితమైన అధికార పార్టీకి చెందిన ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు వెక్కి వెక్కి ఏడ్వడం ఉమ్మడి జిల్లాల్లో రాజకీయంగా కలకలం రేపింది. ఎమ్మెల్యేల కన్నీరు అధిష్ఠానాన్ని కరిగిస్తుందా లేదా అనేది కొద్దిరోజుల్లో తేలనుంది.

### వీరేశం వద్దంటూ కోమటిరెడ్డి సమావేశం

నల్లగొండ జిల్లాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. టికెట్ ఇస్తారన్న ఆశతో ఉన్నా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశానికి బిఆర్ఎస్ మొండి చేయి చూపడంతో ఆ పార్టీకి ఆయన రాజీనామా చేశారు. నకిరేకల్‌లో ఆత్మీయ సమ్మేళనంలో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో ఏ పార్టీలో నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. వీరేశం కాంగ్రెస్‌లో చేరనున్నారంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నకిరేకల్‌కు చెందిన తన అనుచరులు,నేతలతో సమావేశమయ్యారు. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసినంత మాత్రాన కాంగ్రెస్‌లో చేర్చుకోవాలా? అని కోమటిరెడ్డి ప్రశ్నిస్తున్నారు.

### కెసిఆర్‌కే ఓటేస్తామని కామారెడ్డిలో 10 గ్రామ పంచాయతీల తీర్మానం

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ సిఎం కెసిఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలోని పది గ్రామాల ప్రజలు తాము కేసీఆర్‌కే ఓటు వేస్తామంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మాచారెడ్డి మండలంలోని ఎల్లంపేట,అంకిరెడ్డిపల్లి, నడిమి తండా,వెనుక తండా, బోడగుట్ట తండా, మైసమ్మచూరు, రాజకన్‌పేట,వడ్డెరగూడెం, గుండితండా,దేవునిపల్లి గ్రామాల పంచాయతీల్లో కెసిఆర్‌కు ఓటేస్తామంటూ తీర్మానం చేశారు. శనివారం మాచారెడ్డి మండల ముఖ్యనేతలు,కార్యకర్తలు హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో ఆమెను కలిసి సంబంధిత తీర్మాన ప్రతులను అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కెసిఆర్‌కు మాత్రమే ఓటేస్తామని తీర్మానం అద్భుతమన్నారు. షబ్బీర్ అలీ వంటి కాంగ్రెస్ నేతలు ఎన్ని మాట్లాడినా కెసిఆర్‌కు కామారెడ్డి ప్రజలు పట్టం కడతారని చెప్పారు. కామారెడ్డిలోని అన్ని గ్రామాల ప్రజలు కెసిఆర్ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్దన్ విజ్ఞప్తి మేరకే కెసిఆర్ కామారెడ్డిలోనూ పోటీ చేయాలని నిర్ణయించారన్నారు.


### కార్యకర్తలతో సమావేశమైన మైనంపల్లి

బిఆర్ఎస్ ముఖ్యనేతల ఒకరు తనకు ఫోన్ చేశారని, తొందరపడవద్దని తనకు సూచించారని మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం అనుచరులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. మెదక్, మల్కాజగిరి,మేడ్చల్ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు తరలి వచ్చారు. సమావేశం అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ తాను వెనక్కి తగ్గే వ్యక్తిని కాదన్నారు. ప్రాణం పోయే వరకు ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడుతానన్నారు. తనను వ్యక్తిగతం ఇబ్బంది పెడితే ఊరుకునే రకం కాదని, తానూ ఇబ్బంది పెడతానన్నారు. తనకు సత్తా ఉందని, చర్యకు ప్రతి చర్య ఉంటుందన్నారు.

# తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు

## విజేతలందరికీ అభినందనలు: దిల్ రాజు

69వ జాతీయ అవార్డుల విజేతలకు అభినందనలు అని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రకటన చేశారు. జాతీయ ఉత్తమ నటుడు అవార్డు పొందిన అల్లు అర్జున్‌గారికి అభినందనలు తెలిపారు. తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం అల్లు అర్జున్‌గారికి తెలుగుచిత్ర పరిశ్రమకు గ్రేట్ మూమెంట్ అన్నారు. జాతీయ అవార్డులు పొందిన ఆర్‌ఆర్‌ఆర్ టీంకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రాజమౌళిగారు ప్రతిసినిమాతో తెలుగు



సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తున్నారని అన్నారు.. దేవిశ్రీ ప్రసాద్‌గారికి స్పెషల్ కంగ్రాట్స్ అన్నారు.. పుష్ప సినిమాతో దేవిశ్రీకి జాతీయ అవార్డు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉప్పెన చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్‌స, దర్శకుడు బుచ్చిబాబు సానా, టీం అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని దిల్‌రాజు పేర్కొన్నారు. కొండపొలం సినిమాలోని పాటకు అవార్డు పొందిన చంద్రబోస్‌గారికి అభినందనలు అన్నారు. మొన్ననే ఆస్కార్ తీసుకొచ్చారని, ఇపుడు నేషనల్ అవార్డు తీసుకోబోతున్నారని అన్నారు.తెలుగు సినిమాకు ఇన్ని అవార్డులు రావటం, ఇవాళ ఇండియన్ సినిమాలో తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేసిన అందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

# జవాన్ సాంగ్ టీజర్ రిలీజ్

కింగ్ ఆఫ్ బాలీవుడ్ షారూఖ్‌ఖాన్ తాజా చిత్రం జవాన్.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈసినిమాకు సంబంధించి అభిమానులు, ఆడియెన్స్‌కు బాద్‌షా ఎన్నో సర్‌ప్రైజ్‌లు అందించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో సర్‌ప్రైజ్‌తో అలరించటానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే జవాన్ ప్రివ్యూ సహా సాంగ్స్‌తో ఆకట్టుకున్న జవాన్ చిత్రం నుంచి నాట్ రామయ్యా..వస్తావయ్యా.. అనే సాంగ్‌ను విడుదల చేయబోతునానరు. ఆ పాటకు సంబంధించిన



సాంగ్ టీజర్‌ను తన సోషల్‌మీడియాలో షారూఖ్ పోస్ట్‌చేశారు.. రీసెంట్‌గా ఆస్క్ ఎస్‌ఆర్‌కె సెషన్‌లోపాల్గొన్న కింగ్‌ఖాన్ ఈ విషయాన్ని తెలిపారు. దీంతోసోషల్‌మీడియాలో ఈ విషయం తెగ వైరల్ అవుతోంది.. ఇప్పటికే జవాన్ నుంచి దుమ్మే దులిపేలా.. అనే పాటతో పాటు చలోనా ..అనే రొమాంటిక్ సాంగ్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా మూడో పాట నాట్ రామయ్యా..వస్తావయ్యా. ను రిలీజ్ చేస్తున్నారు. దీంతో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ఈసాంగ్‌కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేస్తున్నామని తెలిపారు. నాట్ రామయ్యా ..వస్తావయ్యా. బై.లవ్ యు ఆల్ అంటూ షారూఖ్ పేర్కొన్నారు.

# ఈ విజయం కాన్ఫిడెన్స్ ఇచ్చింది

## -'బెదురులంక 2012' సక్సెస్‌మీట్‌లో హీరో కార్తికేయ

యువ హీరో కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేనినిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం మంచి స్పందన అందుకుంది.. ఈ సందర్భంగా యూనిట్ శనివారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. హీరో కార్తికేయ మాట్లాడుతూ, మనం అనుకున్న సినిమా హిట్ అయినపుడు, సినిమాలు వస్తాయి, మంచి కథలు వస్తాయన్నారు. అవి పక్కన పెడితే బెదురులంక 2012 విజయం జీవితంలో నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చిందన్నారు. ఈకథ విన్న తొలిరోజు నుంచి ఏది అయితే కథలో వర్కవుట్ అవు



తుంది? ప్రేక్షకులకు నచ్చుతుంది? అనుకున్నానో..వాటికి మంచిపేరు వచ్చిందన్నారు. సెకండాఫ్ అంతా నవ్వుతూ ఉన్నామని,చివరి 45 నిముషాలు నవ్వుతూనే ఉన్నామని ముక్తకంఠంతో అందరూ చెబుతున్నారని అన్నారు. కొత్త ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరించినపుడు మనం తీసుకునే నిర్ణయాలపై మనకు కాన్ఫిడెన్స్ వస్తుందనానరు. నాకు ఎంతో సపోర్ట్‌చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్ అన్నారు. బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావటం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, ఈ విజయం వెనుక టెక్నీషియన్లు కూడ ఉన్నారన్నారు.. వాళ్లకూ థాంక్స్ అన్నారు. మా సినిమా ఇంకా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో ఆటో రామ్‌ప్రసాద్,నటుడు రాజ్‌కుమార్ కసిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత దుర్గాతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# నా కెరీర్‌లో ఇలాంటి గొప్ప సినిమా చేయలేదు

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ చంద్రముఖి2.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో అలరించనున్నారు.. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈసినిమాను నిర్మిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా చంద్రముఖి2 సినిమాను సెప్టెంబర్ 15న

## 'చంద్రముఖి 2' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్

విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, తన ప్రతిసినిమా కార్యక్రమంలో డాన్స్‌చేసే వికలాంగుల గురించి ఆయన ముందుగా మాట్లాడారు. ఈసందర్భంగా లారెన్స్ నిర్వహిస్తున్న చారిటీ సంస్థకు నిర్మాత సుభాస్కరన్ రూ.కోటి విరాళం ప్రకటించారు.. దీనిపై లారెన్స్ స్పందించారు.. సుభాస్కరన్‌గారు చూడటానికి సీరియస్‌గా కన్పిస్తారు కానీ, చిన్నపిల్లాడి మనస్తత్వం ఆయనది అని అన్నారు. ప్రతిఒక్కరినీ ప్రేమగా పలకరిస్తారని అన్నారు. ఎంతో పెద్ద మనసుతో చారిటీకి రూ.కోటి విరాళం అందించారని తెలిపారు. కంగనా రనౌత్ మాట్లాడుతూ, నేను నటిగా కెరీర్ స్టార్ట్ చేసి ఇన్నేళ్లలో చంద్రముఖి 2 లాంటి గొప్ప



సినిమా చేయలేదన్నారు. అసలు నాకు అవకాశం కావాలని ఎవరినీ అడగలేదని, తొలిసారి డైరెక్టర్ వాసుగారినే అడిగానని అన్నారు. ఈసినిమాలో వాసుగారు నా పాత్రతోపాటు ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఇస్తూ ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. ఈసినిమా క్రెడిట్ అంతా ఆయనకే దక్కుతుందన్నారు. లారెన్స్ మాస్టర్ కూడ చాలా మందికి పెద్ద ఇన్స్‌పిరేషన్ అన్నా రు. ఎంతో మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. ఈచిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పి.వాసు, ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి, కమెడియన్ వడివేలు తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా ఆస్కార్, జాతీయ అవార్డుల విజేత ఎంఎం కీరవాణిని లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఘనంగా సత్కరించారు.



లేటెస్ట్ ఫొటోషూట్: రకుల్‌ప్రీత్‌సింగ్

# 'సికాడా' ఫస్ట్‌లుక్ పోస్టర్

తెలుగులో ప్రస్తుతం పాన్‌ఇండియన్ ప్రాజెక్టులు రూపొందుతున్నాయి. ఈ క్రమంలోనే అందరినీ ఓ కొత్త కాన్సెప్ట్‌తో పలకరించేందుకు సికాడా అనే చిత్రం రాబోతోంది. ఒకే టైటిల్, ఒకే కథ, 4 విభిన్న భాషలు, 24 విభిన్న ట్యూన్స్‌తో రాబోతునన ఈ మూవీ విడుదలకు ముందు సంచలనాలు సృష్టించేలా కన్పిస్తోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శఖుడు చందూ మొండేటి, యంగ్ హీరో సోహెల్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈఫస్ట్‌లుక్ పోస్టర్,




నటీనటుల లుక్స్, గెటప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.. సికాడా యూనిట్‌లో అంతా కొత్తవారే.. శ్రీజిత్ ఎడవనా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. తీర్నా ఫిల్మ్స్ అండ్ ఎంటంటైన్‌మెంట్స్ బ్యానర్‌పై వందనా మీనన్, గోపకుమార్ .పి నిర్మిస్తున్న ఈచిత్రంలో రజిత్ సిఆర్, గాయత్రి మయూర, జైస్ జోస్ ప్రధానపాత్రలు పోషించారు. ఈచిత్రం షూటింగ్ బెంగళూరు, అట్టపాడి, వాగమోన్, కొచ్చి తదితర ప్రాంతాల్లో జరిగింది.. తెలుగు భాషలోనే కాకుండా కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో కూడ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. శ్రీజిత్ ఎడవనా సంగీత దర్శకుడిగా పలు చిత్రాలకు పనిచేశారు. ఇపుడు సికాడాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈసినిమా పాటలకు రవితేజ అమరనారాయణ అద్భుతమైన సాహిత్యం అందించారు. త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# మంచి సందేశంతోపాటు కమర్షియల్ ఎలిమెంట్స్:

## -'ఓటు' టీజర్ లాంచ్‌లో యూనిట్ సభ్యులు

హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ఓటు.. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. మనదేశంలో కుల, మత ప్రాంతీయ అభిప్రాయబేధాలు లేకుండా జరుపుకునే ఏకైక పండుగ. ఎన్నికల పండుగ.. అనే డైలాగ్‌తో టీజర్ మొదలై ఆద్యంతం ఆకట్టుకుంది.. టీజర్‌లోపొలిటికల్ ఎలిమెంట్స్‌తోపాటు ఫ్యామిలీ, లవ్ ఎమోషన్స్ కూడ అలరించాయి... టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హృతిక్ శౌర్య మాట్లాడారు.. దర్శకుడు రవిగారు నాపై నమ్మకం పెట్టారన్నారు. ఆయనకు



కృతజ్ఞతలు అన్నారు. చాలా ముఖ్యమైన కథ అన్నారు. గోపరాజుగారు ఇందులో ముఖ్యపాత్ర చేయటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు. తన్వి చాలా బ్యూటిఫుల్‌గా నటించిందన్నారు. సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ, వరుణ్‌తేజ్ తర్వాత అంత పెద్ద హైట్ ఉన్న హీరో ఇంకెవరూ రారేమో అనుకున్నపుడు హృతిక్ శౌర్య వచ్చారన్నారు (నవ్వుతూ). తన ఎత్తుకు తగ్గట్టు హైట్స్‌కు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమా ద్వారా సమాజానికి ఇచ్చే సందేశం ఏంటో టైటిల్‌లోనే తెలుస్తుందన్నారు. ఓటుకు డబ్బులు అడుక్కునే స్థాయికి దిగజారిపోయే పరిస్థితి ఉన్న సమాజానికి వెన్నుతట్టి లేపాల్సి అవసరం ఉందన్నారు. అందుకు ఇలాంటి సినిమాలు రావాలన్నారు. ఇలాంటి సినిమాను నిర్మించిన యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు పాటలు చక్కగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ తన్వి మాట్లాడారు.

# 'హలో బేబీ' మూవీ ప్రారంభం

ఎస్ కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాండ్రేగుల ఆదినారాయణనిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం7 చిత్రం హలోబేబీ... ఈచిత్రం ప్రారంభోత్సవం ప్రముఖ దర్శకుడు యాదవకుమార్ క్లాప్‌తో శనివారం ప్రారంభమైంది.. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో అరోరాశ్రీ హీరోయిన్‌గా ప్రముఖ పాత్రలోనటిస్తోంది. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇప్పటికీ ఆరు చిత్రాలు నిర్మించామని అననఆనరు. డిస్ట్రిబ్యూటర్‌గా అనేక చిత్రాలను రిలీజ్ చేశానని



తెలిపారు. ఇది నా బ్యానర్‌లో వస్తున్న ఏడవ సినిమా అన్నారు. దర్శకుడిగా రాంగోపాల్ రత్నంను వెండితెరకు పరిచయం చేస్తున్నానని అన్నారు. ఈచిత్రం కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదన్నారు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉన్నానని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ అన్నారు. ఈసినిమాలో నటిస్తున్న హీరోయిన్ ఆరోరాశ్రీ కి మంచి పేరు వస్తుందన్నారు. ఇలాంటి కథతో చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టటం ఆనందంగా ఉందన్నారు. ఈ కథ వినగానే కచ్చితంగా చేయాలనే సంకల్పంతోఓ ఈసినిమాను కసితో చేస్తున్నానని తెలిపారు. హీరోయిన్ ఆరోరాశ్రీ మాట్లాడుతూ, ఇలాంటి ఛాలెంజింగ్ క్యారెక్టర్‌తో ముందుకు వెళ్లటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది విభిన్నమైన కథ అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత, దర్శకులకు థాంక్స్ అన్నారు.



# చల్లని వేళ పోషకాలు!

**చల్లని వర్షానికి వేడివేడిగా మిరపకాయ బజ్జీ, పునుగులు, పకోడి తింటోంటే ఆ మజానే వేరు కదూ! బరువు, డైట్ అంటూ ఎక్కలేసుకొని తినే మనం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. వీటిని ప్రయత్నిస్తే సరిపోతుంది.**

- ఈ కాలంలో మొక్కజొన్న కంకులు బాగా దొరకుతాయి. వాటిని తెచ్చేసుకోండి. చక్కగా కాల్చి కాస్త నిమ్మరసం, ఉప్పు, కారం చేర్చి తింటే సరి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి, మెగ్నీషియం వంటి న్యూట్రియంట్లు అందుతాయి.
- వేడి, వేడి సమోసా, కప్పు అల్లంటీ.. ఇంతకంటే సాయంకాల వేళ ఇంకేం కావాలి చెప్పండి. నూనెలో బాగా వేగిన సమోసాతో కెలోరీల సమస్య కదా! అచ్చంగా బంగాళదుంపతో కాకుండా క్యారెట్, బఠాణీ, బీట్‌రూట్‌లను చిన్న ముక్కలుగా కోసి ఉడికించండి. వాటికి సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో ముక్కలు, ఉప్పు కారం చేర్చి సమోసాలా వత్తుకోండి. పైన పలుచని పొరలా నూనె రాసి, అవెన్‌లో పెట్టే సరి. లేదా ఎయిర్ ఫ్రయర్‌లో ప్రయత్నించినా మంచిదే కెలొరీలు తగ్గుతూనే పోషకాలూ అందుతాయి.
- ఉడికించిన స్వీట్‌కార్న్ గింజలకు సన్నగా తరిగిన ఉల్లిపాయ, టొమాటో, కీర ముక్కలను చేర్చాలి. కాస్త ఉప్పు, నిమ్మరసం, మిరియాల పొడి కలిపి తినండి. విటమిన్లు, ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లతో కూడిన తక్కువ కెలోరీ స్నాక్ ఇది.
- శనగలు, పెసలు,బీన్స్, నచ్చిన వాటిని నానబెట్టి మొలకెత్తించాలి. లేదా రెండు మూడు రకాల ఉడికించుకోవాలి. వీటిలో ఉడికించిన పల్లీలు , టొమాటో, కీర ముక్కలు ఉప్పు, మిరియాలపడి చేర్చి తింటే సరి. జీర్ణప్రక్రియను సులభతరం చేస్తూనే శరీరాన్నీ ఉల్లాసంగా మారుస్తాయి.
- అటుకులను దోరగా వేయించి.. ఉప్పు, కారం, పల్లీలు చేర్చి తినండి. దీని ద్వారా ఫైబర్‌తోపాటు కార్బొహైడ్రేట్లు మెండుగా శరీరానికి అందుతాయి. పసుపు, కరివేపాకునూ చేర్చుకుంటే రుచితోపాటు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలతో శరీరానికీ ఆరోగ్యం.
- గుప్పెడు పల్లీలకు కొద్ది మొత్తంలో బాదం, జీడిపప్పు కలిపి వేయించాలి. జీలకర్ర, పసుపు, దాల్చినచెక్క పొడులతోపాటుకాస్త ఉప్పు కలిపి తింటే సిర. రుచికి రుచి.. ఇంకా ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు ప్రొటీన్, మినరల్స్ అందుతాయి. ❑

# చంద్రయానంలో మన మగువలు

**అల్లంత దూరాన ఉన్న జాబిలమ్మను చూసి మురిసి పోతుంటాం. చందమామ రావె.. జాబిల్లిరావె.. అని పాడుతూ పిల్లలకు గోరుముద్దలు తినిపిస్తాం. ఇలా చూసి మురిసిపోవడం కాదు. జాబిల్లిపైకి అడుగుపెట్టే మార్గాన్ని సుగమనం చేయడంలో కీలక పాత్ర పోషించారు కొందరు మహిళలు. ఇందుకు చంద్రయాన్-3 ప్రయోగమే ప్రత్యక్ష ఉదాహరణ. ఈ ప్రాజెక్ట్‌లో తెర పైకి కనిపించే మహిళా సైంటిస్టులు తక్కువ అయినా.. తెర వెనుక ప్రయోగం కోసం సుమారు 54 మంది మహిళా ఇంజినీర్లు/సైంటిస్టులు నేరుగా పనిచేసినట్లు ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన నేపథ్యంలో.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగమైన కొందరు కీలక మహిళా సైంటిస్టుల గురించి తెలుసుకుందాం.**

**చిన్ననాటి కల: రీతూ కరిధాల్.**
అంతరిక్ష రంగంలో చేరాలనే తన చిన్ననాటి కలను సాకారం చేసుకొని తనదైన పనితనంతో రాకెట్ ఉమన్ ఆఫ్ ఇండియాగా పేరు



తెచ్చుకున్నారు రీతూ కరిధాల్. ప్రస్తుతం విజయవంతమైన చంద్రయాన్-3 ప్రయోగానికి మిషన్ డైరెక్టర్‌గా వ్యవహరించిన రీతూ.. దీని కమాండింగ్ బాధ్యతల్నీ నిర్వర్తించారు. ఈ ప్రయోగంలో పాలుపంచుకున్న కీలక శాస్త్రవేత్తల బృందంలో రీతూ ఒక్కరే మహిళ కావడం విశేషం.
లక్నో యూనివర్సిటీ నుంచి భౌతిక శాస్త్రంలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన ఆమె. బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఎంటెక్ చేశారు. లక్నోలో పుట్టిపెరిగిన ఆమె చిన్నతనంలో నక్షత్రాలను, చంద్రుడిని చూస్తూ ఎప్పటికైనా వాటిపై పరిశోధనలు చేయాలని, అంతరిక్షం వెనకున్న గుట్టును బయటపెట్టాలని కలలు కనేవారట. అయితే ఆమె చదువుకునే రోజుల్లో ఇప్పుడున్నట్లుగా కోచింగ్ ఇనిస్టూట్స్, ట్యూషన్స్, వంటి సదుపాయాలు లేవట! అయినా ఇంతలా రాణించడానికి గల కారణమేంటని అడిగితే స్వీయ ప్రేరణ అంటారామె. ప్రతిక్షణం తనని తాను ప్రోత్సహించుకుంటూ చదువులో రాణించానంటారు రీతూ. 1997లో ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజినీర్‌గా విధుల్లో చేరిన ఆమె.. మార్స్ ఆర్బిటాల్ మిషన్ (మామ్) మంగళ్‌యాన్.. వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు డిప్యూటీ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ రెండు ప్రాజెక్టులు విసయవంతం అవడంతో రీతూ పోషించిన పాత్ర అసాధారణం అని చెప్పుకోవాలి. ఇక 2019లో చేపట్టిన చంద్రయాన్-2 ప్రాజెక్ట్‌కి కూడా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇలా నిరంతరాయంగా తన విధుల్లో బిజీగా ఉన్నప్పుటికీ తన ఇద్దరు పిల్లలు బాధ్యతను సైతం చక్కని నిర్వర్తిస్తూ నేటి మహిళలకు వర్క్-లైఫ్ బ్యాలన్స్ పాఠాలు నేర్పుతున్నారు రీతూ. తన పనితనానికి గుర్తింపుగా 2007లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా 'ఇస్రో యంగ్ సైంటిస్ట్ అవార్డు' అందు కున్నారు. అలాగే తన నాయకత్వం లో విజయవంత మైన 'మామ్' ప్రాజెక్ట్ గురించి టెడ్, టెడెక్స్.. వంటి వేదికలపై కూడా తన గళాన్ని వినిపించారీ మహిళా సైంటిస్ట్.

**ఐదు ఉపగ్రహాల తయారీలో... కల్పన** అంతరిక్ష రంగంలో పని చేయాలన్న లక్ష్యాన్ని చిన్న వయసులోనే నిర్దేశించుకున్నారు చిత్తూరుకు చెందిన కల్పన కాళహస్తి, చెన్నైలో బిటెక్ ఈసిఇ చదివిన



ఆమె. 2000 ఇస్రోలో శాస్త్రవేత్తగా విధుల్లో చేరారు. ఆమె తండ్రి మద్రాసు హైకోర్టులో ఉద్యోగి. తల్లి గృహిణి. మొదట శ్రీహరికోటలో ఐదేళ్లపాటు విధులు నిర్వర్తించిన కల్ప.. 2005లో బదిలీపై బెంగళూరులోని ఉపగ్రహ కేంద్రానికి వెళ్లారు. అక్కడే ఐదు ఉపగ్రహాల రూపకల్పనలో పాలుపంచుకున్నారు. తాజాగా విజయవంత మైన చంద్రయాన్-3 ప్రాజెక్ట్‌కు అసోసియేట్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఆమె.. చంద్రయాన్-2 ప్రాజెక్టులోనూ కీలక పాత్ర పోషించారు.

**ప్రతిభలో అందలమెక్కి....** గత కొన్నేళ్లుగా ఇస్రోలో సీనియర్ సైంటిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు మంగళూరు వాసి సుమన వాకే. అంతరిక్ష రంగంలో మగవాళ్లే ఎక్కువగా కనిపించే తరుణంలతో తాను తన కెరీర్‌ను ఇదే రంగంలో కొనసాగించా లని నిర్ణయించుకున్నారామె. పాఠశాల దశ నుంచే ప్రతిభ గల విద్యార్థినిగా పేరు




తెచ్చుకున్న సుమన. కెనరా ప్రి-గ్రాడ్యు యేషన్ కాలేజీలో చదువుకున్నారు. ఇస్రోలో తన సుదీర్ఘ కెరీర్‌లో భాగంగా.. పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో భాగమైన ఆమె.. తాజా గా చంద్ర యాన్-3 విజయవంత మవడంలో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ ప్రయోగ విజయాన్ని అందులో సుమన పాత్రను మంగళూరు ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటూ ఆమెను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు.

**కాఫీ వ్యాపారి కూతురు .... నందిని** అందరిలా కాకుండా అరుదైన రంగాల్ని ఎంచుకోవాలని. ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని ఆరాటపడుతుంటారు కొందరు మహిళలు. అయితే అందుకు తపనే కాదు. పట్టుదలా కావాలి. ఇలా పట్టు వీడకుండా తన అంతరిక్ష కలను సాకారం చేసుకున్నారు కర్ణాటకలోని తుప్పూరు గ్రామానికి చెందిన మహిళా శాస్త్రవేత్త డాక్టర్ కె.నందిని. ఆమె తండ్రి కేశమమూర్తి కాఫీ వ్యాపారం చేస్తుంటారు. తల్లి మంగళ గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పై చదువులు చదివిన నందిని.. పిహెచ్‌డి పూర్తిచేశాక బెంగళూరు ఇస్రోలో విధుల్లో చేరారు. గత ఎనిమిదేళ్లుగా అక్కడే శాస్త్రవేత్తగా బాధ్యతలు నిర్వర్తిస్తోన్న ఆమె. తాజాగా విజయవంతమైన చంద్రయాన్-3 సైంటిస్టుల బృందంలో ఒకరు. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియలోనూ కీలకంగా వ్యవహరించిన నందిని.. మూడేళ్ల క్రితం చేపట్టిన 'చంద్రయాన్-2' ప్రయోగంలోనూ ముఖ్య భూమిక పోషించారు.
వివిధ విభాగాల్లో మొత్తం 54 మంది మహిళలు చంద్రయాన్-3 ప్రాజెక్టు రూపకల్పనలో నేరుగా పాలుపంచుకున్నారు. వివిధ వ్యవస్థలకు డిప్యూటీ డైరెక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలుగా వీరు సేవలందించారు. వీరిలో చాలామంది చంద్రయాన్-2కీ పనిచేశారు. దాని వైఫల్యాన్ని తట్టుకొని పట్టుదలతో చంద్రయాన్-3 కోసం శ్రమించారు. అది విజయం సాధించగానే పసిపిల్లల్లా కేరింతలు కొట్టారు. ఈ విజయంలో వీరి కృషికి ప్రధాని మోదీ నుంచి ప్రశంసలూ దక్కాయి.

## చెలి చిట్కా

# తల పలుచనవుతోందా..

**ఎంతో ప్రేమగా చూసుకునే కురులు రాలుతోంటే మనసుకి చాలా బాధేస్తుంది కదూ! వాతావరణ మార్పులు, అప్పుడప్పుడు పలక రించే అనారోగ్యాలు, మారుతున్న జీవనశైలి.. ప్రభావాలన్నీ పడేది మరి దానిపైనే. బయట పడాలా.. ఈ చిట్కాలు పాటిస్తే సరి.**



- అప్పుడే తీసిన తాజా కలబంద గుజ్జును జుట్టుకి పట్టించాలి. గంటయ్యాక గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే సరి. మాడు పొడిబారడం, చుండ్రు, ఇన్ఫెక్షన్లు కురులు రాలడానికి కారణమవుతోంటే.. ఆ సమస్యలన్నింటినీ ఇది దూరం చేస్తుంది. కుదుళ్లను బలంగా మార్చి జుట్టు ఆరోగ్యంగా పెరిగేలా చేయడమే కాదు..చిక్కులు పడనివ్వదు.
- ఒక పెద్ద ఉల్లిపాయను మిక్సీ పట్టి, రసం వడకట్టాలి. ఆపై దాన్ని మాడుకి పట్టించి, పావుగంటయ్యాక గోరువెచ్చని నీటితో తల స్నానం చేయండి. దీనిలో ఉండే సల్ఫర్ కుదుల్లను ఆరోగ్యవంతం చేసి, కురులు వేగంగా పెరిగేలా సయాపడుతుంది.
- మనసును ఇట్టే మార్చేయగల శక్తి ఉన్న ఎసెన్షియల్ నూనెలు జుట్టు పెరుగుదలలోనూ సాయపడతాయి. రోజ్‌మెరీ, లావెండర్, పెప్పర్‌మింట్‌ల్లో నచ్చిన దాన్ని ఎంచుకొని గోరువెచ్చని కొబ్బరినూనెలో కొన్ని చుక్కలు కలిపి తలకు పట్టించండి. గంటయ్యాక తలస్నానం చేస్తే చాలు. వీటిల్లోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మాడుని ఆరోగ్యంగా ఉంచుతాయి.
- వీటితోపాటు తరచూ తలను మర్దనా చేయడం, మృదువుగా దువ్వడం వంటివి చేయాలి. ఒత్తిడి హీటింగ్ ట్రీట్‌మెంట్లు, రసాయన ఉత్పత్తులకు దూరంగా ఉంటే కురులు రాలడం తగ్గుతుంది. అయితే పైపై పూతలే కాదు. లోపల్నుంచీ పోషణ కావాలి. అందుకుగానూ ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యమివ్వాలి. ❑

కళ్ల కింద నలుపు పోవాలంటే
గులాబీ నీళ్లలో నలుపు దనాన్ని తగ్గించే గుణాలున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మపు కణాలను గట్టిగా ఉంచడమే కాక, చర్మానికి నిగారింపునూ ఇస్తాయి. అందుకే రోజూ గులాబీ నీళ్ల కళ్ల చుట్టూ రాస్తూ ఉండాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తే సరిపోతుంది. ❑

# తియ్యటి హల్వా రుచులు

**స్వీట్లెన్ని ఉన్నా.. ఇలా నోట్లో వేసుకోగానే అలా కరిగిపోయే హల్వా ప్రత్యేకతే వేరు. కొంచెం తినగానే.. మరి కొంచెం కావాలనకుండా ఉండలేరు. నోరూరించే హల్వా రుచితోపాటు శరీరానికి అవసరమైన వేడినీ అందిస్తుంది మరి ఆ రుచికి తెలుసుకుందాం...**

## గాజర్ హల్వా....



కావాల్సినవి : క్యారెట్లు- అరకేజీ, ఫుల్‌ఫ్యాట్ మిల్క్-అర లీటరు, నెయ్యి-టేబుల్‌స్పూన్, పంచదార-150 గ్రా.. డ్రైఫ్రూట్స్ తరుము (జీడిపప్పు- బాదం, పిస్తా)- పావుకప్పు, యాలకుల పొడి - చిటికెడు.

**తయారీ :** క్యారెట్లను బాగా కడిగి తొక్క తీసి, తురిమి పక్కన పెట్టుకోవాలి. మందపాటి కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి డ్రైఫ్రైట్స్ వేయించి పక్కన పెట్టుకోవాలి. దీంట్లోనే క్యారెట్ తురుము వేసి తక్కువ మంట మీద వేయించాలి. గిన్నెలో పాలు పోసి తక్కువ మంట మీద పాలను మరిగించాలి. క్యారెట్ తురుములో పంచదార వేసి ఉడికించాలి. పంచదార పూర్తి కరిగి మిశ్రమం గట్టిపడేంత వరకు ఉడికించాలి. పాలను సగం అయ్యేంతవరకు మరిగించి వాటిని క్యారెట్ తురుములో పోసి. ఈ మిశ్రమాన్ని తక్కువ మంట మీద గట్టిపడేంతవరకు ఉడికించాలి. చివరగా యాలకులపొడి, డ్రైఫ్రైట్స్ వేసి దించేయాలి.

## ఖర్జూరంతో..



కావాల్సినవి : ఖర్జూరాలు-పావుకేజీ, పాలు-కప్పు, పంచదార-రెండు టేబుల్‌స్పూన్లు, నెయ్యి-టేబుల్‌స్పూన్, డ్రైఫ్రూట్స్ తురుము-రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ :** ఖర్జూరాల్లోని గింజలను తీసి పాలు పోసుకని మెత్తని పేస్టులా చేయాలి. కడాయిలో నెయ్యి వేడిచేసి డ్రైఫ్రైట్స్ తురుము వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. దీంట్లోనే ఖర్జూరం పేస్టు వేసి గరిటెతో కలుపుతూ వేయించాలి. పంచదార, యాలకుల పొడి, పాలు పోసి ఉడికించాలి. పంచదార బదులు బెల్లం లేదా తేనె వాడొచ్చు. మిశ్రమం ఉడికి దగ్గరపడిన తర్వాత వేయించిన డ్రైఫ్రైట్స్ వేసి దించేయాలి. చివరగా యాలకుల పొడి వేయాలి.

## పెసరపప్పు హల్వా..



కావాల్సినవి : పెసరపప్పు, పంచదార-కప్పు చొప్పున, నెయ్యి-ముప్పావు కప్పు, పాలు-అరలీటరు, యాకుల పొడి-చిటికెడు, కిస్‌మిస్ జీడిపప్పు, బాదం తురుము- రెండు టేబుల్‌స్పూన్‌ల చొప్పున.

**తయారీ :** పెసరపప్పును తక్కువ మంట మీద దొరగా వేయించి చల్లార్చాలి. దీన్ని మిక్సీ జార్‌లో వేసి రవ్వలా చేయాలి. కడాయిలో నెయ్యి వేడిచేసి డ్రైఫ్రైట్స్ వేయించి పక్కన పెట్టుకోవాలి. దీంట్లో పెసరపప్పు రవ్వ వేసి తక్కువ మంట వేయించాలి. పాలు పోసి ఉండల్లేకుండా గరిటతో కలుపుతూ ఉడికించాలి. మెత్తగా ఉడికిన తర్వాత పంచదార వేసి బాగా దగ్గరపడేంత వరకు ఉంచాలి. యాలకుల పొడి వేసి బాగా కలిపి చివరగా డ్రైఫ్రైట్స్ వేయాలి. ఇది నాలుగైదు రోజులపాటు నిల్వ ఉంటుంది.

## బాదం హల్వా...



కావాల్సినవి : బాదం పేస్టు, పచ్చికోవా, పాలు-కప్పు చొప్పున, పంచదార- అరకప్పు, నెయ్యి-నాలుగు టేబుల్‌స్పూన్లు, యాలకుల పొడి-కొద్దిగా, డ్రైఫ్రూట్స్ తురుము-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** కడాయిలో నెయ్యి వేడిచేసి బాదం పేస్టు వేసి వేయించాలి. పాలు పోసి కలుపుతూ ఉడికించాలి. తర్వాత పంచదార వేయాలి. ఇప్పుడు కాస్త నెయ్యి, కోవా వేసి బాగా కలపాలి. మిశ్రమం దగ్గరకు వచ్చిన తర్వాత యాలకుల పొడి వేసి దించేయాలి. చివరగా డ్రైఫ్రైట్స్ తురుముతో అలకంరించాలి. ❑

## అంతర్వాణి

# శ్రమలో తోడుగా ఉండే దేవుడు..

'నా దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? నన్ను రక్షింపక నా ఆర్తధ్వని వినక నీవేల దూరముగా నున్నావు? నా దేవా, పగలు నేను మొఱ్ఱపెట్టుచున్నాను రాత్రివేళను నేను మౌనముగా నుండుట లేదు అయినను నీవు నా కుత్తరమియ్యకున్నావు' (కీర్తన 22:1,2) 'మా పితరులు నీయందు నమ్మిక యుంచిరి వారు నీయందు నమ్మిక యుంచగా నీవు వారిని రక్షించితివి. వారు నీకు మొఱ్ఱపెట్టి విడుదల నొందిరి నీయందు నమ్మిక యుంచి సిగ్గుపడకపోయిరి, నేను నరుడను కాను నేను పురుగును నరుల చేత నిందింపబడినవాడను ప్రజలచేత తృణీకరింపబడిన వాడను' (కీర్తన 22: 4,5,6). ఇది దావీదు యేసుక్రీస్తు మరణాన్ని గురించి ప్రవచించిన వాక్యం. ఇది దావీదు అనుభవం కూడా. ఇశ్రాయేలీయుల పట్ల దేవుడు చేసిన అద్భుతాలను, వారిని రక్షించిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ రాసిన కీర్తన ఇది. శ్రమలు, కష్టాలు, వేదనలు దావీదును వెంటాడినప్పుడు తన శత్రువులపై పగతీర్చుకొనలేదు కానీ, దేవుడికి ప్రార్థించాడు. దేవుడిపై తన విశ్వాసాన్ని వ్యక్తం



చేసుకుంటూ తనలో తానే కృంగిపోవడం ఈ వాక్యం ద్వారా మనం గ్రహించవచ్చు. చాలాసార్లు మనల్ని కూడా శ్రమలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. అయినా మనం అధైర్యపడకూడదు. భయపడడం మానవనైజం. బాధపడుతూ కృంగిపోవడం కూడా సహజంగా జరుగుతూనే ఉంటుంది. కానీ దేవుడిపై మనకున్న విశ్వాసాన్ని విడిచిపెట్టకూడదు. పట్టుదలతో కూడిన ప్రార్థనాజీవితం మనకు అవసరం. మన సమస్యలు, బాధల్ని ఇతరులకు పంచుకోవడం కంటే దేవుడి సన్నిధిలో విన్నవించుకోవడం మంచిది. తోటివిశ్వాసులు కొంతవరకు విని, మనపై ప్రేమతో ప్రార్థించేవారు కొందరు మాత్రమే. కానీ మనగురించి హేళన చేయవచ్చు, ఇతరులకు మన గురించి తక్కువ చేసి మాట్లాడవచ్చు. మనల్ని అర్థం చేసుకునేది, మనపై జాలిపడి, కరుణించేది, సాయం చేసేది యేసుక్రీస్తు మాత్రమే. కాబట్టి దావీదులా మనం కూడా దేవుడిపై ఆధారపడాలనే ఉద్దేశంతో దేవుడు ఈ వాక్యాలను బైబిల్‌లో మనకోసం లిఖించాడు. అందుకే దేవుడి వాక్యాన్ని ప్రతిరోజూ చదవాలి. యేసుక్రీస్తు నిన్నానేడు ఒక్కరీతిగా ఉన్నాడు. ఆయన మార్పులేని దేవుడు. యాకోబు దేవుడి నామమే మనల్ని జీవింపచేస్తుంది. మార్పులేని దేవుడికే దావీదు ప్రార్థించాడు. ఆయనపై అపారమైన విశ్వాసాన్ని ఉంచాడు. మనమూ దావీదులా దేవుడిపై విశ్వాసంతో శ్రమల్లో మనకు తోడైవుండే దేవుడికే విన్నవించుకుందాం. మనుషులు మనల్ని తృణీకరించవచ్చు, విసర్జించ వచ్చు. కానీ మనం విలువపెట్టి కొనబడిన దేవుడి సొత్తు అనే సత్యాన్ని మర్చిపోకుండా, సంతోషంతో దేవుడిని వెంబడిద్దాం.

-పి.వాణిపుష్ప

# షాంపూ వాడుతున్నారా..

షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య.. జుట్టు శుభ్రపడి పోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...



**చుండ్రు మాయం...**గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా...**
జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్టిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితిలోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన చంద్రయాన్-3




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి సంబంధించిన ఓ అరుదైన రికార్డునుచంద్రయాన్ 3 ప్రయోగం బ్రేక్ చేసింది. ఆగస్టు 23న భారత కృత్రిమ ఉపగ్రహం చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అయింది. చంద్రుడి దక్షిణ ధృవంపై కాలుమోపిన తొలి దేశంగా భారత్ సరికొత్త చరిత్ర లిఃంచింది. అయితే ఈ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో చేసిన ట్వీట్ ఇప్పుడు సరికొత్త రికార్డు నమోదు చేసింది. చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ 3 సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇస్రో చంద్రయాన్ 3 మిషన్ భారత్ నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. మీరుకూడా! చంద్రయాన్ 3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అయింది. కంగ్రాట్స్ ఇండియా అంటూ ట్వీట్ చేసింది. అయితే అతి తక్కువ సమయంలోనే ఈ ట్వీట్ అత్యధిక మిలియన్ల వ్యూస్‌తో పాటు అత్యధిక లైక్స్ సొంతం చేసుకుంది. భారత్‌లో అత్యధిక లైక్స్ అందుకున్న ట్వీట్‌గా చరిత్రకెక్కింది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ట్వీట్ రికార్డును చంద్రయాన్ 3 అధిగమించింది. టీ20 ప్రపంచకప్ 2022లో పాకిస్తాన్‌పై అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీ భారత్‌కు చిరస్మరణీయ విజయాన్నందించాడు. 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులతో అజేయంగా నిలిచిన కోహ్లీ క్రికెట్ చరిత్రలోనే కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్ అనంతరం స్పెషల్ విన్. వేల సంఖ్యలో వచ్చేసిన అభిమానులకు థాంక్యూ అంటూ విరాట్ కోహ్లీ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌కు 796 వేల లైక్స్ వచ్చాయి. భారత్‌లో అత్యధిక లైక్స్ రాబట్టిన ట్వీట్‌గా ఇది నిలిచిపోయింది. అయితే తాజాగా చంద్రయాన్ 3 ఈ రికార్డును బ్రేక్‌చేసింది. ఇస్రో చేసిన ట్వీట్‌కు 839.9 వేల లైక్స్ వచ్చాయి. యూట్యూబ్‌లో కూడా చంద్రయాన్ 3 సరికొత్త రికార్డును లిఖించింది. చంద్రయాన్ 3 ల్యాండ్ అవడాన్ని యూట్యూబ్‌లో 68 లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా వీక్షించారు. అంతకుముందు 2022 ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను 61 లక్షల మంది వీక్షించగా, ఆ రికార్డును ఇస్రో చంద్రయాన్ 3 బ్రేక్ చేసేసింది.



## డైట్‌లో ఉన్నదెవరో చెప్పండి..

### ధోనీ వీడియో వైరల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కెప్టెన్ కూల్ మహేంద్రసింగ్ ధోనీకి సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తి ప్రదర్శిస్తారు. ఆయనకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ధోనీ నేతృత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ ఐదుయో ఐపిఎల్ టైటిల్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహీ జిమ్‌లో చేసుకున్న పార్టీకి సంబంధించిన వీడియో వైరలైంది. దీనిలో జిమ్ సభ్యులతో కలిసి ధోనీ కేక్ కట్ చేసుకున్నారు. ఉండండి నేను కేక్ పెడతా. అయితే మీలో ఎవరు డైట్‌లో ఉన్నారు? ఎవరు కేక్ తింటారో ముందు నాకు చెప్పండి అని ధోనీ మాటలు వినిపించాయి. ఆ వీడియో వైరల్‌గా మారడంతో అభిమానులు కామెంట్లతో స్పందించారు. ధోనీ నవ్ రోలెక్స్‌లా కనిపిస్తున్నారు. మీ జట్టు ఇలాంటి ట్రోఫీలు ఎన్నో గెలవాలి. మీరు చాలా మంచి వ్యక్తి అంటూ కామెంట్లు గుప్పించారు.

## ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై సందేహాలుంటే ప్రపంచకప్‌కు ఎంపిక చేయొద్దు: కపిల్ దేవ్

**ముంబయి, ఆగస్టు 26:** ఆగస్టు 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌కు టీమిండియా జట్టును ఇటీవల ప్రకటించారు. గాయాల కారణంగా కొన్ని నెలల నుంచి ఆటకు దూరంగా ఉన్న కెఎల్‌రాహుల్ శ్రేయస్ అయ్యర్‌లు ఆసియా కప్‌జట్టులో చోటు దక్కించుకున్నారు. అయ్యర్ పూర్తిస్థాయిలో కోలుకున్నప్పటికీ కెఎల్ రాహుల్ ఇంకా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. ఆసియా కప్‌లో అతడు మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశాలు తక్కువేనని చెప్పాడు. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ మాట్లాడాడు. ఆసియా కప్‌కు శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ ఎంపిక సరైందే అని, ప్రపంచకప్‌కు ముందు ప్రతి ఆటగాడి ఫిట్‌నెస్‌ను పరీక్షించాలన్నాడు. ప్లేయర్స్ ఫిట్‌నస్‌ను తెలుసుకోవడానికి ఆసియా కప్ సరైన వేదిక అని పేర్కొన్నాడు. ప్రతి ఆటగాడిని టెస్ట్ చేయాలి. మరికొన్ని రోజుల్లో ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇప్పటికీ మీరు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వరా? వారు ప్రపంచకప్‌కు వెళ్లి గాయపడితే జట్టు మొత్తం ఇబ్బంది పడుతుంది. ఆసియా కప్‌లో ఆటగాళ్లకు అవకాశం ఇస్తే కాస్త లయను అందుకుంటారు. దురదృష్టవశాత్తు ప్రపంచకప్ సమయంలో ఆటగాళ్లు మళ్లీ గాయపడితే జట్టులో చోటు దక్కని ఆటగాళ్లకు అన్యాయం జరుగుతుంది. గాయపడి తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. వారు ఫిట్‌గా ఉంటే ప్రపంచకప్‌లో ఆడొచ్చు. మనదేశంలో ప్రతిభకు కొదువలేదు. గాయపడిన ఆటగాళ్లు ఫిట్‌గా లేకుంటే ప్రపంచకప్ జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచకప్ కోసం జట్టును రూపొందించడానికి ఆసియా కప్ రూపంలో అద్భుతమైన అవకాశం దొరికింది. తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు రాణించాలని కోరుకుంటున్నా. వారి ఫిట్‌నెస్‌పై ఏవైనా సందేహాలుంటే పక్కన పెట్టేయండి. ఆసియా కప్‌లో మీరు వారికి అవకాశం ఇవ్వకపోతే అది ఆటగాళ్లకే కాకుండా సెలెక్టర్లకు అన్యాయం చేసినట్లవుతుంది. ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మనం బెస్ట్, ఫిట్టెస్ట్ టీమ్ ఎంచుకోవాలి అని కపిల్ దేవ్ సూచించారు.

## '3 డీ' ప్లేయర్ ఎక్కడ?

### వరల్డ్‌కప్ జట్టు ప్రకటించిన మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌పై ట్రోలింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత్ వేదికగా మరో 40 రోజుల్లో వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఆసియా కప్‌పై దృష్టిపెట్టిన టీమిండియా యాజమాన్యం వరల్డ్ కప్ కోసం జట్టును సెప్టెంబర్ 4 లోగా ప్రకటించే అవకాశం ఉంది. కొంతమంది భారత మాజీలు అలోగా తమ అంచనాలతో కూడిన జట్టును ప్రకటిస్తున్నారు. మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ, మాజీ కోచ్ సంజయ్ బంగర్ ఇప్పటికే తమ అంచనా జట్టును వెల్లడించారు. భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించారు. అయితే ఎమ్మెస్కే ప్రసాద్‌పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. దీనికి కారణం' 3 డీ' ప్లేయర్ ట్యాగ్. 2019 ప్రపంచకప్ సమయంలో ఎమ్మెస్కే ప్రసాద్ టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌ని ఎమ్మెస్కే ప్రసాద్ 3 డీ ప్లేయర్‌గా అభివర్ణించి ప్రపంచకప్ జట్టులోకి తీసుకున్నారు. అంబటి రాయుడిని మాత్రం సెలెక్టర్లు జట్టుకు ఎంపిక చేయలేదు. దీంతో రాయుడు బహిరంగంగానే సెలెక్టర్లపై విమర్శలు గుప్పించాడు. ప్రస్తుతం ఎమ్మెస్కే ప్రసాద్ 2023 ప్రపంచకప్ కోసం జట్టు ప్రకటించడంతో నెటిజన్లు ఆయన్ని ట్రోల్ చేస్తున్నారు. మీ జట్టులో 3 డీ ప్లేయర్ ఎవరు? మీరు 3 డీ ప్లేయర్ని మరిచిపోయారు. విజయ్ శంకర్ ఎక్కడికి వెళ్లాడు? అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎమ్మెస్కే ప్రసాద్ తన జట్టులో తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు చోటు కల్పించలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే చాలాకాలంగా వన్డే క్రికెట్‌కు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌ను తన జట్టులోకి తీసుకున్నారు. రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, కెఎల్ రాహుల్, రవీంద్రజడేజా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ కిషన్, కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమి, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## వరల్డ్‌కప్ టికెట్లకు పోటెత్తిన ఫ్యాన్స్

### మొదటి రోజే మొరాయించిన యాప్, వెబ్‌సైట్




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత గడ్డపై 12 ఏళ్ల తరువాత వన్డే వరల్డ్‌కప్ జరుగబోతోంది. ఈ మెగా టోర్నీ కోసం ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదుర చూస్తున్నారు. దీనికి తోడు నిన్నటితో ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు మొదలవడంతో దేశమంతా సందడి నెలకొంది. టికెట్ల కోసం అభిమానులు మొదటిరోజే యాప్, వెబ్‌సైట్‌కు పోటెత్తారు. దాంతో సుమారు 35 నిమిషాల నుంచి 40 నిమిషాల పాటు యాప్, వెబ్‌సైట్ పనిచేయలేదు. మ్యాచ్ టికెట్లు దక్కుతాయో లేదో అనే ఆందోళన చెందారు. అయితే ఆ తర్వాత యధావిధిగా టికెట్ల అమ్మకాలు కొనసాగాయి. ఇప్పుడే ఇలా ఉంటే టీమిండియా మ్యాచ్ టికెట్ల అమ్మకం సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో అని కొందరు వాపోతున్నారు. నిన్నరాత్రి బుక్‌మైషో లో వరల్డ్ కప్ టికెట్లు అందుబాటులో ఉంచారు. దాంతో అభిమానులు వేల సంఖ్యలో టికెట్ల కోసం ప్రయత్నించారు. అమ్మకం ప్రారంభమైన 8 నిమిషాలకే యాప్ క్రాష్ అయింది. వెబ్‌సైట్, యాప్ క్రాష్ అవకుండా ఉండడం కోసం ప్రపంచకప్ టికెట్లను విడతల వారీగా అమ్మాని ఐసిసి నిర్ణయించింది. అయినా మొదటరోజే ఇవిరెండూ కొన్ని నిమిషాల పాటు పని చేయలేదు. ఇక ఆగస్టు 31న భారత జట్టు మ్యాచ్ టికెట్ల అమ్మకాలు మొదలవనున్నాయి. ఇండియా, పాక్ హై ఓల్టేజ్ మ్యాచ్ టికెట్లు సెప్టెంబర్ 3న అందుబాటులో ఉంటాయి. అప్పుడు ఈ పరిస్థితి తలెత్తకుండా ఐసిసి, బిసిసి ఎలాంటి చర్యలు తీసుకుంటాయో మరి.

## చెల్లి పెళ్లిలో కన్నీరు పెట్టుకున్న స్టార్ క్రికెటర్..



**కొలంబో, ఆగస్టు 26:** చిన్నప్పటి నుంచి మనకళ్లముందే ఉన్న అక్కగాని, చెల్లిగాని పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళుతుంటే సోదరులు తీవ్ర భావోద్వేగానికి గురవుతారు. కన్నీరు పెట్టుకుంటూ మా సోదరిని కష్టపెట్టకుండా బాగా చూసుకోవాలని బావగారిని కోరతారు. సెలబ్రెటీల ఇళ్లలో ఇలా జరగడం చాలా అరుదు. కానీ, శ్రీలంక ఆల్‌రౌండర్, స్టార్ క్రికెటర్ వానిందు హసరంగ తన చెల్లి పెళ్లి అప్పగింతల సమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు.
చెల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నాడు. హసరంగ చెల్లి కూడా భోరున విలపించింది. చెల్లిని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ హసరంగ తన బావపై పడి ఏడ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియోప్రస్తుతం వైరల్‌గా మారింది. ఐపిఎల్‌లో హసరంగ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్య వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 30 నుంచి శ్రీలంక, పాకిస్థాన్ వేదికగా జరిగే ఆసియా కప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం అతడు తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో గ్రూప్ దశ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని శ్రీలంక జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఒకవేళ హసరంగ కోలుకోకపోతే శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లే.

# ఉప్పుడు బియ్యం ఎగుమతిపై సుంకం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు పంటల ఉత్పత్తిపై తీవ్రంగా ప్రతికూలతలను చూపించింది. ఉప్పుడు బియ్యం ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయంగా వీటి ధరలను అదుపులో ఉంచడంతో పాటు, నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచడం కోసం ఎగుమతులపై 20శాతం సుంకం విధించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గతంలో నాన్ బాస్మతీ బియ్యం ఎగుమతులను పూర్తిగా నిషేధించిన భారత్, తాజాగా ఉప్పుడు బియ్యంపై తక్షణం అమల్లోకి వచ్చేలా 20శాతం సుంకాన్ని విధించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఎగుమతిదారు భారత్ సరుకుల లభ్యతను మరింత తగ్గించగలదు. ఈ నిర్ణయం ఇప్పటికే 12యేళ్ల గరిష్టాల వద్ద ట్రేడవు తున్నా ప్రపంచ బియ్యం ధరలు మరింత పెరగడానికి కారణం అవుతోంది. యేడాది నూకలు (విరిగిన బియ్యం) బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన తర్వాత, గత నెలలో ప్రజలు విస్తృతంగా వినియోగించబడే బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతిపై నిషేధం విధించి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా కొనుగోలుదారులను ఆశ్చర్యపరిచింది. దీంతో అనేక మంది తెల్ల బియ్యానికి బదులుగా ఉప్పుడు బియ్యం కొనుగోళ్లను పెంచారు. ఈ కారణంగా వాటి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని గ్లోబల్ ట్రేడ్ హౌస్‌తో ముంబైకి చెందిన ఒక డీలర్ తెలిపారు. 'ఈ సుంకంతో థాయ్‌లాండ్, పాకిస్థాన్‌ల నుంచి వచ్చే సామగ్రితో పోలిస్తే, భారతీయ ఉప్పుడు బియ్యం ఖరీదైనదిగా మారిపోయింది. కొనుగోలుదారులకు ఇప్పుడు ఎటువంటి ఎంపిక లేకుండా పోయింది' అని చెప్పారు. భారతదేశం 2022లో 7.4మిలియన్ టన్నుల బాయిల్డ్‌బియ్యాన్ని ఎగుమతిచేసింది. జులైలో ఐక్య రాజ్యసమితి ఆహార సంస్థ బియ్యం ధర సూచిక దాదాపు 12యేళ్ల అత్యధిక స్థాయికి పెరిగింది. ఎందుకంటే ఎగుమ తులపై భారతదేశం ఆంక్షలు విధించిన తర్వాత కీలక ఎగుమతి దేశాల్లో ధరలు బలమైన డిమాండ్ కారణంగా అమాంతం పెరిగి పోయాయి. ఇలా భారత్‌దేశీయ అవసరాల కోసం అనేక రకాల ఉత్పత్తులపై సుంకాలను ఇటీవలికాలంలో పెంచు తోంది. దేశీయ రిటైల్ మార్కెట్లో యేడాది వ్యవధిలో బియ్యం ధరలు 11.5శాతంమేర పెరిగాయి. ఈ యేడాది ఏప్రిల్-జూన్ మధ్య 15.54 లక్షల టన్నుల బాస్మతీయేతర బియ్యం మన దేశం నుంచి ఎగుమతి అయింది. అంతకుముందు యేడాది ఇదే కాలంలో ఈ ఎగుమతులు 11.55 లక్షల టన్నులుగా ఉన్నాయి. ఎగుమతులు విపరీతంగా పెరడం, దాని కారణంగా నిల్వలు తగ్గి దేశీయంగా ధరలు పెరగడంతో ఈ బియ్యం రకాలపై కేంద్రం నిషేధం విధించింది.



# అంబానీ కంపెనీతో 'మోతీలాల్' డీల్

**ముంబై, ఆగస్టు 26:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కంపెనీలో పెట్టుబడి పెట్టాలని చాలా మంది ఇన్వెస్టర్లు ఆలోచిస్తుంటారు. ఈ క్రమంలో ఇటీవల డీమెర్జ్ అయి ప్రత్యేకంగా ఏర్పడిన జియో ఫైనాన్షియల్‌పై అందరి దృష్టి ప్రస్తుతం ఉంది. ఈ క్రమంలో వరుస నష్టాల తర్వాత ట్రేడింగ్ మొదలు పెట్టిన జియో ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల షేర్ల కోసం కేవలం రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే కాకుండా మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ఎగబడుతున్నాయని వెల్లడయింది. తాజాగా దేశీయ మ్యూచువల్ ఫండ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అంబానీకి చెందిన కొత్త కంపెనీలో 3.72 కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. ఈ డీల్ ప్రకారం ఒక్కో షేరుకు రూ.202.80 వద్ద ఉంది. ఇందుకోసం రూ.754.41 కోట్లను వెచ్చించింది. ఇంత భారీ డీల్ జరిగిన తర్వాత ఇంట్రాడేలో జియో ఫైనాన్షియల్ స్టాక్ తిరిగి పుంజుకుంది. నష్టాల నుంచి తేరుకుని దాదాపు 3.82 శాతం పెరిగి చివరికి ఎన్‌ఎస్‌ఇలో ఈ స్టాక్ రూ.221.60 వద్ద ముగించింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆగస్టు 21న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ చేయబడింది. అయితే ఆర్థిక సేవల సంస్థ మార్కెట్ కేపిటలైజేషన్ బిఎస్‌ఇలో 1.5 లక్షల కోట్ల రూపాయలకు చేరువైంది. సెన్సెక్స్, ఇతర బిఎస్ఇ సూచీల నుంచి జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ తొలగింపు మరో మూడు రోజుల పాటు వాయిదా పడింది. దీంతో తొలగింపు సెప్టెంబరు 1న జరగనుందని తెలుస్తోంది. దీనికి ముందు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు నిఫ్టీ 50, సెన్సెక్స్‌నుంచి ఆగస్టు 24న తొలగించబడతాయని ముందుగా నిర్ణయించబడింది. స్టాక్ దిగువ సర్క్యూట్‌ను తాకడం వల్ల అది తొలుత ఆగస్టు 29కి వాయిదా వేయబడింది.




# ఎన్‌బిఎఫ్‌సిలతో బంధన్ బ్యాంకు జత!

**ముంబై, ఆగస్టు 26:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఒక చోటికి చేర్చడానికి ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. కాగా బంధన్ బ్యాంకు కూడా ఎన్‌బిఎఫ్‌సిలతో జత కట్టడానికి సిద్ధమైంది. కొత్త వ్యాపారంలోకి ప్రవేశించనున్నట్లు బ్యాంకు ప్రకటించింది. కొత్తగా కో-లెండింగ్ బిజినెస్‌లోకి దిగుతున్నట్లు బంధన్ బ్యాంకు ఎండి అండ్ సిఇఒ చంద్రశేఖర్ ఘోష్ తెలిపారు. మొత్తం 2 ఎన్‌బిఎఫ్‌సిలతో కలవనున్నట్లు ప్రకటించారు. బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు వెల్లడించారు. తద్వారా రుణాలిచ్చే అన్ని విభాగాలనూ ఈ వ్యాపారం కవర్ చేస్తుందని చెప్పారు. 'మేమే కొన్ని ఎన్‌బిఎఫ్‌సిలను ఎంచుకున్నాము. త్వరలో వాటితో టై అప్ అవుతాము' అని ఘోష్ ప్రకటించారు. 8యేళ్ల క్రితం ప్రారంభమైన బ్యాంకు, ప్రస్తుతం 35 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 6వేల 100 శాఖలతో సేవలందిస్తోందన్నారు. తాజాగా లేహ్‌లో ఓ బ్రాంచ్ లాంచ్ చేయగా, వచ్చే నెలలో కార్గిల్‌లో మరో శాఖను ప్రారంభిస్తామని తెలిపారు. బ్యాంకుకు 3 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, వ్యాపార సామర్థ్యం 2 లక్షల కోట్లకు పైమాటేనని వెల్లడించారు. మొత్తం బ్యాంకు లావాదేవీల్లో 94శాతం డిజిటల్ మోడల్‌లో జరుగుతున్నట్లు పేర్కొన్నారు. భౌగోళికంగా, పోర్ట్‌ఫోలియో వారీగా వైవిధ్యభరితంగా బిజినెస్ కొనసాగిస్తున్నామన్నారు.




# ఉద్యోగులకు రూ.340 కోట్లు బోనస్..

**ముంబై, ఆగస్టు 26:** టాటా గ్రూప్‌కు చెందిన టైటాన్ ఇటీవల క్యారట్‌లేన్ అనే జ్యుయెల్లరీ స్టార్టప్‌లో మొత్తం వాటాలను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. దీని తర్వాత స్టార్టప్ కంపెనీ సంచలన నిర్ణయం తీసుకుంది. తన దగ్గర పనిచేస్తున్న స్టార్టప్ ఉద్యోగులకు స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ రూపంలో రూ.340 కోట్ల నుంచి రూ.380 కోట్ల వరకు అందుకోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం క్యారెట్‌లేన్ కంపెనీ దాదాపు 15వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది. తయారీ, రిటైల్ విభాగాలలో ఎక్కువ మంది పని చేస్తున్నారు. వీరు షేర్లకు బదులుగా బోనస్‌లు, ప్రమోషన్‌లను అందుకుంటారు. అందువల్ల కార్పొరేట్ బృందంలో ఉన్న దాదాపు 400 మంది ఉద్యోగులు ఉండగా, వీరిలో 75 మంది స్టార్టప్‌లో వాటాలు కలిగి ఉన్నారు. ప్రస్తుతం వాటి విలువ రూ.340-380 కోట్ల మధ్య లేదా కంపెనీలో దాదాపు 1.72 శాతం. క్యారట్‌లేన్ ఉద్యోగుల వాటాలను టాటాలకు చెందిన టైటాన్ కొనుగోలు చేస్తుందని తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీలో టైటాన్ తన వాటాలను పెంచుకుంటోంది. దీంతో ప్రస్తుతం క్యారట్ లేన్‌లో 71.09శాతం వాటాను కలిగి ఉంది. మిగిలిన 27.18 శాతం వాటాను కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ మిథున్ సంశెట్టి, ఆయన కుటుంబం నుంచి కొనుగోలుకు రూ.4,621 కోట్లను చెల్లించేందుకు సిద్ధంగా ఉంది. నియంత్రణ సంస్థల ఆమోదం పొందిన తర్వాత అక్టోబరు 31, 2023 నాటికి కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. ఈఎస్‌ఒపి కాంపోనెంట్ కూడా అక్టోబర్ చివరి నాటికి అదే సమ యంలో కొనుగోలు చేయబడుతుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థ టైటాన్ కో లిమిటెడ్ మొదట జులై 14, 2023న క్యారట్‌లేన్‌లో 62 శాతం వాటాను రూ.357.24 కోట్లకు కొనుగోలు చేసింది. ఆన్‌లైన్ జ్యుయెల్లరీ మార్కెట్ క్యారట్‌లేన్ ఒక ప్రసిద్ధ బ్రాండ్ కావడంతో టాటా గ్రూప్ దీనిని కొనుగోలు చేస్తోంది. ఇది విభిన్నమైన ఖాతాదారులకు సేవలందిస్తూ, డిజైన్, తయారీ, సాంకేతికత, ఇ-కామర్స్‌లో బలమైన అంతర్గత సామర్థ్యాలను కలిగి ఉంది.



## వాణిజ్యం


# కొత్త టెక్నాలజీతో ఐటి శాఖ వెబ్‌సైట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఆదాయపు పన్ను శాఖ తన ప్రధాన పోర్టల్‌ను పునరుద్ధరించింది. యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్, అధునాతన ఫీచర్లలో దీన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా దీన్ని శనివారం ప్రారంభించారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడంతో పాటు, కొత్త టెక్నాలజీతో ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుడాట్‌ఇన్ కంటాక్స్ ఇండియాడాట్‌జిఒవి డాట్‌ఇన్)ను పునరుద్ధరించినట్లు సిబిడిటి ఓ ప్రకటనలో పేర్కొంది. పునరుద్ధరించిన వెబ్‌సైట్ మొబైల్ రెస్పాన్సివ్‌గా ఉంటుంది. కంటెంట్ కోసం మెగా మెనూను అందించారు. ఆదాయపు పన్నుకు సంబంధించి వేర్వేరు చట్టాలు, సెక్షన్లు, నియమాలు, పన్నుఒప్పందాలు వంటివి సులువైన నావిగేషన్ ద్వారా యూజర్లు పొందొచ్చు. రివర్స్ కౌంట్‌డౌన్‌తో కూడిన ముఖ్యమైన తేదీల అలర్ట్‌లు, టూల్‌టిప్స్, ఆదాయపు పన్ను శాఖకు చెందిన అనుబంధ పోర్టళ్ల లింక్స్ అందుబాటులో ఉంటాయి.




# సెప్టెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, ఆగస్టు 26:** ప్రతి నెలా బ్యాంకులు రిజర్వ్ బ్యాంకు అందించే సెలవుల జాబితా ప్రకారం సెలవులు ఉంటాయి. తాజాగా బ్యాంకులు తమ సెప్టెంబరు సెలవుల జాబితాను విడుదల చేశాయి. ఇవి దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, సహకార బ్యాంకులకు అమలవుతాయి. అయితే రాష్ట్రం ప్రాంతానికి అనుగుణంగా వీటిలో మార్పులు ఉంటాయి. రాబోయే నెలలో ఈ లెక్కన బ్యాంకులు దేశవ్యాప్తంగా 16 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. సెప్టెంబరు 3, 2023 ఆదివారం కారణంగా బ్యాంకులు మూసివేయబడతాయి. సెప్టెంబరు 6, శ్రీ కృష్ణ జన్మాష్టమికి భువనేశ్వర్, చెన్నై, హైదరాబాద్, పాట్నాలోని బ్యాంకులు మూసివేయబడతాయి. సెప్టెంబర్ 7న శ్రీ కృష్ణ జన్మాష్టమి కారణంగా అహ్మదాబాద్, చండీగఢ్, డెహ్రాడూన్, గాంగ్‌టక్, తెలంగాణ, జైపూర్, జమ్ము, కాన్పూర్, లక్నో, రాయ్ పూర్, రాంచీ, షిల్లాంగ్, సిమ్లా, శ్రీనగర్ వంటి నగరాల్లో బ్యాంకులు మూసి వేయబడతాయి. సెప్టెంబరు 9 రెండవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 10 ఆదివారం అన్ని బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 17 ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 18 వినాయక చతుర్థికి బెంగళూరు, తెలంగాణలో బ్యాంకులు మూసి వేయ బడతాయి. సెప్టెంబరు 19గణేష్ చతుర్థి ఫలితంగా అహ్మదాబాద్, బేలాపూర్, భువనేశ్వర్, ముంబై, నాగ్‌పూర్, పనాజీలలో బ్యాంకులు మూసివేయ బడతాయి.




సెప్టెంబరు 20, 2023 గణేష్ చతుర్థి నుఖాయ్ కారణంగా కొచ్చి, భువనేశ్వర్ బ్యాంకు మూసివేసి ఉంటాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.